సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
సంపుటి 18 | సంచిక 215
బుధవారం | 28 మే 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి ఉ.6.40, మృగశిర తె.3.21 వర్జ్యం ఉ.9.54 నుంచి 11.25 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.30 నుంచి 12.21 వరకు

## ఉగ్రవాదం, పాక్‌పై
# యుద్ధ వ్యూహం




- నాడు పటేల్ మాటలు విననందుకే నేడు.. పహల్గాం దాడి
- ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నది పటేల్ సలహా
- పాక్ జాతీయ జెండాలతో ఉగ్రవాదులకు అంత్యక్రియలు దేనికి సంకేతం
- అశాంతిని సృష్టించాలని ప్రయత్నిస్తే మౌనంగా ఉండబోం
- ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా భావించే వసుధైవ కుటుంబంగా చూస్తాం

దేశ తొలి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ మాటలు విని ఉంటే.. భారత్లో ఉగ్రదాడుల పరంపర ఉండేది కాదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా గుజరాత్ కు వెళ్లిన ఆయన.. మంగళవారం పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పాకిస్థాన్.. ఉగ్రదాడులతో భారత్లో అలజడి సృష్టించాలని చూస్తే మౌనంగా ఉండబోమని హెచ్చరించారు.

వివరాలు-6లో

## జూన్ 2న సాంక్షన్
# లెటర్ల పంపిణీ

- అన్ని నియోజక వర్గాలలో పంపిణీ కార్యక్రమం
- 5 లక్షల మంది యువతకు 8,000 కోట్ల తో స్వయం ఉపాధి
- హై లెవెల్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


3లో

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం అమలు ప్రగతిని డిప్యూటీ సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత ఆశలను ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ ప్రతిష్టాత్మకంగా భావించి రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చిందని అధికారులకు సూచించారు. జూన్ రెండు నుంచి తొమ్మిది వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ ల పంపిణీ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించాలని ఆదేశించారు. జూన్ 10 నుంచి 15 వరకు జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి లో ఒకే సారీ రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జూన్15 తర్వాత గ్రౌండింగ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి అన్నారు.

## నష్టాల్లో స్టాక్
# మార్కెట్‌లు


5లో

- తీవ్ర అమ్మకాల ఒత్తిడికి గురైన మార్కెట్లు
- 624 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 174 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

## రిజర్వేషన్లకు బీజేపీ, ఆర్ఎస్ఎస్
# వ్యతిరేకం




- బడుగు, బలహీన వర్గాలను విద్య, నాయకత్వానికి దూరం
- బీజేపీ సర్కార్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు

వివరాలు-6లో

## హైకోర్టు న్యాయమూర్తుల బదిలీకి
# సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు

6లో

- 26న జరిగిన సమావేశంలో నిర్ణయం
- 11 హైకోర్టులకు చెందిన 21 మంది జడ్జీల బదిలీలకు సిఫారసు

# ఐదోతరం యుద్ధ విమానం- ఎఎంసిఏ

- తయారీకి రక్షణ శాఖ గ్రీన్ సిగ్నల్

6లో




సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## వన మహోత్సవం
# సామాజిక ఉద్యమం

- రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని విస్తరింపజేయాలి
- అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున మొక్కలు నాటేందుకు సన్నద్ధం అవ్వాలి
- గత అనుభవాల ఆధారంగా పక్కా ఏర్పాట్లు చేయాలి
- ఫారెస్టు తదితర శాఖలతో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ రివ్యూ


2లో

2025 సంవత్సర వన మహోత్సవం కార్యక్రమాన్ని సామాజిక ఉద్యమంగా చేపట్టాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. మరింత విస్తరింప చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వన మహోత్సవం పేరిట చేపడుతున్నది... ఈ ఏడాది అందుకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.

# ఎంత కాలం ఈ నిర్బంధం

- ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



2లో

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్బంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు అని ఆయన హెచ్చరించారు.

## ఆర్టీసీ ఉద్యోగుల
# సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెండింగ్ అంశాల పరిష్కారం
- ఎంప్లాయ్ వెల్ఫేర్ బోర్డు సమావేశంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్

టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెండింగ్ అంశాలను దశల వారీగా పరిష్కరిస్తామని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు.


2లో

# నిరుద్యోగులకు శుభవార్త

- రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు
- రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్
- రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం రోజు ఎంపికైన లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించనున్న ప్రభుత్వం
- మంత్రి సీతక్క

నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నప్రభుత్వం మాది అని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి (అనసూయ) సీతక్క తెలిపారు. ఈ మేరకు మంగళవారం మంత్రి సీతక్క ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే..మరో వైపు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాం అని పేర్కొన్నారు.


2లో

# అంతా ఇంతే!




ఆస్తి పంపకాల లాగే పార్టీ పంపకాలు కూడా చేయండి సార్

# వాళ్ళు జోకర్లు


3లో

- మరోసారి పాక్ పరువు తీసేసిన ఒవైసీ
- ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌పై సెటైర్లు

## తెలంగాణకు
# వర్ష సూచన

- నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణ శాఖ

వివరాలు-3లో

## బీసీ వ్యతిరేక పార్టీలకు
# గుణపాఠం తప్పదు

- స్థానిక సంస్థలు రిజర్వేషన్ల మాట ఎక్కడ
- 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి
- అన్నీ రాజకీయ పార్టీలు తమ విదానాన్ని ప్రకటించాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్



స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను వెల్లడించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తుంది 42 శాతం కు బిసి రిజర్వేషన్ల పెంచే విషయంలో ఇంతవరకు క్లారిటీ ప్రభుత్వం ఇవ్వడం లేదు. ఒక్కొక్కసారి ఒక రకమైన ప్రచారం చేస్తున్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన మంత్రి
# పొన్నం ప్రభాకర్


2లో

### పెండింగ్ సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి

రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న పర్యావరణ అనుమతులు, అటవీ సంబంధిత అంశాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ హస్తక్షేపం అవసరమని రాష్ట్ర అభివృద్ధి, అడవులు, పర్యావరణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం నాడు కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## సింగరేణి జాగృతి
# ఆవిర్భావం



- బహుజనులు, యువతకు ప్రాధాన్యం కల్పిస్తాం
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

వివరాలు-2లో



# ఆవిర్భావ సంబరాలు అంబరాన్ని అంటాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల సంబరాలు అంబరాన్ని అంటే లా అధికారులు ప్రణాళికా బద్ధంగా ఏర్పాట్లు చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కోఆర్డినేషన్ సమావేశంలో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ కేంద్రంగా జిల్లాలో జూన్ 2న జరుగుతున్న ఏర్పాట్లను ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం సమీక్షించారు. జూన్ 2న సీఎం రేవంత్ రెడ్డి అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించడం ఆ తరువాత పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించనున్న జెండా వందనం, మార్చ్ ఫాస్ట్, ప్రసంగం, అధికారులకు మెడల్స్ పంపిణీ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ప్రధానంగా హైదరాబాద్ ఆ తర్వాత జిల్లా కేంద్రాల్లో ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో ఇంచార్జి మంత్రులు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ లోను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వాణపై సమీక్షించారు. ఈసారి అవతరణ ఉత్సవాలకు రాష్ట్ర అతిథులుగా జపాన్ మేయర్, మిస్ వరల్డ్ విజేతలు హాజరై వేడుకలను తిలకించనున్నారని ఈ సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. ఎన్నికల కోడ్ మూలంగా గత సంవత్సరం అనుకున్న మేరకు పెద్ద ఎత్తున అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించలేకపోయాం ఈసారి విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర కీర్తిని ప్రతిబింబించేలా అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను నిరంతరం సమీక్షిస్తుంటారు ఎక్కడైనా ఏ అధికారికైనా ఎలాంటి ఇబ్బంది లేదా ఉత్సవాలు గొప్పగా నిర్వహించేందుకు మంచి ఆలోచనలు ఏవైనా ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చని అధికారులు ఎలాంటి సంశయానికి గురికావలసిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డిజిపి జితేందర్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, స్పెషల్ లు వికాస్ రాజ్ ,రఘునందన్ రావు, సమాచార శాఖ కమిషనర్ హరీష్, పోలీస్ అధికారులు సివి ఆనంద్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం.. ఒక సామాజిక ఉద్యమం

● రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని విస్తరింపజేయాలి ● అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున మొక్కలు నాటేందుకు సన్నద్ధం అవ్వాలి ● గత అనుభవాల ఆధారంగా పక్కా ఏర్పాట్లు చేయాలి

● ఫారెస్టు తదితర శాఖలతో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ రివ్యూ

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః 2025 సంవత్సర వన మహోత్సవం కార్యక్రమాన్ని సామాజిక ఉద్యమంగా చేపట్టాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వన మహోత్సవం పేరిట చేపడుతున్నది... ఈ ఏడాది అందుకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, ఎంఏయూడీ సెక్రటరీ టీ కే శ్రీదేవి, ప్రియాంక వర్గీస్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అటవీ, ఇతర శాఖ అధికారుల ఆధ్వర్యంలో జూన్ మొదటి వారం నుండి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్న లక్ష్యంతో అధికారులు సిద్ధం చేసిన పీపీటీని మంత్రి సురేఖకి వీక్షించారు. అనంతరం సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... గత ఏడాది అనుభవాల ఆధారంగా మరింత పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు వన మహోత్సవం కింద పకడ్బందీ కార్యచరణ రూపొందించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో.... అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున మొక్కలు నాటేందుకు సన్నద్ధం అవ్వాలని మంత్రి సురేఖ ఆదేశించారు. జిల్లాల్లో జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు. 2024 సంవత్సరం డిపార్టుమెంటువారీగా, డిస్టిక్ వారీగా రాష్ట్రవ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు వేసుకోగా... 19.04 కోట్లు నాటినట్టు మంత్రి సురేఖ గుర్తు చేశారు. 95 శాతం మేరకు అంచనాలు రీచ్ అయినట్టు వెల్లడించారు. ఈ సారి 100 శాతం మనం పెట్టుకున్న టార్గెట్ రీచ్ కావాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో ఎదురైన అనుభవాలు, తప్పిదాలు పునరావృత్తం కాకుండా అవసరమైన జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలన్నారు. ప్రతీ ఇంటికి మొక్కలు ఇచ్చి నాటేందుకు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రజలు అడిగిన మొక్కలను అందజేయడానికి అధికారులు సిద్దంగా ఉండాలన్నారు. ఇండ్లలో ప్రధానంగా పెంచే గులాబీ, మందార, గన్నేరు, సీతాఫలం, జామ, ఉసిరి, అల్ల నేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో నాటేందుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. గతం కంటే ఈసారి మాన్ సూన్ ముందే వచ్చిందని... ఈ నేపథ్యంలో అందరూ సన్నద్ధంగా ఉండాలన్నారు. ఏ ఏరియాలో ఎటువంటి చెట్లు నాటాలో గుర్తించి ఆ విధంగా ముందుకు వెళ్ళాలని మంత్రి సూచించారు. ఈ దఫా వనమహోత్సవంలో ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించాలన్నారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారికి గుర్తించి



ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. మొక్కల పెంపకంలో ప్రత్యేకంగా కృషి చేసిన వారికి పలు విధాలుగా గుర్తింపు ఇవ్వాలన్నారు. వనజీవి రామయ్య వంటి మహనీయుల కుటుంబీకులను సన్మానం చేయాలని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు

**మాజీ ఎమ్మెల్యే మృతికి మంత్రి కొండా సురేఖ సంతాపం**

వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ మృతి పట్ల తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సంతాపం తెలిపారు. ఈ మేరకు మంగళవారం మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా, ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించినట్లు... వారి కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి మంత్రి సురేఖ తెలిపారు.

# కేంద్ర మంత్రిని కలిసిన మంత్రి పొన్నం ప్రభాకర్

## పెండింగ్ సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న పర్యావరణ అనుమతులు, అటవీ సంబంధిత అంశాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ హస్తక్షేపం అవసరమని రాష్ట్ర అభివృద్ధి, అడవులు, పర్యావరణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం నాడు కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించి కీలక పలు అంశాలపై భూపేందర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా పెండింగ్లో ఉన్న పర్యావరణ క్లియరెన్సులు, అటవీ భూముల అనుమతులు, పచ్చదనం పెంపొందింపు కోసం కేంద్ర సహకారం అవసరమన్న విషయాలను మంత్రి ప్రస్తావించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న పలు ప్రాజెక్టుల విజయవంతతకు కేంద్ర సహకారం కీలకమని, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తే వనరుల పరిరక్షణతోపాటు ప్రజలకు సత్వర ఫలితాలు అందించవచ్చని మంత్రి భూపేందర్ యాదవ్కి మంత్రి పొన్నం వివరించినట్టు సమాచారం. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులకు రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి కట్టుబాటుతో కూడిన చర్యలు చేపడుతున్నట్టు కూడా పొన్నం తెలిపారు. రాష్ట్రానికి పూర్తి సహకారం అందించేందుకు కేంద్రం చిత్తశుద్ధితో ఉండాలని ఈ సందర్భంగా కోరారు.



# త్వరలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక శాఖ

## గిరిజన జాతులు, తెగల అస్తిత్వాన్ని ఔన్నత్యాన్ని పరిరక్షించే ప్రయత్నం చేస్తాం : మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః త్వరలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక శాఖ ను ఏర్పాటు చేసి గిరిజన జాతుల, తెగల అస్తిత్వాన్ని ఔన్నత్యాన్ని పరిరక్షించే ప్రయత్నం చేస్తామని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. నిర్మల్ జిల్లా లోకేశ్వరం గ్రామం లో ఆదివాసుల పోరాటయోధుడు కొమరం భీం విగ్రహవిష్కరణ అనంతరం మాట్లాడారు. నాయక్ పోడ్ తెగ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొమరం భీమ్ జల్ జంగల్ జమీన్ నినాదం తెలంగాణ ఉద్యమ నినాదం అయిన నీళ్లు నిధులు నియామకాలు కి స్ఫూర్తి, ఆయన పోరాట స్ఫూర్తి అయిన మా భూమి మాకు కావాలి, మా వనరులు మాకు కావాలి అనేది తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి. ఆదివాసీల చరిత్ర అంత పోరాటాల చరిత్రనే. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ఆ జాతుల ఆస్తులుగా అభివర్ధిస్తూ, ఆయా జాతుల భాషా, వేష, ఆట, పాట, మరియు దేవుళ్ళని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంటే గొండ్, కోలాం, లంబాడ ఇలా కొన్ని జాతులే గుర్తొస్తాయి, నాయక్ బోడ్ తెగ ఉందనే విషయం చాలా మందికి తెలియదు అని అన్నారు. నాయక్ బోడ్ తెగ గోదావరి పరివాహ ప్రాంతమైన మైదాన ప్రాంతంలో ఉన్నారని అయిన ఇంకా గుర్తింపు రాలేదని అన్నారు. వరంగల్ జిల్లాలో కోయ భాషా అంతరించిపోతున్న విషయాన్ని ఉటంకిస్తూ ఒకింత బాధను వ్యక్తపరిచారు. కొంతమంది గిరిజన తెగలకు చెందిన వారిగా గుర్తుపడతారు అని భాషను వేషధారణను దూరం పెడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ములుగు లాంటి ప్రాంతంలో కూడా ఆ పరిస్థితి నెలకొంది అని గుర్తుచేశారు. నాయక్ బోడ్ తెగ ఉన్నట్లుగా జిల్లా అధికారులకు కూడా తెలియట్లేదని చెప్తూ, సదరు తెగలు ఐకమత్యాన్ని కలిగి ఉండాలి అని అన్నారు. ఐక్యంగా ఉంటేనే అధికారులు, నాయకులు గుర్తిస్తారని చెప్పారు. కులగణనలో కూడా తమ తెగను ఎస్టీ నాయక్ బోడ్ తెగ గా రాయించుకోవాల్సింది గా చెప్పారు. ప్రభుత్వం తరవున ప్రత్యేక గుర్తింపు కోసం ఉన్నతాధికారులతో, ముఖ్యమంత్రితో మాట్లాడుతానని అన్నారు. నకిలీ ఎస్టీ సర్టిఫికెట్స్ రాకుండా జాగ్రతలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఏ తెగ జాతి అయిన జయించాలి అంటే, పిల్లలు బాగా చదువుకోవాలి అని, ఐక్యంగా ఉండాలి అన్నారు. నాయక్ బోడ్ కమ్యూనిటీ కి ఏ కష్టం వచ్చిన తనను సంప్రదించాల్సిందిగా పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా, అధికారి, పేద, అణగారిన వర్గాల పక్షాన పనిచేస్తున్నదని అన్నారు.

# నిరుద్యోగులకు శుభవార్త

## రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్ధిదారులకు మంజూరు పత్రాలు : మంత్రి సీతక్క

నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నప్రభుత్వం మాది అని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి (అనసూయ) సీతక్క తెలిపారు. ఈ మేరకు మంగళవారం మంత్రి సీతక్క ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే..మరో వైపు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాం అని పేర్కొన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యునిట్ల కు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు వెల్లడించారు.

దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోంది. బడుగు బలహీన వర్గాలు, పేద యవత జీవితాల్లో వెలుగులు నింపనున్న రాజీవ్ యువ వికాసం అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# అమెరికా, లండన్ పర్యటనకు కేటీఆర్

## అమెరికాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్న మాజీ మంత్రి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లండన్, అమెరికా పర్యటన కోసం హైదరాబాద్ నుంచి బయలుదేరారు. ఈ పర్యటనలో ఆయన అమెరికాలో జరగనున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నారు. ముఖ్యంగా జూన్ 1న డల్లాస్లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు. దీనికోసం అక్కడి బీఆర్ఎస్ నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. లండన్ పర్యటనలో భాగంగా ఇండియా వీక్ 2025లో కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇవ్వనున్నారు. అంతేకాకుండా, మే 30న ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆటోమోటివ్ బ్రాండ్లు.. మెక్లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్ ల్యాండ్ రోవర్ లకు ఆర్‌డి సేవలు అందించే పీడీఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్ను ఆయన ప్రారంభించనున్నారు. అంతర్జాతీయ పర్యటనలో భాగంగా కేటీఆర్ వివిధ దేశాల మేధావులు, విద్యార్థులు, రాజకీయ నాయకులతో కూడా సమావేశమవ్వనున్నారు. జూన్ 2న యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్ లోని భారతీయ విద్యార్థులతో సమావేశమై, నూతన ఆవిష్కరణలు, స్టార్టప్స్, భవిష్యత్ భారత నిర్మాణంలో యువత పాత్రపై ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది. ఇక ఇదే సమయంలో ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఏసీబీ అధికారులు కేటీఆర్కు నోటీసులు జారీ చేయగా, అదే సమయంలో ఆయన విదేశీ పర్యటనకు వెళ్లడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

# ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

● రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెండింగ్ అంశాల పరిష్కారం ● ఎంప్లాయ్ వెల్ఫేర్ బోర్డు సమావేశంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెండింగ్ అంశాలను దశల వారీగా పరిష్కరిస్తామని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ బాగ్లింగంపల్లిలోని టీజీఎస్ఆర్టీసీ కళాభవన్లో రాష్ట్రస్థాయి ఎంప్లాయ్ వెల్ఫేర్ బోర్డు సభ్యులతో యాజమాన్యం మంగళవారం సమావేశమైంది. ఈ సమావేశానికి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ఆయన వెల్ఫేర్ బోర్డు సభ్యుల నుంచి సూచనలు, సలహాలను స్వీకరించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. నిబద్ధతతో పనిచేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి నెల ఒకటో తేదిన జీతాలు చెల్లింపు, 21 శాతం ఫిట్ మెంట్ తో 2017 పీఆర్సీ, 2013 ఆర్పీఎస్ బాండ్ల డబ్బుల విడుదలతో పాటు పెండింగ్ డీఏలను మంజూరు చేసిందని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన 2350 మంది సిబ్బంది కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను కల్పించామని వివరించారు. మెడికల్ అన్ ఫిట్ అయిన మరో 537 మందికి ఉద్యోగాలిచ్చామని వెల్లడించారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఉద్యోగికి హెల్త్ టెస్ట్ లు చేశామని, ఫలితంగా 726 మంది ఉద్యోగులకు, 184 మంది ఉద్యోగుల జీవిత భాగస్వామ్యులను ప్రాణాప్రాయం నుంచి సంస్థ కాపాడిందని గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకం అమలుతో సిబ్బందిలో పెరిగిన పనిభారాన్ని తగ్గించేందుకు తాత్కాలికంగా డ్రైవర్, కండక్టర్ పోస్టులకు నియామకాలు చేపడుతుంటే.. కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

ఆర్టీసీలో 3036 రెగ్యూలర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, సాంకేతిక కారణాల వల్ల నియామక ప్రక్రియలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఆ నియమాకాలు కచ్చితంగా జరుగుతాయని, అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. తమ మనుగడ కోసం ఐదారు నెలలుగా కొందరు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నా.. ఉద్యోగులు ఎంతో సమయమనంతో ఉన్నారని చెప్పారు. ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొనుగోలు చేసేలా అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. యాజమాన్యం తీసుకునే నిర్ణయాల



వెనుక ఉద్యోగుల, సంస్థ ప్రయోజనాలే ఉంటాయో తప్ప.. ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలు ఉండవని అన్నారు. ప్రతి నిర్ణయం చాలా పారదర్శకంగానూ, సంస్థ నియమ నిబంధనలకు లోబడే ఉంటుందని వివరించారు. యాజమాన్యానికి, సిబ్బందికి వెల్ఫేర్ బోర్డు సభ్యులు అనుసంధానకర్తల్లాగా పనిచేయాలని సూచించారు. ప్రతి సమస్యను పై అధికారుల దృష్టికి స్వేచ్ఛగా తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో వెల్ఫేర్ బోర్డు సభ్యులు ఇచ్చిన విలువైన సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, ఖుస్రోషా ఖాన్, సొలోమన్, వెంకన్న, రాజశేఖర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్పతో పాటు హెచ్వోడీలు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి జాగృతి ఆవిర్భావం

● బహుజనులు, యువతకు ప్రాధాన్యం కల్పిస్తాం

● ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో సింగరేణి జాగృతి ఆవిర్భవించింది. ఇవాళ తన నివాసంలో సింగరేణి కార్మికులతో కవిత సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. టీబీజీకేఎస్తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం అని కవిత స్పష్టం చేశారు. సింగరేణి 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమించినట్లు పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటైందన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్దరించి సింగరేణిని రక్షించుకున్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి, ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదు. అలియాస్ నేమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని కవిత డిమాండ్ చేశారు.



# ఎంత కాలం ఈ నిర్బంధం

● ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు

● మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్బంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు అని ఆయన హెచ్చరించారు. తెలంగాణ భవన్లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జాతీయ అంశాల మీద అనేకసార్లు స్పందించారు.. ఆదానీ బొగ్గు విషయంలో గానీ, ఢిల్లీ నిరసనలో మరణించిన ఉత్తర భారత రైతుల కుటుంబాలను ఆదుకున్నది కేసీఆర్ మాత్రమే.. ఈ తరంతో పాటు, భవిష్యత్ తరాలకు ఇప్పుడున్న పరిస్థితులకన్నా మెరుగైన జీవనం లభించే విధంగా పాలకుల చర్యలు ఉండాలి.. లేకుంటే చరిత్రలో వారికి స్థానం ఉండదు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వ వైఫల్యాలు అన్ని మీడియా సంస్థల వార్తలతోనే తేలిపోయింది. అయినప్పటికి ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు. యాసంగి కోతలు పూర్తయి వానాకాలం వచ్చినప్పటికి నెలల తరబడి కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతుంది. ధాన్యం కొనుగోళ్లలో అడ్డగోలుగా కోతలు విధిస్తున్నా రైతుల అభ్యంతరాలను ఎవరూ పట్టించుకోవడం లేదు. మిల్లర్లను ప్రశ్నిస్తే దిక్కున్న చోట చెప్పుకోమంటున్నారు.. సీఎం ఆదేశాలను కూడా పట్టించుకోవడం లేదు అంటే అసలు పాలన మీద పట్టుందా..? ప్రశ్నించిన వారిని దబాయిస్తున్నారు.. వారి మీద కేసులు పెట్టి వేధిస్తున్నారు. ప్రభుత్వ నిర్బంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు అని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ పాలనలో రైతులను వ్యవసాయం విషయంలో, పంటల సాగు విషయంలో ఇక్కడి వాతావరణ పరిస్థితులు వివరించి పంటల మార్పిడిని ప్రోత్సహించాం. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ వంటి పంటల సాగును ప్రోత్సహించాం. 60 లక్షల ఎకరాలలో వరి సాగు నుండి 20 లక్షల వరకు ఇతర పంటల వైపు మళ్లాలని చైతన్యం చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో 35, 40 వేలు ఎకరాలలో ఉన్న ఆయిల్ పామ్ సాగును 2 లక్షల ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగును పెంచాం. వంట నూనెల కోసం దిగుమతుల మీద ఆధారపడకుండా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తే లక్ష కోట్ల వరకు ఆదా అవుతుందని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాం. ఈ దేశ విశాల ప్రయోజనాల కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి అన్న అంశాలను కేంద్రానికి వివరించాం. తెలంగాణ భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆపరేషన్ కగార్ ఆపి మావోయిస్టులతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోరారు.

# బీసీ వ్యతిరేక పార్టీలకు గుణపాఠం తప్పదు

● స్థానిక సంస్థలు రిజర్వేషన్ల మాట ఎక్కడ

● 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి ● అన్నీ రాజకీయ పార్టీలు తమ విదానాన్ని ప్రకటించాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను వెల్లడించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తుంది 42 శాతం కు బిసి రిజర్వేషన్ల పెంచే విషయంలో ఇంతవరకు క్లారిటీ ప్రభుత్వం ఇవ్వడం లేదు. ఒక్కొక్కసారి ఒక రకమైన ప్రచారం చేస్తున్నారు. ఒకసారి 42 శాతం రిజర్వేషన్లు పెంచనున్నట్లు ప్రకటిస్తున్నారు. ఇంకోసారి పార్టీ పరంగా 42 శాతం టికెట్లు ఇస్తామని ప్రకటిస్తున్నారు. ఇలా వివాదాస్పదమైన ప్రకటనలు జారీ చేస్తున్నారు. పార్టీ పరంగా టికెట్లు వద్దు – ఆ బిక్షం వద్దు హక్కు కావాలి. 'హక్కు యుంటే అన్నీ పార్టీ టికెట్లు ఇస్తారు. పార్టీ పరంగా ఇస్తే అన్యాయం జరుగుతుంది. ఒక్కక్క పార్టీ ఒక చోట ఇస్తి ఆగ్రా కులాలకు డబ్బుతో బి.సి.లు పోటీ పడలేరు. ముక్తకంఠంతో బీసీలందరూ కోరేది ఒకటి 42 శాతం కు బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో జారీ చేయాలి. 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి ప్రభుత్వానికి ఎలాంటి అవరోధాలు లేవు. వాస్తవంగా దాదావు 12 నెలల క్రితం జరగవలసిన ఎన్నికలు బీసీ రిజర్వేషన్ గురించి వాయిదా మీద వాయిదా పడుతూ జాప్యం జరుగుతుంది. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల విషయం పూర్తిగా పరిష్కారం కాలేదు. ఇది పరిష్కారం కాకుండా పెంచకుండా ఎన్నికలకు ఎలా వెళ్ళడం న్యాయం కాదు. ప్రతి పక్ష పార్టీలు బి.సి రిజర్వేషన్ల విషయంలో తమ వైఖరి ప్రకటించాలని కోరారు. బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం అసెంబ్లీలో చట్టం చేశారు. కానీ దీని ప్రకారం ఇంతవరకు ప్రభుత్వ ఓ జారీ కాలేదు. అసెంబ్లీ చట్టం చేసిన తర్వాత కేంద్రముకు పంవుతామని ప్రకటనలు వెలువడ్డాయి కానీ ఇంతవరకు దాని అతి–గతి తెలియడం లేదు. వాస్తవంగా రాజ్యాంగ ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. కేంద్రంపై నెట్టి తప్పించుకోవడానికి చేస్తున్నారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. 73–74వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243–ౡ6 ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఇచ్చింది. దీని ప్రకారం అసెంబ్లీలో చట్టం చేశారు. దీని ప్రకారం జఒ తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు. సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్ళినా బీసీల కేసు గెలిచే అవకాశం యుంది. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి. అసెంబ్లీలో చట్టం చేశారు. అలాగే సుప్రీంకోర్టు కేసులో 50% సిలింగ్ ఎత్తివేసింది. ఇప్పుడు అన్ని కోణాలలోగెలిచే అవకాశం యుంది చట్టపరమైన, న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోదాలు లేవు. కావున సుప్రీం కోర్టులో కేసు గెలుస్తుంది. కావున తమరు జోక్యం చేసుకొని వెంటనే జివి తీసి ఎన్నికలు జరుపాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఒక వేళ ఎవరైనా కోర్టుకు వెళితే గట్టిగా వాదిస్తే కేసు గెలుస్తుంది. ఒక వేళ కేసు గెలవకపోతే పార్టీ బాధ్యత లోపాలు ప్రజలు కూడా చూసుకుంటారు. ప్రజా ఉద్యమాల ద్వారా రాడో పేడో బి.సి సంఘాలు చూసుకుంటారు. జి.ఓ తీసి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తున్నాం. రిజర్వేషన్లు పెంపుదలపై రాజకీయ పార్టీ తమ విధానాన్ని ప్రకటించాలి. ఎన్నికలు వెంటనే జరపాలని కొన్ని పార్టీలు సవాలు విసురుతున్నారు. ఎన్నికల కోసం కాదు. బీసీ రిజర్వేషన్ పెంచడం కోసం సవాల్ విసిరాలాన్ని డిమాండ్ చేశాడు. బీసీ రిజర్వేషన్లు 42శాతం కు పెంపుదల విషయం అన్ని బీసీ సంఘాలు ఒకే మాట మీద ఉన్నవి. చాలామంది బీసీ నాయకులు పెంచకపోతే ఆమరణ నిరాహార దీక్ష తెలుపుతామని తెలిపారు.

# తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

● ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించుకోవాలి

● తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జే దశరథ్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని ఆ పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్ పిలుపునిచ్చారు. 102 వ. జన్మదినం సందర్భంగా తెలుగు ప్రజలంతా పర్వదినంగా జవుకోవాలని కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు.

టీడీపీని స్థాపించి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి చేసిన కృషిని ఎవరూ మర్చిపోలేదరిని చెప్పారు. రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని అందించి పేదల కడుపు నింపారని గుర్తు చేశారు. పార్టీలో పేద వర్గాలకు పెద్దపీట వేసిన ఘనత ఎన్టీఆర్కే దక్కుతుందన్నారు. టీడీపీ శ్రేణులు అన్న ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని దశరథ్ పిలుపునిచ్చారు.



# పేదల సొంతింటి కల నెరవేర్చడం కోసమే ఇందిరమ్మ ఇండ్లు

అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్ : పేద ప్రజలకు నివసించడానికి ఇండ్లు నిర్మించడమే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం అని ఆ పథకాన్ని అమలు చేసి నిరుపేదలకు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క స్పష్టం చేశారు మంగళవారం ముథోల్ మండల్ లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనం ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు అనంతరము రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ దాదావు 20 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగడం సంతోషకరమని అన్నారు. 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, 1.9 కోట్లతో కుంటాల – దౌనేపల్లి బీటీ రోడ్డు, 5.9 కోట్లతో తాండూరు– హోండా బిటి రోడ్డు రెన్యువల్, రూపాయలు 10 కోట్లతో ముధోల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. బ్రాహ్మణగాం లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మొదటి విడతలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని, మిగతా వారికి దశలవారీగా అందరికీ ఇండ్లు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని, ఎవరికైనా అనర్హులకు ఇండ్లు మంజూరైనట్లు అనుమానం ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. అనంతరం పలువురు ఇందిరమ్మ ఇండ్ల మహిళా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ,ఎస్పీ జానకి షర్మిల ,అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, శాసనసభ్యులు రామారావు పటేల్ ,వెడ్మా బొజ్జు పటేల్ ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2న అన్ని నియోజకవర్గాలలో

# సాంక్షన్ లెటర్ల పంపిణీ

- 5 లక్షల మంది యువతకు 8,000 కోట్ల తో స్వయం ఉపాధి
- హై లెవెల్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం అమలు ప్రగతిని డిప్యూటీ సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత ఆశలను ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ ప్రతిష్టాత్మకంగా భావించి రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చిందని అధికారులకు సూచించారు. జూన్ రెండు నుంచి తొమ్మిది వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ ల పంపిణీ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించాలని ఆదేశించారు. జూన్ 10 నుంచి 15 వరకు జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి లో ఒకే సారీ రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జూన్15 తర్వాత గ్రౌండింగ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించి గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ రెండు నాటికి లక్ష్యంగా పెట్టుకున్న ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని ఆదేశించారు. ప్రతి నెలా ఈ కార్యక్రమం చేపట్టి దశలవారీగా పూర్తి చేయాలని, జిల్లా ఇన్చార్జి మంత్రులు, కలెక్టర్లతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లోని యువత గిగ్ వర్కర్లుగా ఉపాధి పొందేందుకు ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు రాజీవ్ యువ వికాసంలో వారికి అవకాశం కల్పించేలా చూడాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. సంక్షేమ శాఖల కార్పొరేషన్ చైర్మన్లకు రాజీవ్ వికాసం కింద అవకాశం కల్పించాలంటూ యువత దరఖాస్తులు చేసుకున్నారు, ఆ దరఖాస్తులన్నిటిని పరిశీలించి సంబంధిత జిల్లా కలెక్టర్లకు వెంటనే పంపేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

గత పది సంవత్సరాల కాలంలో సంక్షేమ శాఖలను, రాష్ట్ర యువతను గాలికి వదిలేసారని డిప్యూటీ సీఎం అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో సంక్షేమ శాఖల ద్వారా ఆయా వర్గాలకు అందిన మొత్తాన్ని ప్రజా ప్రభుత్వం కేవలం ఒక్క సంవత్సరంలో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఆయా వర్గాల యువతకు చేయూతనిస్తుంది అన్నారు. దేశ చరిత్రలోనే ఇది ఒక రికార్డు, ఏ రాష్ట్రంలోను ఒక సంవత్సరంలో స్వయం ఉపాధి కోసం ఎనిమిది వేల కోట్లు ఖర్చు చేసిన దాఖలాలు లేవని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఇంతటి గొప్ప కార్యక్రమం ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యమైంది అన్నారు. ఈ పథకాన్ని విజయవంతం చేయడం కోసం వారం క్రితమే ఎస్ ఎల్ బి సి సమావేశం నిర్వహించాం, ఆ తర్వాత సంక్షేమ శాఖ అధికారులు బ్యాంకర్లతో తరచూ మాట్లాడుతూ ఈ స్వయం ఉపాధి పథకాన్ని చివరి దశకు చేర్చారనీ అభినందించారు. వెంటనే కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జూన్ 2న సాక్ష్యం లెటర్ల పంపిణీ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అవసరమయ్యే అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. హై లెవెల్ కమిటీ సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ యాస్మిన్ భాషా, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు వర్ష సూచన

- నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణ శాఖ



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రానికి భారత వాతావరణ కేంద్రం వర్ష సూచనలు జారీ చేసింది. రాబోయే నాలుగు రోజుల పాటు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. అలాగే, నేడు ఉత్తర తెలంగాణ జిల్లాలకు భారీ వర్ష సూచనలు చేయగా పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఇక, రేవు తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని ఐఎండీ పేర్కొనింది. రేవు పలు జిల్లాల్లో దాదాపు 12 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని చెప్పుకొచ్చింది. ఇప్పటికే తెలంగాణలోకి నైరుతి రుతుపవనాల ఎంట్రీ ఇవ్వడంతో చురుకుగా కదులుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్నాయి. అయితే, హైదరాబాద్ లో భారీ నుంచి అతి భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బైటకు రావొద్దని, మ్యాన్ హోళ్లు, నాలాల దగ్గర అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షం పడే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు పలు సూచనలు జారీ చేశారు.

# ప్రజల్లో తిరుగుబాటు ఖాయం..



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఏసీబీ నోటీసులు, సిరిసిల్ల క్యాంప్ కార్యాలయంపై దాడి ఘటనపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్కు నోటీసులు ఇచ్చారని విమర్శించారు. అందాల పోటీల నిర్వహణలో విఫలమై ప్రపంచం ముందు తెలంగాణ పరువు పోగొట్టారని, కేటీఆర్ విజన్ ఖండతరాలు పాకుతుంటే ఓర్వలేకే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ చేష్టలతో త్వరలో ప్రజల్లో తిరుగుబాటు ఖాయమని, కాంగ్రెస్ పీడను ఎప్పుడు వదిలించుకోవాలని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని జగదీష్ రెడ్డి అన్నారు. కాగా మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు ఏసీబీ నోటీసులు పంపింది. ఫార్ములా ఈ కేసుకు సంబంధించి ఈ నెల 28వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొంది. ఈ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. చట్టాన్ని గౌరవించే పౌరుడిగా.. ఈ కేసు పూర్తిగా రాజకీయ వేధింపు అయినప్పటికీ.. తాను ఏసీబీ విచిరణకు సహకరిస్తానని అన్నారు. అయితే యూకే, యూఎస్ వెళ్లేందుకు తాను ముందుగానే ప్లాన్ చేసుకున్నానని, తాను పర్యటన పూర్తి చేసుకుని తిరిగి వచ్చిన వెంటనే ఏసీబీ విచారణకు హాజరవుతానని అన్నారు.

# డిప్యూటీ సీఎం దృష్టికి ఉద్యోగుల సమస్యలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులతో ఓ బృందాన్ని ఏర్పాటు చేసింది. సి సి ఎల్ ఏ కార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయత్ రాజ్ సెక్రెటరీ లోకేష్ కుమార్, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ లతో రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇటీవల ఉద్యోగ సంఘాల నేతలతో సమావేశమై వారి సమస్యలపై విజ్ఞాపనలు స్వీకరించారు. ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని మంగళవారం ప్రజాభవన్లో డిప్యూటీ సీఎం, ఉద్యోగుల సమస్యల పరిష్కార సబ్ కమిటీ చైర్మన్ మల్లు భట్టి విక్రమార్క కు వివరించారు. ఈనెల 29న సబ్ కమిటీ సమావేశం నిర్వహిస్తాం, ఆ సమావేశంలో ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన అంశాలు, వాటి పరిష్కారానికి సంబంధించిన సమాచారాన్ని సబ్ కమిటీ సమావేశంలో వివరించాలని అధికారుల కమిటీకి డిప్యూటీ సీఎం సూచించారు.

# బీసీ ఉద్యమానికి మేధావులు సహకరించండి

### మన ఆలోచన సాధన సమితి (మాస్) అధ్యక్షులు కటకం నర్సింగరావు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ ఉద్యమానికి మేధావులు సహకరించాలని మన ఆలోచన వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు అన్నారు. మన ఆలోచన సాధన సమితి (మాస్) బీసీ కులాలలో చైతన్యం తీసుకురావడానికి గత నెల రోజులుగా తెలంగాణా లోని వివిధ నియోజకవర్గంలలోని గ్రామాలలో గ్రామ బాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాజేంద్ర నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలంలో పి. పంతంగి విఠలయ్య అధ్యక్షతన, రాళ్లబండ పవన్ కుమార్ అధ్యర్యంలో నర్మాద రోడ్ శంషాబాద్ లోని పద్మావతి ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాస్ వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు మన ఆలోచన సాధన సాధన సమితిని స్థాపించామన్నారు. బీసీల కు రావాల్సిన వాటా కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మన ఆలోచన సాధన సమితి పోరాటం చేస్తుందన్నారు. గత కొన్ని నెలలుగా గ్రామ గ్రామాన బీసీలను జాగృఎతం చేస్తూ పోరాటం చేసేందుకు సమాయత్తం చేస్తుంది అన్నారు.

# మహానాడులో తెలంగాణ కౌంటర్

### మహానాడుకు తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకు తెలంగాణ రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కడప జిల్లాలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడుకు తెలంగాణ రాష్ట్రం నుండి మన జిల్లాల తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చిన వారికి ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేయడంతో తెలుగుదేశం పార్టీ తెలంగాణ శాఖ మాజీ అధ్యక్షుడు బక్కని నర్సింలు, మహానాడు సాంస్కృతిక విభాగం సభ్యురాలు సూర్యదేవర లత, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు హరికృష్ణ, నాగార్జునలు కౌంటర్ లో తమ పేర్లు నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకురాలు సూర్యదేవర లత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న మహానాడుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి సైతం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో సైతం తెలుగుదేశం పార్టీ పూర్వవైభవం సంతరించుకుంటుందని అన్నారు.

# కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో

### కాంగ్రెస్ నేత హెచ్చరిక



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః మాజీమంత్రి కేటీఆర్పై తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాజకీయ వ్యవస్థలో కేటీఆర్ అజ్ఞాని అని విమర్శించారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని పొదుపుగా మాట్లాడాలని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం గాంధీ భవన్లో మెట్టుసాయి మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంతడ్డి బీఆర్ ఎస్ గురించి పది నిమిషాల పాటు ఆలోచిస్తే.. మీ పార్టీలో ఆ నలుగురు తప్ప ఎవరూ ఉండరని హెచ్చరించారు మెట్టు సాయి కుమార్. తెలంగాణలో కేటీ ఆర్ శకుని పాత్ర పోషిస్తున్నారని మెట్టు సాయి కుమార్ విమర్శించారు. కేటీఆర్ భాష లోనే ఆయనకు సమాధానం చెబుతామని మాస్ వార్నింగ్ ఇచ్చారు. డ్రగ్స్ మత్తులో తెలంగాణ భవన్లో కూర్చొని కాంగ్రెస్ ప్రభుత్వం మీద కేటీఆర్ చిల్లర మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. డ్రగ్స్ టెస్టుకు సిద్ధమా అని తమ నేతలు చేసిన ఛాలెంజ్కి కేటీఆర్ భయపడిపోయారని సెటైర్లు గుప్పించారు. కేటీఆర్కు రేవంతడ్డి, కాంగ్రెస్ని విమర్శించే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. తెలంగాణను పది సంవత్సరాల పాటు కొరివిదెయ్యంలాగా పీల్చుకొని తిన్నది మీరు కాదా అని ప్రశ్నించారు.

# పెండింగ్ డి.ఎ. వాయిదాలు వెంటనే విడుదల చేయాలి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వ పెనసర్ల జె.ఎ.సి. "కోర్ కమిటీ" సమావేశం చైర్మన్ కె. లక్ష్మయ్య అధ్యక్షతన సోమవారం జెఎసి కార్యాలయంలో జరిగింది. ప్రథమంగా చైర్మన్ సభ్యులకు స్వాగతం పలికి,పెన్షనర్ల పెండింగ్ సమస్యలను వివరించి ప్రస్తుత పరిస్థితి ప్రభుత్వ ఆలోచన, నూతన ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినా ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చకపోవడం గురించి వివరించారు. సెక్రెటరీ జనరల్ తులసి సత్యనారాయణ మే మొదటి వారంలో జె.ఎ.సి. ఎన్నికలు జరిగిన అనంతరం సంఘం చేపట్టిన కార్యకలాపాలు, ప్రభుత్వానికి, అధికారుల కమిటీకి సమర్పించిన పెన్షనర్ల సమస్యల గురించి వివరించారు. విచ్చేసిన కోర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం పెన్షనర్ల సమస్యల పట్ల చిన్నచూపు చూడటం, ఐదు కరువు భత్యం(డిఎ/డిఆర్) వాయిదాలు బకాయిపడటం, వృద్ధులైన పెన్షనర్లు అనేక ఆరోగ్య సంబంధమైన సమస్యలు ఎదుర్కుంటున్నా ప్రభుత్వం మిన్నకుండుట, క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ అమలు కాకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కోర్ కమిటీ ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది. 1. ఐదు కరువు భత్యం (డిఎ/డిఆర్) వాయిదాలు బకాయిపడిన ఒక్క వాయిదా విడుదల చేస్తామని ప్రభుత్వం లీకులివ్వటం సరికాదని, జూలై 1 నాటికి ఆరవ వాయిదా వస్తుందని, ఒక్క వాయిదా ఇస్తే ఉద్యోగులు, పెన్షనర్లు శాంతించరని, కనీసం 3 వాయిదాలైనా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానించారు. 2. కరువు భత్యం వాయిదాలు ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయగానే, రాష్ట్ర ప్రభుత్వం కూడా వాయిదా విడుదల చేస్తే భారం పడదని అందువల్ల కేంద్ర ప్రభుత్వంతో సమానంగా డి.ఎ/డిఆర్ విడుదలకై ఆలోచించాలని కోరుతూ తీర్మానించారు. 3.రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు వృద్ధాప్యంతో అనారోగ్య సమస్యలతో అనేక ఇబ్బందుల నెదుర్కొంటున్నందున ఇహెచ్ఎస్/క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ వెంటనే అన్ని ఆసుపత్రులలో అమలు జరిగేలా ఉత్తర్వులివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. 4. గ త 15 నెలలుగా రిటైరైన పెన్షనర్లకు పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించకపోవడంతో పెన్షనర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని రైతులకు ఇతర అవసరాలకు అప్పు తెచ్చినట్లుగానే ఎక్కడైనా వేయికోట్లు అప్పుచేసి ఒకే దఫా అందరికీ పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించి పెన్షనర్ల ఇబ్బందులు తొలగించాలని కోరుతూ తీర్మానించారు. ఈ కోర్ కమిటీ సమావేశంనందు చైర్మన్ కె.లక్ష్మయ్య, సెక్రెటరీ జనరల్ తులసి సత్యనారాయణతో పాటు కమిటీ సభ్యులు శుభాకర్‌రావు, భరత్‌రెడ్డి, సూర్యనారాయణ, రాజేంద్రబాబు, మోహన్‌నారాయణ, వివేక్, పుల్లయ్య, కృష్ణప్రసాద్, జ్ఞానేశ్వర్‌లు పాల్గొని సూచనలు, సలహాలు అందించారు.

### వర్షాకాలం దృష్ట్యా దక్షిణ మధ్యరైల్వేలో రాబోవు

# రుతుపవనాల సంసిద్ధతపై సమీక్ష

### దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్




రైలు కార్యకలాపాల నిర్వహణపై భద్రతా సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్. జోన్ వ్యాప్తంగా రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత, రుతుపవనాల వలన రాబోయే వర్షాల దృష్ట్యా సంసిద్ధతపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సికింద్రాబాద్లోని రైల్ నిలయంలో వివరణాత్మక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్ తోపాటు దక్షిణ మధ్య రైల్వేకు చెందిన వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు, సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ కు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్లు (డీఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ వర్షాకాలం నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా భద్రతా డ్రైవ్లు నిర్వహించాలని, రైలు కార్యకలాపాలలో భద్రతను నిర్ధారించడానికి భద్రతా విధానాలను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.

### వాళ్లు జోకర్లు.. మరోసారి

# పాక్ పరువు తీసేసిన ఒవైసీ

### ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ పై సెటైర్లు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః పాకిస్థాన్ కుటిల నీతిని అంతర్జాతీయంగా ఎండగట్టేందుకు భారత ఎంపీ ప్రతినిధి బృందాలు విదేశాల్లో పర్యటిస్తున్నాయి. ప్రస్తుతం కువైట్లో పర్యటిస్తున్న బృందంలో ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే కువైట్లోని ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడారు. ఈ సందర్భంగా పాక్ ఆర్మీ చీఫ్ ఫేక్ మెమెంటో అంశాన్ని ప్రస్తావించారు. భారతదేశంతో పోటీ పడేందుకు పాకిస్థాన్ హాస్యాస్పదమైన పనులు చేస్తోందని ఎగతాళి చేశారు. 'నిన్న పాకిస్థాన్ ప్రధాని ఆర్మీ చీఫ్కు ఒక ఫోటోను బహుమతిగా ఇచ్చారు. ఈ మూర్ఖులు భారతదేశంతో పోటీ పడాలని కలలు కంటున్నారు. 2019లో చైనా ఆర్మీ డ్రిల్ చిత్రాన్ని షేర్ చేసి అది భారతదేశంపై విజయం అని ప్రచారం చేసుకుంటున్నారు. పాక్ చెప్పేవనీ అబద్ధాలే.. వాళ్ల ఆలోచన చూడండి ఎలా ఉందో.. కాపీ కొట్టడానికి కూడా అర్హత లేని స్టుపిడ్ జోకర్స్.. 'నకల్ కర్నే కే లియే అకల్ చాహియే'(కాపీ కొట్టడానికైనా తెలివితేటలు అవసరం) కదా అంటూ సెటైర్లు వేశారు. పాక్ ఏం చెప్పినా నమ్మెద్దు' అని అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పాకిస్థాన్ భారతదేశంపై వందల కొద్దీ డ్రోన్లు, మిస్సైల్స్ ప్రయోగించినా.. మన సైన్యం అన్నింటినీ విజయవంతంగా తిప్పికొట్టింది. పాక్ జరిపిన దాడుల వల్ల ఇండియాకు ఎలాంటి నష్టం వాటిల్లలేదు. అయినప్పటికీ, కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత భారత్ పై మేం విజయం సాధించామని సంబరాలు చేసుకుంటోంది. తప్పుడు ప్రచారాలు కొనసాగిస్తూనే ఉంది. తాజాగా ఆర్మీ మునీర్కు ప్రధాని షహబాజ్ షరీఫ్ ఆపరేషన్ బున్యాన్‌కు సంబంధించిన చిత్రం అంటూ ఒక ఫొటోను ప్రెజెంట్ చేశారు. కానీ, ఆ ఫొటో 2019 చైనా రాకెట్ ఆర్టిలరీ డ్రిల్‌కు సంబంధించినది.

# మూడు పార్టీలు - అగ్రకుల నాయకుల పెత్తనమే

- మన ఓట్లు మనకే వేసుకుందాం బీసీ రాజ్యం, బీసీ సీఎం సాధిద్దాం
- మద్యంతోనే ప్రభుత్వాలకు తెలిసిన సులువైన రాబడి మార్గం
- మద్యంతోనే బడుగు బలహీన వర్గాల జీవితాలు అంధకారం
- ఓబీసీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్
- డాక్టర్ అవ్వారు వేణు కుమార్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గడిచిన 77 ఏండ్ల అగ్రవర్ణ ప్రభుత్వాల పాలన లో బడుగు బలహీన వర్గాలకు జరిగినది ఏమీ లేదని ఓబిసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్ ఒక ప్రకటనలో అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ రెడ్డి , కెసిఆర్ కుటుంబాల ఆస్తులు పెంచుకున్నరని, అధికారం,సంపద అనుభవించి కాస్త మిగులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేశారని అన్నారు. ఇంత జరుగుతున్నా అజ్ఞానం లో మన బీసీ నాయకత్వం ఇంకా అగ్రకుల లా పార్టీల కాడ అండగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం బీసీ సంఘాలు అన్నిటిని ఒక తాటి పైకి తీసుకొస్తున్నప్పటికీ అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ, కేంద్రంలో ఉన్న పార్టీ ల లో ఉన్న అగ్రకుల నాయకత్వం ఒకటై బీసీలను డైలమాలలో ఉండేటట్టు ప్రకటనలు చేపిస్తున్నారు. అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్టు, గత ప్రభుత్వాన్ని ఏమి తీసిపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మద్యాన్ని గ్రామీణ ప్రాంతంలో,పట్టణ ప్రాంతాలలో ఏరులై పారిస్తుందని అన్నారు. గత11 సంవత్సరాల కాలంలో విద్యార్థుల చదువుల డ్రాప్ అవుట్ సంఖ్య పెరిగిపోయిందని, అలాగే యువత,ఎందరినో మద్యం బానిసలుగా చేసి మధ్యలోనే స్మశానాని కి వెళ్ళిపోతున్నారని, బడుగు బలహీన వర్గాల జీవితాలు మద్యం మత్తులో ఉండేటట్లు ప్రభుత్వాలే చూస్తున్నాయని అన్నారు. సంవత్సరానికి 30 వేల కోట్ల ఆదాయం మద్యం తో వస్తున్నప్పటికీ ,మళ్లీ మద్యం రేట్లను పెంచడం వల్ల ప్రతి నెల 500 కోట్లు అదనంగా ప్రభుత్వానికి రాబడి వస్తుందని, కేవలం ప్రభుత్వాలకు ఆదాయాలు సృష్టించే సులువైన మార్గం మద్యం పాలసీ అయిందని అన్నారు. గడిచిన 77 ఏళ్ల పాలన పరిశీలించినట్లయితే బడుగు బలహీన వర్గాల జీవితాలు చెప్పుకోదగ్గ మార్పులు ఏమీ రాలేదని విద్యా,ఉద్యోగ,సామాజిక రాజకీయ రంగాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని గణాంకాలు చెబుతున్నాయి కృష్ణచేశారు . ఈ 77 ఏళ్ల సంవత్సరకాలంలో మీడియా,హోటల్లు కాలేజీలు, రియల్ ఎస్టేట్, పెద్ద పెద్ద కాంట్రాక్టులు, హాస్పిటల్, సినిమా థియేటర్లు, రాజకీయాలు అగ్రకులాల గుప్పెట్లో ఉన్నాయని గుర్తు చేశారు. స్వాతంత్రం వచ్చిన తొలినాలలో 40 సంవత్సరాలు బీసీ లకు ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు ఖాళీ లు ఉన్న , రిజర్వేషన్లు లేక దాదావు రెండు తరాల బిసి మేధో శక్తిని కోల్పోయామని అన్నారు. పేరుకే మూడు పార్టీలు – అందరూ అగ్రకులాల నాయకులు – వాళ్లందరి విధానాల రూపకల్పన ఒక్కటే అని గుర్తు చేశారు. ఇప్పటికైనా మన ఓట్లు మనకే వేసుకుందాం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు ఉన్నతమైన విధానాలు తయారు చేసుకోవాలంటే బీసీ రాజ్యాన్ని బీసీ సీ.ఎం ను సాధించుకుందాం అని అన్నారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

డివిజన్ 14, GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.13/E.E.14/GHMC/2025-26, తేది: 26-05-2025

**పని పేరు:** డివిజన్ 14, కెజెడ్, GHMC కింద వివిధ అత్యుత్తమ పనులు **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 62.7 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 27-05-2025 మ॥ 3.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 30-05-2025 మ॥ 3.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-14, GHMC, 5వ అంతస్తు, అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-14, GHMC

DIPR.RO.No.2591-PP/CL/Advt/1/2025-26 , Dt: 27-05-2025

**శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానము, వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా**

ఇ-టెండర్ - పెపరు టెండర్ కం బహిరంగ వేలము ప్రకటన

Notice in Rc.No.B4/550/2025, తేది: 27/05/2025.

దేవస్థానమునకు, చెందిన ఈ క్రింది అంశములకు స్వాధీనపరచిన తేది నుండి 2 సం॥ల వరకు లీజు/లైసెన్స్ హక్కు కొరకు ఇ-టెండర్/ పెపరు టెండర్ / బహిరంగ వేలము నిర్వహించబడుచున్నది.

1.శ్రీ స్వామి వారి దేవాలయము మరియు అనుబంధ దేవాలయముల వద్ద భక్తుల పాదరక్షలు భద్రపరచు లైసెన్సు హక్కు 2.శివపురం ధర్మశాల దుకాణం నం.(06,11),3.శంకర పురం ధర్మశాల దుకాణములు నం.(17,22,23,27,29,30), 4. సంస్కృత కళాశాల దుకాణము నం.(7&10), 5. కరీంనగర్ పట్టణ టవర్ సర్కిల్ నుండి గాంధీ రోడ్ దూకాణ సముదాయం మందలి దుకాణములు– 03,05,06,15,20,22,22/A,29/A,

పై అంశములకు తేది:06/06/2025 రోజున దేవస్థానము కార్యాలయము నందు ఉదయము 11-00 గంటలకు బహిరంగవేలము నిర్వహించి తదనంతరము సీల్డ్ టెండరు పిమ్మట ఇ – టెండరు ఒపెన్ చేయబడును. ఇట్టి ఇ-టెండర్/పెపరు టెండర్/బహిరంగవేలము నందు పాల్గొనుటకు https://tender.Telangana.gov.in నకు లాగ్ అన్ అయ్యి మోర్ ఆప్షన్ పై క్లిక్ చేసి, ఎండోమెంట్స్ డిపార్టుమెంటు మార్కెటింగ్ సెలెక్టు చెసి దేవాలయము పేరుపై క్లిక్ చేసిన ఎడల పూర్తి వివరములు లభ్యమగును. ఇతర వివరములకై 9948288354, 8333997623 & 8333997610.

సం/– కార్యనిర్వహణాధికారి

DIPR.RO.No.2632-PP/CL/Advt/1/2025-26, Dt: 27-05-2025

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, హయత్‌నగర్ సర్కిల్-3,
కొటేషన్ నోటీసు

Quotation Notice No. EE/HYTNR/LBNR/3/2025-26/75, తేది: 27-05-2025

**క్రమ సంఖ్య : 1 నుండి 6. వస్తువుల వివరణ:** ప్రముఖ సంస్థల నుండి సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించబడ్డాయి, వీటిని 30-05-2025న లేదా అంతకు ముందు కింద సంతకం చేసిన వారికి అందజేయాలి. కోట్ 30-05-2025న లేదా అంతకు ముందు మధ్యాహ్నం 3.00 గంటల వరకు అందుతుంది మరియు అది ఉదయం 3.30 గంటలకు తెరవబడుతుంది. ఇతర వివరాలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుండి కార్యాలయ వేళల్లో పొందవచ్చు.విగ్రహాలను శుభ్రపరచడం, పాచెస్ తొలగించడం మరియు పెయింటింగ్ చేయడం, అన్ని సామాగ్రి ఖర్చు మరియు రవాణా ఖర్చు మరియు కూలీ ఛార్జీలు మొదలైనవి పూర్తవుతాయి. యూనిట్-జాబ్. టేబుళ్లు, కుర్చీలు & టెంట్ మొదలైన వాటికి రవాణా ఛార్జీలు, షరతులు: 1. కొటేషన్లను 30-05-2025న లేదా అంతకు ముందు మధ్యాహ్నం 3.00 గంటల వరకు స్వీకరించాలి మరియు అవి ఉదయం 3.30 గంటలకు 0/o. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-3, హయత్‌నగర్, GHMCలో తెరవబడతాయి. **అధికారి పేరు మరియు చిరునామా:** కె. రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్‌నగర్ సర్కిల్ - 3, GHMC, హైదరాబాద్.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్‌నగర్ సర్కిల్ - 3, GHMC

DIPR.RO.No.2626-PP/CL/Advt/1/2025-26 , Dt: 27-05-2025

సూర్య
హైదరాబాద్
బుధవారం
28 మే 2025



# సంపాదకీయం

editpage@suryaa.com

## కమ్యూనిజానికి కాలం చెల్లిపోయింది

ఇటీవల భారత్‌లో చోటుచేసుకుంటున్న సంఘటనలు ముఖ్యంగా జరిగిన మావోయిస్టు ఎన్‌కౌంటర్లు దేశాన్ని ఆలోచించేలా చేస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, జార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో అడవుల్లో జరుగుతున్న ఈ ఘర్షణల్లో వందలది మావోయిస్టులు మరణించడం ఒక చిన్న వార్త కాదుబీఅది వాస్తవానికి వేల మంది యువత జీవన విధానాల విషాద గాథ. ఈ ఎన్‌కౌంటర్ల వెనుక ఉన్న యువకుల కథలు గుండెను కలచివేస్తున్నాయి. పదహారేళ్ళ యువకులు, చదువుకోవాల్సిన వయస్సులో, తల్లిదండ్రుల ప్రేమ వదిలి, తుపాకులు చేతబట్టి అడవుల్లో జీవితం గడిపారు. మరణించిన వారిలో కొందరు బిటెక్ చదువుతున్నవారు, మరికొందరు ఇంటర్మీడియట్ పూర్తి చేసినవారు. వాళ్ల జీవిత గమ్యం ఎప్పుడూ మావోయిజం కాదు. అయినా వారు ఎందుకు ఈ బాట ?అనేదైన ప్రశ్న %-% ఈ యువత అడవుల్లోకి ఎందుకు వెళ్లింది? దేశాన్ని తుపాకులతో మారుస్తామని నమ్మిందా? సమాజాన్ని సమానత వైపు నడిపించే మార్గమిదేనని నమ్మించారా? కమ్యూనిజం అనే సిద్ధాంతం పేరిట, వాస్తవానికి మన దేశంలోని కొంతమంది యువత జీవితం అనే గొప్ప అవకాశం నుండి దూరంగా, చీకటి దారుల్లో, తమ బతుకులను త్యాగం చేస్తూ ముందుకు సాగుతున్నారు.

ఒకవైపు తల్లిదండ్రులు శ్రమించి చదివించాలనే కృషి చేస్తున్నారు. బిడ్డలు ఉద్యోగం సంపాదించి సుఖంగా జీవించాలని కలలు కంటున్నారు. కానీ మరోవైపు ఆ బిడ్డలు ు చదువు మానేసి, సమాజాన్ని మారుస్తామనే మాయా ఆశయంతో అడవుల్లో తుపాకులతో తిరుగుతున్నారు. చివరికి వాళ్ళు మట్టిలో కలిసిపోతున్నారుబీమరణం రూపంలో, అర్థరహిత త్యాగంగా.

ఈ అర్థరహిత త్యాగానికి మూలంగా ఉన్నది ఆధునిక సమాజంలో అనవసరంగా కొనసాగుతున్న పాతకాలపు కమ్యూనిజం భావజాలం. ఇది ఒకప్పుడు రష్యాలో విప్లవాన్ని తెచ్చింది, చైనాలో మార్పులు తీసుకొచ్చింది. కానీ కాలక్రమంలో ఆ దేశాలే ఆ సిద్ధాంతాన్ని తిరస్కరించాయి. రష్యా కమ్యూనిజాన్ని వదిలేసింది. చైనా మాత్రం పెట్టుబడిదారీ విధానాన్ని స్వీకరించి ప్రపంచంలోని రెండవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగింది. కానీ మన దేశంలో మాత్రం మావోయిజం ముసుగులో పాత కమ్యూనిజం పేరుతో యువతను రెచ్చగొడుతున్నారు.

ఒక్కసారి ఆ అడవుల్లో చనిపోయిన యువకుల పేర్లను చదవండి. వాళ్ల వెనక కథలను తెలుసుకోండి. వాళ్ళు కూడా మనవలే, మన సోదరులే. వాళ్లకూ ఆశలు ఉండేవి. జీవితాన్ని సాఫల్యంగా గడపాలని, తల్లిదండ్రులకు గర్వకారణంగా మారాలని కలలు కంటారు. కానీ ఇప్పుడు వాళ్ళ తుపాకులతో గడిపిన జీవితం ఒక్కటే గుర్తుండిపోయేలా మారింది %-% అది కూడా చివరికి ఓ శవంగా.

కమ్యూనిజం భావజాలం 19వ శతాబ్దంలో కార్ల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఎంగెల్స్ లాంటి తాత్వికుల రచనల ద్వారా ప్రారంభమైంది. ఈ సిద్ధాంతం ప్రాథమికంగా "సమాజంలో సమానత్వం, ఆస్తుల సమవిభజన, కార్మికుల ఆధిపత్యం" అనే ఆశయాలపై నిలబడి ఉంది. అప్పటి సామ్రాజ్యవాదాన్ని, ధనవంతుల హక్కుల అధికృతను వ్యతిరేకించేందుకు ఇది ఓ నూతన మార్గంగా భావించబడింది. ఈ భావజాలం సూత్రాల్ని తీసుకున్న దేశం రష్యా. 1917లో రష్యాలో విప్లవం సంభవించి, జార్ రాజ్యాన్ని కూల్చి, కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని స్థాపించారు. ఇదే సోవియట్ యూనియన్ జననానికి దారితీసింది. అప్పటి నుంచి దాదాపు 70 సంవత్సరాలు ఈ దేశం కమ్యూనిస్టు పాలనకే కట్టుబడి ఉంది. చైనా కూడా 1949లో మావో జెడాంగ్ నాయకత్వంలో కమ్యూనిజాన్ని స్వీకరించింది. "పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా"గా పునస్సామ్యాత్యక కమ్యూనిజం మరింత కఠినంగా అమలైంది.

మొదట్లో కమ్యూనిజం ప్రజలలో ఆశలను రేకెత్తించింది. అన్ని తరగతుల వారికీ సమానత్వం, విద్యా అవకాశాలు, పౌర హక్కులు కల్పించబడతాయని హామీలు ఇచ్చింది. కానీ కొద్దికాలానికే ఈ భావజాలం ప్రజాస్వామ్యం కోసం కాక, ప్రభుత్వ నియంత్రణ, వ్యక్తిగత స్వేచ్ఛ అణచివేత, వాణిజ్య మానవీయతను నిర్లక్ష్యం చేయడానికే మారింది. అనేక ఆంక్షలు, స్వేచ్ఛ హరణ, మానవ హక్కుల ఉల్లంఘన ు ఇవన్నీ కమ్యూనిస్టు పాలనల ముసుగులో వెలుగులోకి వచ్చాయి. ఉచిత వాణిజ్యం, ఆవిష్కరణలకు చోటు లేకపోవడం వల్ల దేశాల ఆర్థిక వ్యవస్థలు కూలిపోయాయి.

చైనా పరిస్థితి కొంత భిన్నంగా ఉంది. అక్కడ కూడా ప్రారంభంలో మావో జెడాంగ్ ఆధ్వర్యంలో తీవ్రమైన కమ్యూనిజం అమలైంది. కానీ 1978లో డెంగ్ జియావోపింగ్ నాయకత్వంలో మార్పులు మొదలయ్యాయి. ఆయన కమ్యూనిజాన్ని బయటపెట్టి పెట్టుబడిదారీ వ్యవస్థను ప్రవేశపెట్టారు.

భారతదేశం అసలు ప్రజాస్వామ్య దేశం. స్వతంత్ర తర్వాత మనం సాంఘిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం అనే విలువలతో జీవించేందుకు సంకల్పించాం. కానీ కొందరు ఇంకా పాత కమ్యూనిజం భావజాలాన్ని ఆసరాగా తీసుకొని యువతను దారి తప్పిస్తున్నారు. అసలు మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ వల్లే ప్రపంచ దేశాలు ఎదుగుతున్నాయి. మానవ హక్కులు, స్వేచ్ఛ, ప్రజల అభిరుచులు, ఉపాధి అవకాశాలు ఇవన్నీ దానికి కారణం. కాని మావోయిస్టు భావజాలం పాత కమ్యూనిజాన్ని తీసుకొని, యువతను అర్థరహితంగా ఆకర్షిస్తోంది. తుపాకులతో సమాజాన్ని మార్చొచ్చనేది ఇప్పుడు ఆచరణకు దూరమైన ఆదర్శం.

ఈ దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది. కానీ ఆ యువత తుపాకీ ఎత్తి అడవుల్లో దాగితే, దేశం ముందుకు ఎలా పోతుంది? కమ్యూనిజం పేరుతో మార్పు కోసం పోరాటం చేస్తూ, తాము మారిపోతున్నారు %-% జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. తల్లిదండ్రులు ఆశలతో పెంచిన బిడ్డలు, జీవితాన్ని అర్థవమకుండే గల్లంతవుతున్నారు. ఇదే నిజం.

ఈ మార్గం చీకటి మార్గం. ఇందులో వెలుగు లేదు, భవిష్యత్ లేదు. తుపాకీ మార్గం ఎప్పుడూ శవాలకు దారి తీస్తుంది బీ జీవితానికి కాదు, జ్ఞానానికి కాదు, సమాజానికి కాదు. అయితే మార్పు కావాలనుకుంటే, అదే యువత విద్య ద్వారా మార్పును తీసుకురావాలి. ఇంజినీర్లు, డాక్టర్లు, జర్నలిస్టులు, టీచర్లు, ఐఏఎస్‌లు, రాజకీయ నాయకులు , వీరిలో ఒకరిగా మారి ప్రజలకు సేవ చేయాలి. ఒక గ్రామంలో విద్యార్థిని చదువుకుంటే , ఆమె కుటుంబం మారుతుంది. ఒక యువకుడు ఉద్యోగం సంపాదిస్తే , ఒక మండలం అభివృద్ధి అవుతుంది. ఇదే నిజమైన విప్లవం!

దేశానికి ఇప్పుడు తుపాకులు కాదు , ప్రగతిశీల ఆలోచనలు, శాంతియుత మార్గదర్శకులు, సాంకేతిక విజ్ఞానం అవసరం. మావోయిజం ఎప్పటికీ మార్పు తేలేది కాదు. అది చీకటి, చావు మాత్రమే తెచ్చింది. కానీ విద్య జీవితం ఇస్తుంది. ఎదగడానికి మార్గం ఇస్తుంది.



## నూతన దిశలో నారా లోకేష్

- ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించేలా తనను తాను తీర్చిదిద్దుకున్న వైనం
- తనదైన ముద్ర వేసే ప్రయత్నం చేస్తారంటున్న కార్యకర్తలు
- టీడీపీ సభ్యత్వ నమోదు, డేటా నిర్వహణ, ప్రచార పద్ధతులలో ఆధునికత
- గ్రామీణ అభివృద్ధికి నూతన విధానాలు, ఇంటర్నెట్ విస్తరణ, డిజిటల్ సేవల వినియోగం
- పాదయాత్రలో ఆయన నిరంతరం ప్రజల మధ్య వారి సమస్యలు తెలుసుకుంటూ కొత్త ఒరవడి

తేజస్వి
హైదరాబాద్

తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం ఒక కీలక పరిణామ దశలో ఉంది. ఒకవైపు కూటమిలో భాగంగా ఉన్నా,టిడిపిలో చంద్రబాబు తర్వాత లోకేష్ కూడా బలమైన నాయకుడిగా తన ముద్రను నిలుపుకుం టున్నారు. ఈ క్రమంలో లోకేష్ కి సవాళ్లు కూడా ఎన్నో ఉన్నాయి, ఎన్నిటినో అధిగమించే ఇక్కడి వరకూ వచ్చినా ,ఇప్పుడు కూడా ఎన్నో ఉన్నాయి కూడా. ఒకవైపు నందమూరి తారకరామారావు స్థాపించిన గొప్ప వారసత్వం, మరోవైపు నూతన నాయకత్వానికి అవసరమైన ఆధునిక దృక్పథం , ఈ రెండింటి మధ్య సంతులనం అవసరం. ఇటువంటి సమయంలో నారా లోకేశ్ తన నాయకత్వ ప్రతిభతో పార్టీకి కొత్త దిశనిస్తూ, తనదైన ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారు. వంశ ారంపర్య నాయకుడిగా విమర్శలు ఎదుర్కొంటూనే, ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించేలా తనను తాను తీర్చిదిద్దుకుంటున్నారు. విద్యార్హత, వ్యవస్థలపై అవగాహన, అభివృద్ధి పట్ల ఉన్న ఆకాంక్ష వంటి లక్షణాలు ఆయన రాజకీయ ప్రయాణాన్ని విశిష్టంగా నిలబెడుతున్నాయి.

లోకేశ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టినప్పటికీ, తొలుత ఆయన ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయలేదు. కానీ పార్టీకి సాంకేతిక రూపం కల్పించే కార్యక్రమాల్లో కీలకంగా పనిచేశారు. 2014 తర్వాత టీడీపీ సభ్యత్వ నమోదు, డేటా నిర్వహణ, ప్రచార పద్ధతులలో ఆధునికతను తీసుకు వచ్చారు. ఇది ఆయన పార్టీకి చేసిన తొలి కీలక కృషి. 2017లో ఎమ్మెల్సీ గా ఎన్నికై, ఐటీ, పంచాయతీరాజ్ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. గ్రామీణ అభివృద్ధికి నూతన విధానాలు, ఇంటర్నెట్ విస్తరణ, డిజిటల్ సేవల వినియోగంపై దృష్టి పెట్టారు. తక్కువ సమయంలో పాలన లో తన నైపుణ్యాన్ని చాటారు.

2019లో మంగళగిరి నుంచి పోటీ చేసిన లోకేశ్ ఓటమిని ఎదుర్కొ న్నారు. ఈ ఓటమి ఆయనకు గొప్ప పాఠంగా మారింది. ప్రజల అభి ప్రాయాలను నేరుగా తెలుసుకోవడం, వారి మధ్య ఉండే ప్రయత్నం చేయడం మొదలుపెట్టారు. దీనివల్ల ఆయన నాయకత్వ శైలి పూర్తిగా మారిపోయింది. 2023లో ప్రారంభించిన యువగళం పాదయాత్రలో లోకేశ్ ప్రజల మధ్యకి వెళ్లి, వారి సమస్యలను నేరుగా అర్థం చేసుకు న్నారు. యువత, రైతులు, మహిళల సమస్యలపై స్పందిస్తూ, ప్రజల మద్దతును సమీకరించారు. పాదయాత్రలో ఆయన వినయంతో మాట్లా డడం, వినడం, స్పందించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పొందారు.

పాత తరం నేతలతో సమన్వయం సాధించడంలో కొన్ని ఇబ్బందులు ఎదురైనా, లోకేశ్ తన వ్యవహార శైలితో వారిని ఒప్పించగలిగారు. వంశపారంపర్య నాయకుడని విమర్శలు వచ్చినా, తన కృషితో ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందడానికి ప్రయత్నించారు.వైసీపీ తరఫున తీవ్రమైన విమర్శలు, సోషల్ మీడియాలో ట్రోలింగ్ వంటి సమస్యలు వచ్చినప్పటికీ, లోకేశ్ వాటిని పట్టించుకోకుండా ప్రజల పక్షాన నిలి చారు. ప్రతి విమర్శకు ప్రజలతో ఉండే బలాన్ని అడ్డుగానుంచి ఆయన ముందుకు సాగారు.

2023లో ప్రారంభించిన యువగళం పాదయాత్ర ద్వారా నారా లోకేశ్ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త అధ్యాయం రాశారు.. ఈ పాద యాత్రలో ఆయన నిరంతరం ప్రజల మధ్య చేరి వారి సమస్యలను నేరుగా వినటం, వాటికి స్పందించడం మొదలుపెట్టారు. పాత రాజకీయ నాయకులు సమావేశాల్లోనే పరిమితం అవుతూ, ప్రజల మధ్యకు వచ్చేది అరుదుగా ఉ ఒడేవారికి భిన్నంగా, లోకేశ్ ప్రజలతో నేరుగా మమేకమవడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ పాదయాత్రలో ముఖ్యంగా రైతులు, యువత, మహిళల సమస్యలు ఆయన దృష్టిలో ముఖ్యంగా నిలిచాయి. రైతుల ఆర్థిక కష్టాలు, యువతకు ఉపాధి అవకాశాల తక్కువ కల్పన, మహిళల భద్రత మరియు సాధికారత వంటి సమస్యలను ఆయన ప్రస్తావించారు. ప్రజల సమస్యలను పట్టణాలకు వెళ్లకుండా వారి సమీపంలోనే పరిష్కరించేందుకు ఆయన కృషి చేశారు .పాదయాత్రలో లోకేశ్ ప్రజలతో మాట్లాడేటప్పుడు వినమ్రతతో వారి బాధలను అర్థం చేసుకోవడం, సహాయం చేయడం ద్వారా అనేక గ్రామాల ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్నారు.

ఈ విశ్వాసమే ఆయనకు రాజకీయ బలం చేకూర్చింది. పాత రాజకీయ శైలుల నుండి దూరంగా, ప్రజల సమస్యలను నిజాయతీగా పరిష్కరించాలనే పట్టుదలతో లోకేశ్ నిలిచారు.

తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం ఒక కీలక పరిణామ దశలో ఉంది. ఒకవైపు కూటమిలో భాగంగా ఉన్నా,టిడిపిలో చంద్రబాబు తర్వాత లోకేష్ కూడా బలమైన నాయకుడిగా తన ముద్రను నిలుపుకుంటున్నారు. ఈ క్రమంలో లోకేష్‌కి సవాళ్లు కూడా ఎన్నో ఉన్నాయి,ఎన్నిటినో అధిగమించే ఇక్కడి వరకు వచ్చినా ఇప్పుడు కూడా ఎన్నో ఉన్నాయి కూడా. ఒకవైపు నందమూరి తారకరామారావు స్థాపించిన గొప్ప వారసత్వం, మరోవైపు నూతన నాయకత్వానికి అవసరమైన ఆధునిక దృక్పథం , ఈ రెండింటి మధ్య సంతులనం అవసరం. ఇటువంటి సమయంలో నారా లోకేశ్ తన నాయకత్వ ప్రతిభతో పార్టీకి కొత్త దిశనిస్తూ, తనదైన ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారు. వంశపారంపర్య నాయకుడిగా విమర్శలు ఎదుర్కొంటూనే, ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించేలా తనను తాను తీర్చిదిద్దుకుంటున్నారు.

అయితే ఈ యువగళం పాదయాత్ర వల్ల పార్టీ అంతర్గత వాతావరణం లో కొన్ని సమస్యలు కూడా వచ్చాయి. సీనియర్ నేతలలో కొంత అసంతృప్తి వ్యక్తమైంది. వంశపారంపర్య రాజకీయాల్లో తక్కువ అను భవం ఉన్న యువ నాయకుడు అధికారం సంపాదించడం పై పాత నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. కానీ లోకేశ్ తన కృషితో సవాళ్లను అధిగమిస్తూ పార్టీ ప్రగతికి కృషి చేస్తున్నారు.పాదయాత్ర తరువాత ప్రజల నుంచి వచ్చిన మద్దతు స్పష్టం చేస్తోంది ప్రజలు నిజాయితీతో, శ్రద్ధగా పనిచేసే యువ నాయకులను కోరుకుంటున్నారని. పార్టీ అంతర్గత విభేదాల మధ్య కూడా ప్రజలు లోకేశ్పై ఆత్మవిశ్వాసం పెంచుతున్నారు. ఇది టీడీపీ పునర్నిర్మాణానికి ఆశాజనక సంకేతం.

ఇప్పుడున్న పరిస్థితుల్లో చంద్రబాబు వారసుడిగా లోకేష్ కి భవిష్యత్తులో ముఖ్యమంత్రిగా అవకాశాలు ఎక్కువే ఉన్నాయి. నారా లోకేశ్ యువశక్తిగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తన స్థానం సంపాదించి, పార్టీ పునర్నిర్మాణానికి పునాది వేశారు. భవిష్యత్తులో ఆయన ముఖ్యమంత్రిగా ఎదగాలంటే, కేవలం ప్రజల నమ్మకాన్ని మాత్రమే కాకుండా, రాజకీయ వ్యూహాలు, సమగ్ర నాయకత్వ నైపుణ్యాలు, సహనంతో కూడిన మానవీయత కూడా కావాలి. అయితే, ఈ విజయపథంలో చాలామంది రాజకీయ, సామాజిక, అంతర్గత సవాళ్లు ఎదురవుతాయి.

టీడీపీ లోని పాత నేతల మధ్య విభేదాలు, వంశపారంపర్య రాజకీయాల ప్రభావం ఇంకా నిలవటం లోకేశ్ ముందుకు సాగడంలో అడ్డంకిగా నిలవచ్చు. ఈ విభేదాలను మెల్లగా, జయప్రదంగా పరిష్కరించాలి. యువ నాయకుడిగా తాను పార్టీ సభ్యుల ఆత్మవిశ్వాసాన్ని పొందేందుకు వారితో సుదీర్ఘ సంభాషణలు, పౌరాణిక రాజకీయ ఆచారాలను మారుస్తూ, పార్టీని ఒక సమిష్టిగా మార్చేలా ప్రయత్నించాలి.

ఆంధ్రప్రదేశ్ లో రైతుల, యువత, మహిళల సమస్యలు ఇంకా అతి పెద్దవి. ముఖ్యమంత్రి కావాలనుకునే యువ నాయకుడు ఈ సమస్యలను పక్కన పెట్టకుండా, వారి సమస్యలపై స్పష్టమైన, స్థూల రాజకీయ సంకల్పంతోనే కాకుండా, ప్రాక్టికల్ పరిష్కారాలతో స్పందించాలి. ఉపాధి అవకాశాలు సృష్టించడం, వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం చేర్పించడం, విద్యారంగంలో నూతన మార్గాలు రూపొందించడం వంటివి ఆయన ప్రాధాన్యతగా తీసుకోవాలి.

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, వారి ఆవేదనలను విన్నట్లుగా స్పందించడం ముఖ్యమంత్రి కావాలనుకుంటే తప్పనిసరి. లోకేశ్ ఇప్పటికే తన యువగళం పాదయాత్ర ద్వారా దీని మంచి ప్రారంభం చేసింది. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, గ్రామీణ ప్రాంతా లలో మరింత సన్నిహితంగా ఉండటం, ప్రజల నమ్మకాన్ని మరింత గాఢం చేయాలి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు సైతం బహుళ పార్టీల యుద్ధం. బీజేపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వంటి విభిన్న వ్యూహాలతో తాను ఎదగడం, పార్టీల వ్యూహాలను ముందస్తుగా అంచనా వేయడం లోకేశ్ విజయం కోసం కీలకం. సమర్థక, తెలికపాటి రాజకీయ వ్యూహాలతో పాటు, ప్రజాసేవా కార్యక్రమాలు మరింత మెరుగ్గా అమలు చేయడం ద్వారా విపక్షాలను ఎదుర్కోవాలి.

పార్టీ లోని వృద్ధ నేతలతో సానుభూతి కలిగి సానుకూల సంబంధాలు పెంచుకోవడం, వారి అనుభవాన్ని వినటం ముఖ్యమైంది. వ్యతిరేకంగా కాకుండా, వారిని కూడా పార్టీలో భాగస్వామ్యులుగా భావించి, వారికి గౌరవం ఇవ్వడం ద్వారా లోకేశ్ తన నాయకత్వాన్ని బలపరచవచ్చు.( పజాస్వామ్య రాజకీయాల్లో విమర్శలు సహజం. లోకేశ్ ఎప్పుడూ ప్రజల, మీడియా విమర్శలను వినమ్రతతో స్వీకరించి, అవి నిజమైతే మార్పులు చేయడానికి సిద్ధంగా ఉండాలి. ఇది ఆయన నాయకత్వానికి మరింత బలం చేకూరుస్తుంది.నేతలతో నిండి ఉన్న ఈ రాజకీయ ప్రపంచంలో, కొందరు మాత్రమే ప్రజల హృదయాలను గెలుచుకుంటారు. నారా లోకేశ్ అటువంటి అరుదైన నాయకుల్లో ఒకరు. ఆయనలో కనిపిస్తున్న స్పష్టత, పట్టుదల, నిరంతర శ్రమ, సమకాలీన దృష్టికోణం ఆయన్ను భవిష్యత్తు ముఖ్యమం త్రిగా తీర్చిదిద్దే ఆధార శిలలుగా మారుతున్నాయి.

చంద్రబాబు నాయుడి నుండి వచ్చిన విలువలు, పాలనాపరమైన అనుభవం %-% ఒక పునాది అయితే, తనతరం యువత అవసరాలు, సాంకేతిక విజ్ఞానాన్ని అర్థం చేసుకునే లోకేశ్ దృష్టికోణం - మరో వైపు పునాది. ఈ రెండింటి మేళవింపుతో లోకేశ్ భవిష్యత్తులో అత్యుత్తమ పాలకుడిగా అవతరిస్తారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

## మతోన్మద ఉగ్రవాదులకు సరైన బుద్ధి చెప్పాల్సిందే

- హల్గామ్ ప్రత్యక్ష ఉగ్రవాదులను మట్టు పెట్టాల్సిందే..
- పౌర సమాజం ఉగ్రవాదులకు సహకరించవద్దు...
- ఉగ్రవాద నిర్మూలనకు మారుపేరు గా నిలుస్తున్న ఆపరేషన్ సింధూర్
- మతోన్మాద ఉగ్రవాద మూలాలను పెకిలించాల్సిందే
- ఉగ్రవాదంతో ప్రపంచంలో ఏ దేశం అభివృద్ధి చెందలేదు
- ఆధునిక జీవన విధానంలో మత హింసకు తావు లేదు



దాడిశెట్టి శ్యామ్ కుమార్
9492097974

ఇటీవల జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గామ్ పర్యాటక ప్రాంతానికి విహారయాత్రకు భారత దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన నిరాయుధులైన పర్యకుటలపై ప్రేరేపిత ఉగ్రవాదులు హింసాత్మక దాడి చేసి పైశాచిక ఆనందం పొందినటువంటి ఉగ్రవాదుల హీనమైన నీచ ైన పిరికిపందచర్యగా అభివర్ణించినప్పటికీ ఉగ్రవాదుల దుర్మార్గపు చర్యలకు వ్యతిరేకంగా సగటు భారతీయుడిలో ప్రతీకార జ్వాలాలు ఇంకా చల్లారి పోలేదని ఇందుకు ప్రతిచర్యగా భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ మతోన్మదంతో పిచ్చెక్కిన ప్రతి ఉగ్రవాది గుండెల్లో గర్జిస్తూనే ఉంటుంది పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని భారతదేశం అంత సులువుగా వదిలిపెట్టకుండా ఆపరేషన్ ఆపరేషన్ సింధూర్ పేరిట ఉగ్రవాదులకు ఆశ్రయమిస్తున్న పాకిస్తాన్ దేశం ఊహించనంతగా భారతదేశం తనదైన శైలిలో పాకిస్తాన్ లోని పలు ప్రాంతాలలోని ఉగ్రవాదుల స్థావరాలను మట్టి పెట్టి పాకిస్తాన్ గగనతల రక్షణ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేయడంతో పాటు మెరుపు దాడితో అనేకమంది మతోన్మాద ఉగ్రవాదులను మట్టి పెట్టింది ఆపరేషన్ సింధూర్

అంతేకాదు పాకిస్తాన్లోని పలు కీలక ప్రాంతాల్లో మెరుపు దాడులు చేసి పాకిస్తాన్ ను కోలుకొని దెబ్బతీసి ప్రపంచ దేశాలకు కూడా భారతదేశ భద్రత కొరకు అవసరమైతే ఉగ్రవాదులు ఏ మూలన ఉన్న దాక్కున్న ఏ దేశంలో దాక్కున్న గురిపెట్టి మరీ చంపగలమని సందేశాన్ని భారత ేశం ఆపరేషన్స్ సింధూర్ పేరిట ప్రపంచంలో ఉగ్రవాద కార్యకలాపా లకు పాల్పడుతున్న వారికి ఎదు-రులేని సందేశాన్ని పంపించింది నేటి ఆధునిక జీవన విధానాలు యుద్ధాన్ని కావాలని కోరుకునే ప్రయత్నం చేయవు అభివృద్ధి చెందుతున్న భారతదేశం తప్పని పరిస్థితి అయితేనే యుద్ధాన్ని ఆకాంక్షించదు పాకిస్తాన్ లాంటి ఉగ్రదేశాలు తమ అభివృద్ధిని తాము ఆకాంక్షించుకోకుండా కేవలం జిహాదీ అనే పేరుతో ప్రపంచ దేశాల్లో అల్లకల్లోలం చేస్తున్న ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తుండడం సోచనీయం మతోన్మాద ఉగ్రవాదం ప్రపంచంలో ఏ దేశము ఉపేక్షించ కూడదు మత చాందస్తవాదం అనేది ఏ మతంలో ఉన్న కూకటివేళ్లతో పెకి లించాల్సిందే అప్పుడే ప్రపంచశాంతి మానవ మనుగడకు ఆస్కారం ఉంటుంది ఉగ్రవాదులతో భారతదేశాన్ని అస్థిరపరచాలనుకునే పాకిస్తాన్ లాంటి దేశాలకు ఆపరేషన్ సింధూర్ ఒక గుణపాఠంగా మిగిలిపోతుంది ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా స్థానికంగా ఉండే పౌర సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉగ్రవాదులకు సహకరించొద్దు ఉగ్రవాదులకు ఆశ్రమం ఇచ్చేవారు ప్రపంచ వినాశనాన్ని కోరుకునే వారే అవుతారు అలాంటి వారు ఉగ్రవాదుల కంటే ఎక్కువ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఆపరేషన్ సింధూర్ లో తేటతెల్లమైపోయింది

ఆపరేషన్ సింధూర్ తో భారతదేశం ఉగ్రవాదుల పట్ల కఠిన వైఖరితో ఉంటూనే భారతదేశం పైకి ఉగ్రవాదులను ఉసిగొలిపే ఏ దేశమైనా క్షేత్రస్థాయిలో నిరూపితమైతే వదిలిపెట్టి ఆస్కారమే లేదనే హెచ్చరికలు ఆపరేషన్ సింధూర్‌తో భారతదేశం స్పష్టం చేసింది అంతేకాకుండా పాకి స్తాన్ మీద భారత్ తీసుకున్న యుద్ధ చర్యలు శక్తివంతమైనప్పటికీ భారత దేశ పటిష్టమైన రక్షణ వలయం దౌత్యపరమైన విదేశాంగ విధానం ప్రపంచవ్యాప్తంగా నిరూపితమైన తప్పని పరిస్థితుల్లో వహల్గామ్ ఉగ్రవాద చర్యకు ప్రతి చర్యగా పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడమే కాకుండా సరిహద్దులు దాటి పాకిస్తాన్ దేశంలోని ఉగ్రవాద కార్యకలాపాలకు అడ్డాగా మారిన స్థావరాలతో పాటు అతి ముఖ్యమైనటువంటి పాకిస్తాన్ సైనిక స్థావరాలను నాలుగు రోజుల్లోనే కోలుకోని దెబ్బతీసిన భారతదేశ అత్యంత ఆధునిక రక్షణ వ్యవస్థ ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది ఏది ఏమైనప్పటికీ జమ్ము కాశ్మీర్ ప్రహల్గాం లో జరిగిన ప్రేరేపిత ప్రత్యక్ష ఉగ్రవాద దాడులను ఖండించని పాకిస్తాన్ కు భారతదేశం ఆపరేషన్ సింధూర్ తో గట్టిగా బుద్ధి చెప్పినప్పటికీ పహల్గామ్ ఘటనలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదంతో పహల్గామ్ ఉగ్రవాద దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్న నరహంతకులను సజీవంతో గాని నిర్జీవంతో గాని ప్రపంచం ముందుకు పట్టుకు వస్తుందని ఆపరేషన్ సింధూర్ ఉగ్రవాద వ్యతిరేక చర్యలను పూర్తిగా అణిచివేయడంలో ఘన విజయంతో ముందు కొనసాగుతుందనడంలో సందేహం లేదు

## నట పరిపాలనా సార్వ భౌముడు నందమూరి తారక రాముడు

తెలుగువారు "అన్నగారు" అని అభిమానంతో, ప్రేమతో, ముద్దుగా పిలుచుకునే నందమూరి తారక రామారావు, అటు సినీరంగంలో అటు రాజకీయ రంగంలో మకుట రహిత మహారాజుగా ఖ్యాతిని ఆర్జించారు. తెలుగు, తమిళం, హిందీ భాషలలో కలిపి దాదాపు 400 చిత్రాలలో తన నటనా చాతుర్యాన్ని ప్రదర్శించారు. నటనకే పరిమితం కాక, పలు చిత్రాలను నిర్మించి, మరి ఎన్నింటికో దర్శకత్వం బాధ్యతలు చేపట్టారు. సినీ కళామతల్లి సేవలతో పాటు, ప్రజా సేవ కూడా చేయాలని నిర్ణయించుకొని, రాజకీయ పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది మాసాల్లో నే ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యానికి తెరదించి, హస్తానికి అధికారాన్ని గతం చేసి, తెలుగుదేశం పక్షాన హస్తగతం చేసుకున్నారు. మూడు విడతలు గా ఏడు సంవత్సరాల పాటు అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రిగా పని చేశారు. పట్టుదలకు, క్రమశిక్షణకు మారుపేరుగా తెలుగు భాషకు, తెలుగు జాతికి, దేశవ్యాప్త గుర్తింపు తెచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి, అభిలాంధ్ర అందాల నటుడు నందమూరి తారక రాముడు. నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానంలో, పదమూడేళ్ల రాజకీయ జీవితంలో చిరస్మరణీయునిగా వెలుగొందారు ఆయన. ఎన్టీఆర్, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు"గా ఖ్యాతిగాంచారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, సుయోధనుడు రావణుని వంటి పౌరాణిక పాత్రల తో బాటు వైవిధ్య భరిత సాంఘిక, జానపద చిత్రాలలో విభిన్న పాత్రలను పోషించారు. సాటిలేని మేటిగా "చిత్రసీమ రారాజుగా భాసిల్లిన స్థితప్రజ్ఞులు రామారావు, 33 ఏళ్ల సినీ ప్రస్థానంలో, 13 చారిత్రక, 55 జానపద, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలతో పాటు పలు తెలుగు, తమిళ చలన చిత్రాలలో విభిన్న పాత్రలకు జీవం పోశారు. 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం తొమ్మిది మాసాల కాల వ్యవధి లోనే, అప్పటి వరకు అప్రతిహతంగా కొనసాగిన కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడించి, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా పగ్గాలు చేత బుచ్చుకుని, ఎనిమి దేళ్ళు ముఖ్యమంత్రిగా, ప్రజల హృదయాలలో స్థిర స్థానం పొందారు. 1923 మే 27 న కృష్ణాజిల్లా పామూరు మండలం నిమ్మకూరులో లక్ష్మయ్య, వెంకట రామమ్మ దంపతులకు జన్మించి, తారక రాముని"గా నామాంకితులై, విజయవాడ మున్సిపల్ స్కూల్లో, తర్వాత ఎస్.ఆర్. ఆర్‌కళాశాలలో చదివారు. "కవి సామ్రాట్" విశ్వనాథ సత్య నారాయణ తెలుగు భాష ఉపాధ్యాయునిగా రామారావుకు "ఆడ వేషం" వేసే అవకాశం కల్పిస్తే, మీసాలు తీయకనే నటించి, "మీసాల నాగమ్మ" పిలువ బడ్డారు. విద్యాభ్యాస సమయంలో ఆస్తి హరించుకు పోగా, కొద్ది రోజులు పాల వ్యాపారం, కిరాణా షాపు, ఒక ముద్రణాలయాన్ని నడిపారు. 1942 లో మేనరికంగా బసవ తారకంను వివాహ మాడారు. నాటి ప్రఖ్యాత నటులు "కొంగర జగ్గయ్య, రక్త కన్నీరు నాగభూషణం, కె.వి.ఎస్. ముక్కామల" లాంటి నటులతో "నేషనల్ ఆర్ట్ థియేటర్" నాటక సంస్థను స్థాపించారు. తర్వాత కాలంలో సదరు సంస్థ కొన్ని చిత్రాలు కూడా తీసింది. జయకృష్ణ, సాయికృష్ణ, హరికృష్ణ మోహన కృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ, జయశంకర్ కృష్ణ, కుమారులు కాగా, పురంధరేశ్వరి, భువనేశ్వరి, ఉమా మహేశ్వరి కూతుళు ్ళ కలిగారు. 1947 లో పట్టభద్రులై మద్రాసు సర్వీస్ కమిషన్ పరీక్షలు రాసి 1100 మందికి, ఏడుగురిలో ఎంపికై సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగం పొంది, తన కార్యక్షేత్రం సినీ రంగంగా ఎంచి, ఉద్యోగాన్ని వదిలారు. ప్రముఖ సినీ నిర్మాత బి.ఎ.సుబ్బారావు రామారావును మద్రాసు పిలిపించి, "పల్లెటూరి పిల్ల" చిత్రంలో కథానాయకుడి పాత్రను 116 రూపాయల పారితోషకం అందించారు.



అయితే 1949 లో విడుదలైన "మన దేశం" ఎన్టీఆర్ కెమెరా ముందు నిలిచిన తొలి చిత్రం అయింది. తర్వాత దర్శకుడు యోగానంద్ కలిసి మద్రాసులో చిన్న గదికి మకాం మార్చారు. 1951లో నటించిన, నాటికీ నేటికీ తెలుగు ప్రజల హృదయాలలో నిలిచిన పాతాళభైరవి" చిత్రం. 10 కేంద్రాలలో శత దినోత్సవాలు జరుపుకుంది. 1956 లో 'మాయాబజార్' చిత్రానికి ఎన్టీఆర్ తీసుకున్న 7500 రూపాయల పారితోషికం నాడు అత్యధికం. తర్వాత భూకైలాస్" "వెంకటేశ్వర మహత్యం" భారీ విజయాలు సాధించగా, "శ్రీమద్విరాటపర్వం"లో ఐదు పాత్రలు పోషించి ఔరా అనిపించు కున్నారు. 1952 నుండి ఎన్టీఆర్ పారితోషికం లక్షల్లోకి చేరింది. "లవకుశ", "సీతారామ కళ్యాణం", "దాన వీర శూర కర్ణ", "నర్తనశాల", "విశ్వామిత్ర" లాంటి చిత్ర రాజాలు, ఆయన నటనకు కలికి తురాయిలుగా నిలిచాయి. "న భూతో న భవిష్యతి" అనిపిం చాయి. "అడవి రాముడు" "యమగోల" బాక్సాఫీసు విజయా లు సాధించాయి. చిత్ర సీమలో రారాజుగా ఉన్న ఎన్టీఆర్ "ప్రజా సేవ" వైపు తమ దృష్టిని మరల్చా రు. 1978లో రాష్ట్ర కాంగ్రెస్ లో కుమ్ములాటలు, ఐదేళ్ల లో 4గురు సీఎంలు మారడం, ఢిల్లీలో అధిష్టాన నిర్ణయానుసారం, సీఎంలు ఎన్నుకోబడిన సాంప్రదా యం, కాంగ్రెసు ప్రతిష్టను దిగజార్చడం జరిగింది. ఈ క్రమంలోనే 1982 మార్చి 21న హైదరాబాద్ కు చేరి, మార్చి 29 సాయంత్రం, రాజకీయ పార్టీని స్థాపించ నున్నట్లు ప్రకటించి, "తెలుగు దేశం" అని పేరు ఖాయం చేశారు. తన "చేవ్రోలెట్" కారునే "చైతన్య రథం"గా మార్పించి, దానిపై నలు మూలలా ఆంధ్రదేశ మంతటా పర్యటించి, ప్రచారం చేశారు. ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదంతో, ప్రజల మనోభావాలను ప్రభావితం చేసి "ఢిల్లీలో తాకట్టు పెట్టిన ఆత్మగౌరవ పునరుద్ధరణ" పార్టీ లక్ష్యమని చాటి, ఎన్నికల బరిలో దిగి సర్వం తానే అయి, ప్రజాకర్షణతో, ఉద్వేగ భరితంగా, ఉద్రేక పూరితంగా ప్రసంగాలతో ప్రజా మద్దతు పొందారు. 1983 జనవరి 7న ప్రకటిత శాసన సభ ఫలితాలలో, 199 స్థానాలను సునాయాసంగా గెలుచుకొని, 97 ఏళ్ల కాంగ్రెస్ పాలనకు బ్రేక్ వేయ గలిగారు. టిడిపి వ్యవస్థాపక నేతలలో ఒకరైన నాదెండ్ల భాస్కర్ రావు, 1986 ఆగస్టు 16న, నాటి దేశ ప్రధాని ఇందిర, ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ రాంలాల్ సహకారంతో, ఎన్టీఆర్ ను పదవీచ్యుతుని గావించి, అధికారం హస్తగతం చేసుకోగా, ప్రజాస్వామ్య పునరు ద్ధరణ ఉద్యమ ఫలితంగా, సెప్టెంబర్ 16న తెలుగుదేశం అధినేత ఎన్టీఆర్ తిరిగి ముఖ్య మంత్రి అయినారు.

ఎన్టీఆర్ ఎందరో ప్రస్తుత ప్రజా ప్రతినిధులకు రాజకీయ జీవితా లను ప్రసాదించారు. విడి పోయిన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నారా బాబు నాయుడు, దివంగత ఎన్టీఆర్ మంత్రివర్గంలో పని చేసిన వారే కావడం విశేషం. 1985 జూన్ 1న శాసన మండలి రద్దు, హుస్సేన్ సాగర్ కట్టపై ప్రసిద్ధుల విగ్రహాల ఏర్పాట్లు, సినిమా థియేటర్లకు స్లాబ్ విధానం, 1989 లో మొత్తం మంత్రివర్గాన్ని ఏకపక్షంగా రద్దు పరచి, కొత్త మంత్రి మండలి ఏర్పాటు, నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు లో కీలక పాత్ర, రెండు రూపాయల కిలో బియ్యం పథకం, సంపూర్ణ మద్య నిషేధం, స్త్రీలకు ఆస్తిలో వాటా 1991 నంద్యాలలో గౌరవ సూచకంగా, నాటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుకు పోటీ పెట్టక పోవడం, 1989... 1994 మధ్య ప్రతిపక్ష పార్టీ నేతగా వ్యవహరించడం, 1993లో లక్ష్మీపార్వతిని వివాహ మాడటం, ఆమె సహచర్యం, తారకరాముని రాజకీయ ప్రస్థానంలో, ముఖ్యాతి ముఖ్య అంశాలుగా మిగిలాయి.

ముప్పైమూడేళ్ళ తెర జీవితం లోను, పదమూడేళ్ళ రాజకీయ నాయకుడిగా వెలిగిన చిరస్మరణీ యుడు ఎన్టీఆర్ 1996 జనవరి 18న 73 సంవత్సరాల వయసులో గుండెపోటుతో మరణించారు.

- రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

సూర్య
హైదరాబాద్
బుధవారం
28 మే 2025



# బిజినెస్

## భారీ నష్టాల్లో సూచీలు..

### సెన్సెక్స్ 624 పాయింట్లు, నిఫ్టీ 174 పాయింట్లు చొప్పున నష్టం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో మన సూచీలు తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1300 పాయింట్ల మేర లాభనష్టాల మధ్య చలించింది. ముఖ్యంగా ఆటో, ఐటీ, ఎఫ్ఎంసీజీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దీంతో సూచీల రెండు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. నిఫ్టీ మళ్లీ 24,850 స్థాయికి చేరింది. సెన్సెక్స్ ఉదయం 82,038.20 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,176.45) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే భారీ నష్టాల్లోకి జారుకుంది. కొద్దిసేపటికి లాభాల్లోకి వచ్చిన సూచీ 82,410.52 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మదుపర్లు ఆనందపడే లోపే మళ్లీ నష్టాల్లోకి వెళ్లిన సూచీ.. ఇంట్రాడేలో 81,121 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 624 పాయింట్ల నష్టంతో 81,551.63 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 174.95 పాయింట్ల నష్టంతో 24,826.20 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 27 పైసలు క్షీణించి 85.37గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్ షేర్లు మాత్రమే లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.87 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3294 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




## రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ వృద్ధి 5.2% పైనే

ముంబై -రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (కంపెనీ), దాని డిజిటల్-ఫస్ట్ విధానం, కస్టమర్-కేంద్రీకృత ఉత్పత్తులు మరియు వైవిధ్యభరితమైన పంపిణీ వ్యూహం ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్థిరమైన పనితీరును కనబరిచింది. రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ రిటైల్, కార్పొరేట్ ప్రభుత్వ వ్యాపార విభాగాలలో బలమైన రిస్క్ మేనేజ్మెంట్ పద్ధతులను కొనసాగిస్తూ తన అడుగుజాడలను విస్తరించడం కొనసాగిం చింది.

"2024-25 ఆర్థిక సంవత్సరం డైనమిక్ మరియు సవాలుతో కూడిన మార్కెట్ వాతావరణంలో కూడా క్రమశిక్షణతో కూడిన అమలు, వ్యూహాత్మక పెట్టుబడులు మరియు స్థితిస్థాపక వృద్ధిని గుర్తించింది. అతుకులు లేని కస్టమర్ అనుభవాలను అందించడం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడం మరియు ప్రతిభపై పెట్టుబడి పెట్టడంపై మా నిరంతర దృష్టి మాకు బలమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న సంస్థను నిర్మించడంలో సహాయపడింది. వినూత్నమైన మరియు విశ్వసనీయ బీమా పరిష్కారాల ద్వారా లక్షలాది మంది భారతీయుల ఆకాంక్షలను రక్షించడానికి మా నిబద్ధత లో మేము స్థిరంగా ఉన్నాము." అని అన్నారు.

## ఏపీ లో రోడ్ స్టర్ X డెలివరీలను ప్రారంభించిన ఓలా




విజయవాడ : భారతదేశంలో అతిపెద్ద ప్యూర్-ప్లే ఈవీ కంపెనీ అయిన ఓలా ఎలక్ట్రిక్, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో తమ రోడ్ స్టర్ X పోర్ట్‌ఫోలియో మోటర్‌సైకిళ్ళ డెలివరీలను వెల్లడించింది. దాని ఫ్యూచర్ ప్రచారంలో భాగంగా మొదటి 5,000 మంది కస్టమర్లకు కంపెనీ రూ. 10,000 విలువైన ఆఫర్లను కూడా ప్రకటించింది. వీటిలో విస్తరించిన వారంటీ, మూవ్ ఓఎస్ మరియు ఎసెన్షియల్ కేర్లు ఉచితంగా పొందే అవకాశం కలుగుతుంది.

ఓలా ఎలక్ట్రిక్ ఛైర్మన్ మరియు ఎండి భావిష్ అగర్వాల్ మాట్లాడుతూ, "సూట్లు కేవలం ప్రారంభం మాత్రమే. రోడ్ స్టర్ X అనేది మోటర్‌సైక్లింగ్ విభాగంలోకి మా ప్రవేశాన్ని గుర్తించే ఒక సాహసోపేతమైన ముందడుగు. భవిష్యత్ బైక్లు నడపాలనుకునే తరం కోసం రోడ్ స్టర్ X దేశంలో రూపొందించబడి, ఇంజనీరింగ్ చేయబడింది మరియు నిర్మించబడింది. నేటి నుండి డెలివరీలను ప్రారంభమవుతుండటంతో, రోడ్ స్టర్ X 2 వీర్ కేటగిరీలో ఈవీల యొక్క నిజమైన సామర్థ్యాన్ని వెలికితీస్తుంది, ఈవీ స్వీకరణ మరియు వ్యాప్తిని #EndICEAgeకి వేగవంతం చేస్తుంది" అని అన్నారు.

## థింక్ గ్యాస్ 6 కొత్త డిస్పెన్సింగ్ స్టేషన్ల ప్రారంభం



ప్రముఖసిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సిజిడి) కంపెనీ అయిన థింక్ గ్యాస్, భోపాల్‌లో బాగ్‌గోడలో దానిప్రతిష్ఠాత్మక ఎల్ఎన్జి స్టేషన్ విజయవంతంగా కార్యకలాపాలను నిర్వహిస్తుండటంతో సుదూర హెవీ డ్యూటీ ట్రక్ మొబిలిటీ కోసం 3 (మూడు) కొత్త ఎల్ఎన్ జి ఫిల్లింగ్ హబ్బు/పాయింట్లను వ్యూహాత్మకంగా ప్రారంభించడం ద్వారా తక్కువ-ఉద్గార రవాణా వైపు దేశం యొక్క పరివర్తనను వేగవంతం చేస్తోంది. ఈ మూడు కొత్త ఎల్ఎన్ జి ఇంధన కేంద్రాలు/పాయింట్లు అనంతపురం, నెల్లూరు (ఆంధ్రప్రదేశ్) మరియు వల్లం (తమిళనాడు)లోని కాంచీపురం జిల్లాలో ఉండనున్నాయి. సెప్టెంబర్ 25 నాటికి ఇవి పనిచేయడం ప్రారంభి స్తాయని భావిస్తున్నారు. అదనంగా, డిసెంబర్ 2025 నాటికి మరో 3 ఎల్ఎన్ జి ఇంధన కేంద్రాలు/పాయింట్లు పనిచేయడం ప్రారంభిస్తాయి.

"ఇంధన పరివర్తన యొక్క కొత్త యుగంలోకి భారతదేశం ప్రవేశిస్తోంది. థింక్ గ్యాస్ వద్ద మా ప్రయాణంలో ముందంజలో ఉన్నందుకు మేము గర్విస్తున్నాము" అని థింక్ గ్యాస్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ అభిలేష్ గుప్తా అన్నారు.

## సెబీకి కనోడియా సిమెంట్ డీఆర్ హెచ్ పీ సమర్పణ

సిమెంట్ తయారీ సంస్థ కనోడియా సిమెంట్ లిమిటెడ్ తమ ఇనీషి యల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) సంబంధించి ముసాయిదా ప్రాస్పెక్టస్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. ఈ ఇష్యూ కింద 'ఆఫర్ ఫర్ సేల్' విధానంలో 1,49,13,930 షేర్లను విక్రయించడం ద్వారా నిధులు సమీకరించనుంది. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 10గా ఉంటుంది. కనో డియా సిమెంట్ కు ఉత్తర్ప్రదేశ్, బీహార్లో శాటిలైట్ గ్రైండింగ్ యూనిట్స్ ఉన్నాయి. పోర్ట్ ల్యాండ్ పొజోలానా సిమెంట్, కాంపోజిట్ సిమెంటు మొదలైనవి ఉత్పత్తి చేస్తోంది. క్రిసిల్ నివేదిక ప్రకారం భారత్లో సిమెంట్ కంట్రాక్ట్ తయారీకి సంబంధించి కనోడియా సిమెంట్ అగ్రగామిగా ఉంది. 2024 డిసెంబర్ 31 నాటికి కంపెనీ మొత్తం 3.54 ఎంటీపీఏ స్థాయిలో తయారీ సామర్థ్యంతో ఐదు శాటిలైట్ గ్రైండింగ్ యూనిట్లను నిర్వహిస్తోంది. 2014-2024 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో సిమెంట్ గ్రైండింగ్ కి సంబంధించి పరిశ్రమ సామర్థ్యాలు వార్షిక ప్రాతిపదికన సగటున 7.31 శాతం, పోటీ సంస్థల సామర్థ్యాలు 9.64 శాతం మేర వృద్ధి చెందగా కంపెనీ 22.12 శాతం వృద్ధి సాధించింది. తద్వారా సదరు వ్యవధిలో స్థాపిత సిమెంట్ గ్రైండింగ్ సామర్థ్యం పెంపు విషయంలో భారత్లో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న సిమెంట్ తయారీ సంస్థల్లో ఒకటిగా నిల్చింది. 2022-2024 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో అమ్మకాలపరంగా కూడా అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న కంపెనీల్లో ఒకటిగా నిల్చింది. పరిశ్రమ వార్షిక వృద్ధి సగటున 11.10 శాతం, పోటీ సంస్థల సగటు వృద్ధి 8.80 శాతంగా ఉండగా, కంపెనీ 36.14 శాతం వృద్ధి నమోదు చేసింది. ఈ వ్యవధిలో సంస్థ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 34.83 శాతం వృద్ధి చెందింది. పరిశ్రమ సగటు 13.61 శాతంగా, పోటీ సంస్థల సగటు 12.04 శాతంగా నమోదైంది.

ఆనంద్ రాఠీ అడ్వైజర్స్ లిమిటెడ్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్, వస్తున్న కార్పొరేట్ అడ్వైజర్స్ లిమిటెడ్ సంస్థలు ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా (బీఆర్ఎల్ఎం) వ్యవహరిస్తున్నాయి.

## ఓరియంటల్ ట్రైమెక్స్ లిమిటెడ్ ఆదాయం నాలుగు రెట్లు

ఓరియంటల్ ట్రైమెక్స్ లిమిటెడ్ భారతదేశంలోని ప్రముఖ ప్రాసెసర్ మరియు సహజ రాళ్ల వ్యాపారి, మార్చి 2025తో ముగిసిన నాలుగో తృతీయం మరియు 25 ఏడాది ఆర్థిక ఫలితాలలో ప్రతిబింబించే విధంగా తన వ్యాపార కార్యకలాపాలను విజయవంతంగా మార్చుకుంది. గత త్రైమాసికంలో కంపెనీ 6 కోట్ల రూపాయల నష్టాన్ని నమోదు చేసింది. సంవత్సరం. నాలుగో తృతీయం మరియు 25 ఏడాది లో కార్యకలాపాల ద్వారా ఆదాయం నాలుగు రెట్లు పెరిగి రూ. 16.66 కోట్లకు చేరుకుంది, ఇది నాలుగో తృతీయం మరియు 24 ఏడాదిలో రూ. 3.01 కోట్లతో పోలిస్తే, ఇది సంవత్సరానికి 453% పెరుగుదలను సూచిస్తుంది.

2024-25 ఆర్థిక సంవత్సరంలో, కంపెనీ రూ. 8.53 కోట్ల నికర లాభాన్ని నివేదించింది, 23-24 ఆర్థిక ఏడాదిలో రూ. 6.48 కోట్ల నికర నష్టం వచ్చింది. 24 ఏడాదిలో రూ.3.64 కోట్లతో పోలిస్తే, 25 ఏడాదిలో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 476% పెరిగి రూ.21.02 కోట్లకు చేరుకుంది.

ఒడిశాలోని ఒక్కు మరియు గనుల శాఖ నుండి ఒడిశాలో బ్లాక్ గ్రానైట్ మైనింగ్ కోసం కంపెనీ 30 సంవత్సరాల లీజును పొందింది. ఓరియంటల్ ట్రైమెక్స్ ఈ మైనింగ్ సైట్ నుండి ₹10 కోట్ల నుండి ₹15 కోట్ల వార్షిక రాబడిని అంచనాజేస్తుంది. మే 21, 2025న అధికారికంగా ఇవ్వబడిన లీజు, మల్కన్‌గిరి జిల్లా మోటు తహసీల్ పరిధిలోని పొట్టేరు గ్రామంలో 4.961 హెక్టార్లను కలిగి ఉంది. కార్యకలాపాలు త్వరలో ప్రారంభం కానున్నాయి, మెరుగైన వనరుల యాజమాన్యం, వ్యయ సామర్థ్యం మరియు సమగ్ర విలువ గొలుసు ఏకీకరణ - క్వారీ నుండి పంపిణీ వరకు. ఈ దీర్ఘకాలిక ఆస్తి ఓరియంటల్ ట్రైమెక్స్ యొక్క స్థిరమైన వృద్ధి మరియు లాభాల స్థిరత్వానికి పునాదిని బలపరుస్తుంది, సహజ రాయి మరియు నిర్మాణ సామగ్రి పరిశ్రమలో ప్రముఖ స్థానాన్ని బలోపేతం చేస్తుంది.

## ముత్తూట్ ఫిన్ కార్ప్స్ చీఫ్ ఎకనామిస్ట్ గా డాక్టర్ అపూర్వ జవదేకర్



త్రివేండ్రం/ముంబై : 138 ఏళ్ల వ్యాపార సంస్థ ముత్తూట్ పప్పచన్ గ్రూప్ (ముత్తూట్ బ్లూ అని కూడా పిలుస్తారు) యొక్క ప్రధాన సంస్థ ముత్తూట్ ఫిన్ కార్ప్, డాక్టర్ అపూర్వ జవదేకర్ను చీఫ్ ఎకనామిస్ట్ గా నియమిస్తున్నట్లు ప్రకటించింది. డాక్టర్ జవదేకర్ ఒక విశిష్ట ఆర్థికవేత్త, ఆయన కెరీర్ అత్యున్నత స్థాయి విద్యా, పరిశోధన మరియు విధాన సంస్థలను విస్తరించింది. ఆయన గతంలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్లో ఫైనాన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రమోట్ చేసిన సంస్థ కాఫ్రాల్ లో రీసెర్చ్ డైరెక్టర్గా పనిచేశారు. భారతీయ బ్యాంకింగ్ మరియు అంతర్జాతీయ ఫైనాన్స్పై ఆయన చేసిన పరిశోధన అత్యున్నత అంతర్జాతీయ పత్రికలలో ప్రచురించబడింది. ఆయన ఐఎంఎఫ్, ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్, అమెరికన్ ఫైనాన్స్ అసోసియేషన్ మరియు భారత ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖల వంటి ప్రతిష్ఠాత్మక వేదికలలో ప్రదర్శించబడింది. ఆయన సెబీ ఏర్పాటు చేసిన పరిశోధన సలహా కమిటీ సభ్యుడిగా కూడా పనిచేశారు. చీఫ్ ఎకనామిస్ట్ గా, డాక్టర్ జవదేకర్ ఆర్థిక మరియు మార్కెట్ పరిశోధనలకు నాయకత్వం వహిస్తారు, గృహ బ్యాలెన్స్ షీట్ లు మరియు రంగాల ధోరణులపై అంతర్దృష్టులను అందిస్తారు మరియు గ్రూప్ వ్యాపారంలో డేటా ఆధారిత నిర్ణయం తీసుకోవడానికి మద్దతు ఇస్తారు. ముత్తూట్ ఫిన్కార్ప్ ఆర్థిక చేరిక, సరసమైన క్రెడిట్ మరియు కస్టమర్-కేంద్రీకృత ఆవిష్కరణలను దాని నిబద్ధతను మరింతగా పెంచుతున్నందున అతని నాయకత్వం చాలా ముఖ్యమైనది.

"స్థితిస్థాపకతకు ప్రసిద్ధి చెందిన లెగసీ బ్రాండ్ అయిన ముత్తూట్ ఫిన్కార్ప్ లో చీఫ్ ఎకనామిస్ట్ గా చేరడం నాకు చాలా ఆనందంగా ఉంది. సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడాన్ని నడిపించడానికి మరియు వ్యాపార వృద్ధికి ఇంధనంగా ఉండటానికి డేటా ఆధారిత, కార్యాచరణ చేయగల ఆర్థిక అంతర్దృష్టులను అందించడంపై నా దృష్టి ఉంటుంది. భారతీయ క్రెడిట్ మార్కెట్లను, క్రెడిట్ పర్యావరణ వ్యవస్థలో బంగారం పాత్రను మరియు భారతీయ గృహ బ్యాలెన్స్ షీట్లను బాగా అర్థం చేసుకోవడానికి ముత్తూట్ ఫిన్కార్ప్లో దృఢమైన ఆర్థిక పరిశోధన కార్యక్రమాన్ని నిర్మించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. అలా చేయడంలో మేము నియంత్రణ సంస్థలు మరియు ప్రముఖ విద్యా సంస్థలతో భాగస్వామ్యం చేసుకోవాలని ప్లాన్ చేస్తున్నాము. ముత్తూట్ ఫిన్కార్ప్ బలమైన పునాది మరియు వారసత్వాన్ని నిర్మించడం ద్వారా దాని నిరంతర విజయం మరియు వృద్ధికి తోడ్పడటానికి నేను ఉత్సాహంగా ఉన్నాను, "అని డాక్టర్ అపూర్వ జవదేకర్ అన్నారు.

## ఒలింపియాడ్ అవార్డుల్లో సత్తా చాటిన రంగారెడ్డి విద్యార్థులు




రంగారెడ్డి: 2024-25 సంవత్సరానికి గాను ఎస్ఓఎఫ్ ఒలింపియాడ్ పరీక్షల్లో రంగారెడ్డికి చెందిన ఓ విద్యార్థి టాప్ ర్యాంక్ సాధించాడు. సాధన ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో మూడో తరగతి చదువుతున్న ఇనారాఅహ్మిన్ నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ లో మూడో ర్యాంకు సాధించి కాంస్య పతకం, మెరిట్ సర్టిఫికేట్ సాధించింది.

ఈ సంవత్సరం ఎస్ ఓఎఫ్ ఒలింపియాడ్ లో రంగారెడ్డికి చెందిన 21400 మంది విద్యార్థులతో సహా 70 దేశాలలో సుమారు మిలియన్ల మంది విద్యార్థులు పాల్గొన్నారు. గీతాంజలి దేవ్‌శాల, బాసిల్ వుడ్స్ స్కూల్ సహా రంగారెడ్డికి చెందిన ప్రముఖ పాఠశాలలు పాల్గొన్నాయి. 2024-25 విద్యా సంవత్సరానికి గాను అంతర్జాతీయ ఒలింపియాడ్ విజేతలు, ఉపాధ్యాయులను గుర్తించేందుకు ఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో ఎస్ఓఎఫ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 750 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జేకే మహేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో ఎనిమిది ఒలింపియాడ్ పరీక్షల్లో పాల్గొన్న ఒకటి నుంచి పన్నెండు తరగతుల వరకు టాప్ త్రీ ఎస్ఓఎఫ్ వరల్డ్ వైడ్ ర్యాంక్ విజేతలను గుర్తించారు. 2024-25 విద్యా సంవత్సరంలో, 4000 నగరాల నుండి 96499 పాఠశాలలు ఎనిమిది ఎస్ఓఎఫ్ ఒలింపియాడ్ పరీక్షల్లో పాల్గొన్నాయి, లక్షలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్స్ లో పాల్గొనే విద్యార్థులకు వారి పనితీరు ఆధారంగా అంతర్జాతీయ, రాష్ట్ర, పాఠశాల స్థాయిలో ర్యాంకులు ఇస్తారు. ఇది వారి బలాలు మరియు మెరుగుదల కోసం ప్రాంతాలను గుర్తించడంలో వారికి సహాయపడుతుంది, వారి విద్యా స్థితి గురించి వారికి స్పష్టమైన అవగాహన ఇస్తుంది. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్ కుమార్ శుక్లా, భివాని హర్యానా సీబీఎస్ యూఈన్ డాక్టర్ సతీష్ ఆర్య తదితరులు పాల్గొన్నారు.

## రే-బాన్ మెటా ఏఐ గ్లాసెస్‌ను ప్రారంభించిన జికెబి ఆప్టికల్స్



భారతదేశంలోని ప్రముఖ ప్రీమియం ఐవేర్ రిటైల్ చైన్ జికెబి ఆప్టికల్స్, దేశవ్యాప్తంగా తన %+ఖద్దీ% స్టోర్లలో విప్లవాత్మకమైన రే-బాన్ మెటా ఏఐ గ్లాసెస్ ను ప్రారంభించింది. రే-బాన్ మరియు మెటా సంస్థలు కలిసి రూపొందించిన ఈ ఆధునిక వేరబుల్ టెక్నాలజీ, అధునాతనేఐ -ఆధారిత ఫీచర్లను బిజినెస్ స్టైలతో సమన్వయం పరిచింది. ఈ అద్భుతమైన ఆవిష్కరణ ఇప్పుడు జికెబి ఆప్టికల్స్ లో అందుబాటులో ఉంది.

రే-బాన్ మెటా ఏఐ గ్లాసెస్ వినూత్న హ్యాండ్స్-ఫ్రీ అనుభవాన్ని అందిస్తుంది. వినియోగదారులు ఫోటోలు, వీడియోలను సులభంగా తీయగలరు, సంగీతం వినగలరు, కాల్స్ నిర్వహించగలరు, అలాగే తమ ఐవేర్ ద్వారా నేరుగా మెటా ఏఐ తో సంభాషించవచ్చు. ఈ ఆధునిక ఉత్పత్తిని తన తెలివైన వినియోగదారులకు అందించే భారతదేశం లోని ప్రముఖ రిటైల్ స్టోర్లలో ఆప్టికల్స్ నిలిచింది. ఈ ఆవిష్కరణ సందర్భంగా శ్రీమతి ప్రియాంక గుప్తా, ఆప్టికల్స్ డైరెక్టర్, జికెబి మాట్లాడుతూ , "భారత మార్కెట్లో రే-బాన్ మెటా ఏఐ గ్లాసెస్ను ప్రవేశపెట్టడం మా సంస్థకు గర్వకారణంగా ఉంది. ఈ ఆవిష్కరణ ప్రపంచవ్యాప్తంగా కళ్లజోడు రంగం లో తాజా టెక్నాలజీని అందిస్తూ, ఆధునిక సాంకేతిక దృష్టిని సమన్వయ పరిచిన స్మార్ట్ లివింగ్ భవిష్యత్తు కు కస్టమర్లకు అనుమానమైన ప్రాప్యతను అందించడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది." అన్నారు.

దేశవ్యాప్తంగా ఉన్న జికెబి ఆప్టికల్స్ స్టోర్లలో వినియోగదారులు ఇప్పుడు రే-బాన్ మెటా ఏఐ గ్లాసెస్ను సంబంధించిన ప్రత్యక్ష డెమోను ఎక్స్‌ప్లోర్ చేయడమే కాకుండా, మెటా కలెక్షన్ను కూడా కొనుగోలు చేయవచ్చు. ఈ ఉత్పత్తులు ముంబై, బెంగళూరు, ఎన్ సిఆర్ , కోల్కతా, చెన్నై, చండీగఢ్, జైపూర్, హైదరాబాద్, అహ్మదాబాద్, పూణే తదితర ప్రధాన నగరాల్లోని ఎంపిక చేసిన స్టోర్లలో అందుబాటులో ఉన్నాయి.

## బుద్ధగయలో ఐటిసీ వెల్కమ్ హోటల్ ఏర్పాటు




న్యూఢిల్లీ : ఐటీసీ హోటల్స్ లిమిటెడ్ బీహార్లోని బుద్ధగయలో మెస్సర్స్ కుమార్ ఇన్ఫ్రాటెడ్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్తో కొత్త వెల్కమ్ హోటల్ను సంతకం చేస్తున్నట్లు ప్రకటించింది. 18 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న 'వెల్కమ్ హోటల్ బుద్ధగయ' 98 అతిథి గదులతో పాటు 2,000 మరియు 500 సీటింగ్ సామర్థ్యం గల రెండు ఆడిటోరియం వేదికలను కలిగి ఉంటుంది. అదనంగా, హోటల్ 800 చదరపు మీటర్ల విందు ప్రాంతాన్ని అందిస్తుంది. ఇతర సౌకర్యాలతో పాటు, హోటల్ రోజంతా భోజన వేదిక, స్పెషాలిటీ రెస్టారెంట్, స్విమ్మింగ్ పూల్ మరియు స్పాను కూడా ప్రదర్శిస్తుంది.

"బీహార్లోని 'ఐటిసి హోటల్స్' బోర్డు వెల్కమ్ హోటల్ ఒప్పందంపై సంతకం చేస్తున్నట్లు ప్రకటించడానికి మేము గర్విస్తున్నాము, ఇది సాంస్కృతికంగా గొప్ప గమ్యస్థానాలకు మా చిహ్నమైన ఆతిథ్యాన్ని అందించడానికి ఐటిసిల్ హోటల్స్ నిబద్ధతకు గుర్తుగా ఉంటుంది. పవిత్ర పట్టణం బోధ్‌గయలో ఉన్న ఈ ఆస్తి ప్రయాణికులకు సౌకర్యాన్ని మాత్రమే కాకుండా లీనమయ్యే అనుభవాన్ని కూడా అందిస్తుంది. బోధ్‌గయ యొక్క కాలాతీత ప్రశాంతత, పురాతన మూలాలు మరియు సహజ సౌందర్యంతో, అతిథులు శాంతి మరియు ప్రేరణ యొక్క పరిపూర్ణ సమతుల్యతను కనుగొంటారు" అని ఐటిసి హోటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ చడ్డా అన్నారు. కుమార్ ఇన్ఫ్రాటెడ్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ మనీష్ కుమార్ మాట్లాడుతూ, "ఐటిసి హోటల్స్ బోర్డు వెల్కమ్ హోటల్ కోసం ఐటిసి హోటల్స్ లిమిటెడ్తో ఒప్పందం కుదుర్చుకున్నందుకు మేము సంతోషిస్తున్నాము. బీహార్ ప్రభుత్వ దార్శనికత మరియు మద్దతుతో ఈ కొత్త హోటల్ను అభివృద్ధి చేయడం మాకు గర్వకారణం. ఐటిసి హోటల్స్ బోర్డు వెల్కమ్ హోటల్ బోర్డు పర్యాటక మరియు ఆతిథ్య రంగాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని మేము విశ్వసిస్తున్నామని అన్నారు.

### నంబర్ వన్ జెన్సెట్ తయారీ సంస్థగా

## మహీంద్రా పవరాల్ ను ప్రకటించిన ఫ్రాస్ట్ & సలివాన్




ముంబై: మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్లో భాగమైన మహీంద్రా పవరాల్కు 2025 ఆర్థిక సంవత్సరానికి గాను భారత దేశపు అగ్రగామి డీజిల్ జెన్సెట్ తయారీ సంస్థగా గుర్తింపు దక్కింది. ఫ్రాస్ట్ %& సలివాన్ రూపొందించిన తాజా డీజీ ట్రాకర్ నివేదిక ప్రకారం భారత జెన్సెట్ మార్కెట్లో 23.8 శాతం వాటాతో మహీంద్రా పవరాల్ నంబర్ వన్ స్థానాన్ని దక్కించుకుంది. తద్వారా దీర్ఘకాలంగా ఆ స్థానంలో కొనసాగుతున్న మార్కెట్ లీడర్ను అధిగమించింది. 2025 ఆర్థిక సంవత్సరంలో దేశీయంగా 1,51,634 డీజిల్ జెన్సెట్లు అమ్ముడయ్యాయి. నాలుగు త్రైమాసికాల్లోనూ మహీంద్రా పవరాల్ పటిష్ఠమైన పనితీరును కనపర్చింది. తాజా ఉద్గార నిబంధనలకు అనుగుణంగా రూపొందించిన ఉత్పత్తులు, రిటైల్ సెగ్మెంట్లో విస్తరించడం మొదలైన అంశాలు ఇందుకు దోహదపడ్డాయి. 55 శాతం మార్కెట్ వాటాతో టెలికం రంగంలో కంపెనీ, గత 15 ఏళ్లుగా అగ్రగామిగా కొనసాగుతోంది. "భారత జెన్సెట్ మార్కెట్లో నంబర్ వన్ సంస్థగా గుర్తింపు రావడమనేది నవకల్పనలు, విశ్వసనీయత, అలాగే కస్టమర్ల అవసరాలను తీర్చడంపై మేము నిరంతరం దృష్టి పెట్టడాన్ని సూచిస్తుంది. టెలికం రంగంలో అగ్రగామిగా ఉండటం, రిటైల్లో విస్తరించడం, సిపిసిబి 4o ప్రమాణాల అమలుకు సన్నద్ధత మొదలైన అంశాలు ఈ ప్రస్థానంలో చాలా కీలక పాత్ర పోషించాయి. మాపై నిరంతరం నమ్మకం ఉంచి, మద్దతుగా నిలుస్తున్న మా భాగస్వాములు, కస్టమర్లు, టీమ్లకు ధన్యవాదాలు. భారతదేశ పురోగతికి తోడ్పడే సమర్థవంతమైన పవర్ సొల్యూషన్స్ను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాం" అని మహీంద్రా పవరాల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ సంజయ్ జైన్ తెలిపారు.

### ఆదిత్య బిర్లా సన్ లైఫ్ బ్యాలెన్స్డ్ అడ్వాంటేజ్ ఫండ్

## వెల్త్ క్రియేషన్ అవగాహనపై అధ్యయనం

ముంబై : ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసీ లిమిటెడ్ 1994 సంవత్స రంలో స్థాపించబడింది. ఈ సంస్థకు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ మరియు సన్ లైఫ్ (ఇండియా) ఏఎంసీ ఇన్వెస్ట్మెంట్స్ ఇంక్. వారు ప్రమోటర్లు మరియు ప్రధాన వాటాదారులుగా వ్యవహరిస్తున్నారు. ఉబిఎస్ ఎల్ఎల్పి ఎంసి ఇండియన్ ట్రస్ట్ యాక్ట్ 1882 ప్రకారం నమోదు చేయబడిన ఆదిత్య బిర్లా సన్ లైఫ్ మ్యూచువల్ ఫండ్కు పెట్టుబడి ఇన్వెస్ట్మెంట్ మేనేజర్గా సేవలు అందిస్తోంది. ఇటీవల నిర్వహించిన 'వెల్త్ క్రియేషన్ స్టడీ' ప్రకారం, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ బ్యాలెన్స్డ్ అడ్వాంటేజ్ ఫండ్ ద్వారా నెలవారీగా రూ.10,000 చొప్పున 25 సంవత్సరాల పాటు కొనసాగించిన సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ ద్వారా రూ.1.6 కోట్లకు పైగా విలువను సాధించింది. ఈ కాలంలో ఫండ్ 11.7% కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు ను నమోదు చేసినట్లు ఈ అధ్యయనం సూచించింది. పెరుగుతున్న ఈక్విటీ మార్కెట్ అవకాశాలను, తక్కువ స్థాయిలో ఉన్న అస్థిరతతో అన్వేషించాలనుకునే పెట్టుబడిదారులకు, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ బ్యాలెన్స్డ్ అడ్వాంటేజ్ ఫండ్ 2000 ఏప్రిల్ 25న ప్రారంభించబడింది. దీర్ఘకాలిక వృద్ధి సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఈ ఫండ్ మార్కెట్ మదింపుల ఆధారంగా ఈక్విటీ మరియు స్థిర ఆదాయ పెట్టుబడుల మధ్య తేడాను డైనమిక్గా సమతుల్యం చేస్తుంది. ఈ ఫండ్లోని డైనమిక్ అసెట్ అలోకేషన్ మోడల్ అధిక విలువల వద్ద ఈక్విటీ ఎక్స్పోజర్ను స్వయంచాలకంగా తగ్గించడంతో పాటు, రాబడుల్లో అస్థిరతను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇదే సమయంలో, నిఫ్టీ సూచికకు గణనీయంగా తక్కువగా - కేవలం 66% మాత్రమే అస్థిరతను అనుభవించింది. గత తొమ్మిదేళ్లలో 3 సంవత్సరాల రోలింగ్ కాలాన్ని పరిశీలించినపుడు, ఈ ఫండ్ 86% కన్నా ఎక్కువ సందర్భాల్లో 8% కంటే అధిక రాబడిని అందించిన ఘనత కలిగి ఉంది.

ఫండ్ 25వ వార్షికోత్సవం సందర్భంగా ఎ. బాలసుబ్రమణియన్, ఎండి మరియు సిఈఓ, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసి లిమిటెడ్ మాట్లాడుతూ, "ఆదిత్య బిర్లా సన్ లైఫ్ బ్యాలెన్స్డ్ అడ్వాంటేజ్ ఫండ్ తన 25 ఏళ్ల ప్రయాణాన్ని పూర్తిచేసిన ఈ సమయంలో, ఇది కేవలం ఒక పనితీరు ఆధారిత మైలురాయి మాత్రమే కాదు. ఇది మా పెట్టుబడిదారుల శాశ్వతమైన విశ్వాసానికి, అలాగే మా బృందం యొక్క నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. మార్కెట్ స్థితిగతుల ఆధారంగా ఈక్విటీ మరియు స్థిర ఆదాయ ఎక్స్పోజర్ను డైనమిక్గా సర్దుబాటు చేయడం ద్వారా తక్కువ అస్థిరతతో సహేతుకమైన రాబడులు అందించడమే ఈ ఫండ్ యొక్క లక్ష్యం. అని అన్నారు.

## మారుతి సుజుకి ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ లు

### ప్రారంభించిన ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి



న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్లో రోడ్డు భద్రతను పెంపొందించడానికి ఒక ముఖ్యమైన చర్యగా, మారుతి సుజుకి దాని సిఎస్ఆర్ చొరవ కింద హరిద్వార్ మరియు రిషికేశ్లలో ఏర్పాటు చేసినఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్లనుముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ప్రారంభించారు. మానవ జోక్యం లేకుండా డ్రైవింగ్ లైసెన్స్ మూల్యాంకనాలను నిర్వహించడానికి ఏడిటిటిలు హై-డెఫినిషన్ కెమెరాలు మరియు ఇంటిగ్రేటెడ్ ఐటి వ్యవస్థలతో అమర్చబడి ఉంటాయి. ఈ సాంకేతికత డ్రైవింగ్ లైసెన్స్ కోరుకునేవారికి మరింత సమగ్రమైన, సమర్థవంతమైన మరియు పారదర్శక పరీక్షా ప్రక్రియను నిర్ధారిస్తుంది. ఏడిటిటి లలో మూల్యాంకనం కేంద్ర మోటార్ వాహన నియమాల ప్రకారం జరుగుతుంది. ఈ రెండు కొత్త ఏడిటిటి లు లైట్ మోటార్ వెహికల్ 2-వీలర్ల కోసం డ్రైవింగ్ లైసెన్స్ పరీక్షను అందిస్తాయి. ఈ రెండు ఏడిటిటిల ఆటోమేషన్తో పాటు, మారుతి సుజుకి 2019 నుండి డెహ్రాడూన్లో ఒక ఏడిటిటి ని నిర్వహిస్తోంది. ఈ సౌకర్యం 2019-2020లో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి నుండి ఎక్సలెన్స్ మరియు గుడ్ గవర్నెన్స్ కోసం ప్రశంసలు అందుకుంది. ఈ సౌకర్యాన్ని రాష్ట్రానికి అంకితం చేస్తూ, ఉత్తరాఖండ్ ప్రభుత్వ రవాణా కార్యదర్శి బ్రిజేష్ కుమార్ సంత్ మాట్లాడుతూ, "ఉత్తరాఖండ్లోరోడ్డును సురక్షితంగా మార్చడానికి మేము కట్టుబడి ఉన్నాము మరియు మారుతి సుజుకి ఏడిటిటి లు ఈ దిశలో ఒక ముఖ్యమైన సహాయ కారి. మారుతి సుజుకితో మా అనుబంధం 2009 నుండి ఉంది, ఆ సమయంలో డెహ్రాడూన్లో ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ అండ్ ట్రాఫిక్ రీసెర్చ్ స్థాపించబడింది. ఏడిటిటి లలో సమగ్ర మూల్యాంకనంతో, నైపుణ్యం కలిగిన డ్రైవర్లు మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ పొందేలా మేము నిర్ధారించుకోగలము. మారుతి సుజుకితో మేము పనిచేసే మరొక రాష్ట్ర రహదారి భద్రతా చొరవ చార్ ధామ్ యాత్ర ముందు వాణిజ్య డ్రైవర్ల కు రిఫ్రెషర్ శిక్షణ. యాత్ర మార్గానికి డ్రైవర్లను సిద్ధం చేయడంలో సహాయపడే ఈ శిక్షణ కార్యక్రమాన్ని నడిపించినందుకు కంపెనీని కూడా నేను అభినందిస్తున్నాను." అన్నారు.

# క్లాసులకు హాజరుకాకుంటే వీసాలు రద్దు

## భారతీయ విద్యార్థులకు అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరిక..

వాసింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టినప్పటి నుంచి అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. ముఖ్యంగా, వలసలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ పరిణామాలు భారతీయ విద్యార్థులకు, ఉద్యోగులకు ప్రతిబంధకంగా మారాయి. తాజాగా, ఇండియన్ స్టూడెంట్స్కి షాకిచ్చే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. " క్లాసులకు హాజరు కాకుంటే వీసా రద్దు చేయవచ్చు" అని భారత విద్యార్థులకు అమ్మెరికా రాయబార కార్యాలయం హెచ్చరికలు జారీ చేసింది.

అమెరికాలోని అనేక యూనివర్సిటీలు కూడా తమ విద్యార్థులను హెచ్చరిస్తున్నాయి. ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ వలసలపై కఠిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో, అమెరికా సంస్థలలో చదువుతున్న భారతీయ విద్యార్థులు "తరగతులను హాజరుకాకున్నా, చదువును మానేసినా లేదా సమాచారం లేకుండా తమ అకడమిక్ ప్రోగ్రాంని వదిలివేసినా" భవిష్యత్తులో వీసాలకు అర్హత కోల్పోయే అవకాశం ఉందని అమెరికా ప్రభుత్వం మంగళవారం హెచ్చరించింది.

భారతదేశంలోని అమెరికా రాయబార కార్యాలయం విద్యార్థులు తమ వీసా నిబంధనలను ఎల్లప్పుడూ పాటించాలని మరియు ఏవైనా సమస్యలను నివారించడానికి వారి స్టూడెంట్ స్టేటస్ని కొనసాగించాలని ఎక్స్ లో కోరింది. ట్రంప్ పరిపాలన యూఎస్ అంతటా అంతర్జాతీయ విద్యార్థుల చట్టపరమైన స్థితిని రద్దు చేయకుండా కాలిఫోర్నియా ఫెడరల్ న్యాయమూర్తి తాత్కాలికం నిరోధించిన కొన్ని రోజుల తర్వాత ఈ హెచ్చరికలకు వచ్చాయి



# ఉగ్రవాదం పాక్ యుద్ధ వ్యూహం

- నాడు పటేల్ మాటలు విననందుకే నేడు.. పహల్గాం దాడి
- ఆక్రమిత కశ్మీర్ను తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నది పటేల్ సలహా
- పాక్ జాతీయ జెండాలతో ఉగ్రవాదులకు అంత్యక్రియలు దేనికి సంకేతం
- అశాంతిని సృష్టించాలని ప్రయత్నిస్తే మౌనంగా ఉండబోం
- ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా భావించే వసుధైవ కుటుంబంగా చూస్తాం
- గుజరాత్ పట్టణాభివృద్ధి చరిత్ర 20 సంవత్సరాల వేడుకల్లో ప్రధానమంత్రి

లక్నో : దేశ తొలి కేంద్ర హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ మాటలు విని ఉంటే.. భారత్లో ఉగ్రదాడుల పరంపర ఉండేది కాదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గుజరాత్లోని గాంధీనగర్లో జరిగిన గుజరాత్ పట్టణాభివృద్ధి చరిత్ర 20 సంవత్సరాల వేడుకల్లో ప్రధానమంత్రి ( నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా, 2005 పట్టణాభివృద్ధి సంవత్సరం 2025ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండు రోజుల పర్యటనలో భాగంగా గుజరాత్ కు వెళ్లిన ఆయన.. మంగళవారం పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పాకిస్థాన్ .. ఉగ్రదాడులతో భారత్లో అలజడి సృష్టించాలని చూస్తే మౌనంగా ఉండబోమని హెచ్చరించారు. 'ఉగ్రవాదాన్ని పాక్ ఒక యుద్ధ వ్యూహంగా అనుసరిస్తోంది. దీన్ని భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంటోంది. పాక్లో ఉగ్రవాదుల అంత్యక్రియలకు ప్రభుత్వ అధికారులు హాజరయ్యి, ప్రభుత్వ లాంఛనాలతో జరిపించారు. ఆ దేశ ఆర్మీ కూడా వారికి సెల్యూట్ చేసింది. ఉగ్రవాదం అనేది పరోక్ష యుద్ధం కాదని.. పాకిస్థాన్ యుద్ధ వ్యూహమని ఇది రుజువు చేస్తోంది. దానికి తగినట్లే స్పందిస్తాం. భారత్ ఎవరితోనూ యుద్ధం కోరుకోవట్లేదు. మేము శాంతంగా ఉండటంతో పాటు ఇతరులు అలాగే ఉండాలనుకుంటాం. కానీ, పరోక్ష యుద్ధంతో మా బలాన్ని పరీక్షిస్తే.. సహించేది లేదు' అని మోదీ పేర్కొన్నారు.

**నాడు పటేల్ మాట విని ఉంటే..**

1947 నాటి భారత విభజన గురించి మోదీ సభలో ప్రస్తావించారు. '1947లో భారత్ రెండు ముక్కలైంది. అదేరోజు రాత్రి కశ్మీర్లో తొలిసారి ఉగ్రదాడి జరిగింది. సాయుధ మూకల సాయంతో కశ్మీర్లోని కొంత భాగాన్ని పాక్ ఆక్రమించుకుంది. ఆ రోజున ఉగ్రవాదులను ఏరివేసి, ఆక్రమిత కశ్మీర్ను తిరిగి స్వాధీనం చేసుకోవాలన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ సలహా విని ఉంటే.. భారత్లో ఉగ్రదాడుల పరంపర కనిపించేది కాదు.కానీ అప్పటి ప్రభుత్వ పెద్దలు ఆ మాటవినలేదు. అప్పటి నుంచి పర్యాటకులు, యాత్రికులు, పౌరుల లక్ష్యంగా ఉగ్రదాడులు జరుగుతూనే ఉన్నాయి. పహల్గాంలో జరిగింది కూడా అందుకు ఉదాహరణ' అని మోదీ వెల్లడించారు.

గత 2 రోజులుగా వడోదర, దాహెూద్, భుజ్, అహ్మదాబాద్ మరియు గాంధీనగర్లకు తన పర్యటన సందర్భంగా, ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం మరియు ఎగురుతున్న త్రివర్ణ పతాకాలతో దేశభక్తి ఉత్సాహాన్ని అనుభవిస్తున్నానని అన్నారు. ఇది చూడటానికి ఒక దృశ్యమని, ఈ భావన గుజరాత్లోనే కాదు, భారతదేశంలోని ప్రతి మూల మరియు మూలలో మరియు ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని ఆయన అన్నారు. "భారతదేశం ఉగ్రవాదం అనే ముల్లును తొలగించాలని నిర్ణయించుకుంది మరియు దానిని అత్యంత దృఢ నిశ్చయంతో చేసింది" అని ప్రధానమంత్రి అన్నారు.

గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాద వారసత్వం కొనసాగుతోందని, పహల్గామ్లో జరిగిన ఉగ్రవాద దాడులు దాని మరొక భయంకరమైన రూపమని మోదీ నొక్కి చెప్పారు. దౌత్యపరమైన క్రీడలు ఆడినప్పటికీ, పాకిస్తాన్ పదే పదే యుద్ధంలో భారతదేశ సైనిక బలాన్ని ఎదుర్కొందని ఆయన నొక్కి చెప్పారు. మూడు సందర్భాల్లో, భారత సాయుధ దళాలు పాకిస్తాన్ను నిర్ణయాత్మకంగా ఓడించాయని, పాకిస్తాన్ ప్రత్యక్ష సైనిక పోరాటంలో విజయం సాధించలేవని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ తన పరిమితులను గ్రహించిందని అంగీకరిస్తూ, పొరుగు దేశం పరోక్ష యుద్ధానికి పాల్పడిందని శ్రీ మోదీ పేర్కొన్నారు. శాంతియుత తీర్థయాత్రలు చేస్తున్న వారితో సహా అమాయక మరియు నిరాయుధ పౌరులను లక్ష్యంగా చేసుకుని శిక్షణ పొందిన ఉగ్రవాదులు క్రమబద్ధమైన సైనిక శిక్షణ ద్వారా భారతదేశంలోకి చొరబడ్డారని ఆయన వివరించారు. భారతదేశం యొక్క లోతైన సాంస్కృతిక విలువలను, మొత్తం ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా భావించే వసుధైవ కుటుంబకం యొక్క తత్వాన్ని నొక్కి చెబుతూ, భారతదేశం శతాబ్దాలుగా ఈ సంప్రదాయాన్ని నిలబెట్టుకుందని మరియు దాని పొరుగువారితో శాంతియుత మరియు సామరస్యపూర్వక సంబంధాలను కోరుకుంటుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. భారతదేశం ఎల్లప్పుడూ శాంతి మరియు స్థిరత్వం కోసం వాదించినప్పటికీ, దాని బలానికి పదేపదే సవాళ్లు ఎదురవుతున్నందున దృఢమైన ప్రతిస్పందనలు అవసరమని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. చారిత్రాత్మకంగా, ప్రాక్సీ యుద్ధం అని పిలువబడేది ఇప్పుడు పరిణామం చెందిందని, ముఖ్యంగా మే 6 సంఘటనల తర్వాత అని ఆయన పేర్కొన్నారు. ఇటీవలి పరిణామాలను బట్టి, ప్రాక్సీ యుద్ధంగా ఇటువంటి చర్యలను ప్రస్తావించడం పొరపాటు అవుతుందని ఆయన నొక్కి చెప్పారు. గుర్తించబడిన తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను 22 నిమిషాల్లోనే తొలగించామని, కెమెరా డాక్యుమెంటేషన్ ద్వారా పూర్తి పారదర్శకతతో నిర్ధారించామని, తద్వారా దేశీయంగా ఎటువంటి ఆధారాలు ప్రశ్నించబడవని ఆయన నొక్కి చెప్పారు. ఇటీవలి సంఘటనలు ఇది ఇకపై కేవలం ప్రాక్సీ యుద్ధం కాదని, పాకిస్తాన్ ఉద్దేశపూర్వకంగా మరియు లెక్కించిన సైనిక వ్యూహమని రుజువు చేస్తున్నాయని ప్రధానమంత్రి స్పష్టంగా పేర్కొన్నారు. మే 6న జరిగిన చర్యల తర్వాత, పాకిస్తాన్లో ఉగ్రవాదుల అంత్యక్రియలు పూర్తి గౌరవాలతో నిర్వహించబడ్డాయని, వారి శవపేటికలను జాతీయ జెండాలతో కప్పారని, పాకిస్తాన్ సైన్యం కూడా సెల్యూట్ చేసిందని ఆయన హైలైట్ చేశా రు - ఇవి వివిక్త ఉగ్రవాద కార్యకలాపాలు కాదని, నిర్మాణాత్మక యుద్ధ విధానంలో భాగమని స్పష్టమైన సూచికలు. అటువంటి వ్యూహాలను అమలు చేస్తే, అంతే నిర్ణయాత్మక ప్రతిస్పందన ఇవ్వబడుతుందని ఆయన అన్నారు.



సంక్షోభ సమయాల్లో సహాయం అందిస్తూ, భారతదేశం ఎల్లప్పుడూ పురోగతిని మరియు అందరి సంక్షేమాన్ని అనుసరిస్తుందని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. అయితే, ఈ ప్రయత్నాలు ఉన్నప్పటికీ, దేశ భద్రతను హింసాత్మక ప్రతీకార చర్యలను ఎదుర్కొంటుందని ఆయన వ్యాఖ్యానించారు. యువ తరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, దశాబ్దాలుగా దేశం ఎలా అణగదొక్కబడిందో గుర్తించాలని ఆయన కోరారు. సింధు జల ఒప్పందం గురించి మాట్లాడుతూ, ప్రధానమంత్రి జమ్మూ కాశ్మీర్లో నీటి వనరులకు సంబంధించిన సమస్యలను ఎత్తిచూపారు, నదులపై ఆనకట్టలు నిర్మించినప్పటికీ, సరైన నిర్వహణ మరియు పూడికతీత అరవై సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేయబడిందని ఎత్తి చూపారు. నీటి నియంత్రణ కోసం ఉద్దేశించిన గేట్లు తెరవబడలేదని, ఫలితంగా నిల్వ సామర్థ్యం పూర్తిగా తగ్గిందని - పూర్తి వినియోగం నుండి కేవలం రెండు నుండి మూడు శాతానికి తగ్గిందని ఆయన వ్యాఖ్యానించారు. భారతీయులకు సరైన నీటి సదుపాయం కల్పించాలని ఆయన నొక్కిచెప్పారు మరియు ఇంకా ముఖ్యమైన చర్యలు తీసుకోవలసి ఉన్నప్పటికీ, ప్రారంభ చర్యలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. భారతదేశం ఎటువంటి శత్రుత్వాన్ని కోరుకోదని మరియు శాంతి మరియు శ్రేయస్సును కోరుకుంటుందని నొక్కి చెబుతూ, మోదీ దేశం పురోగతికి మరియు ప్రపంచ శ్రేయస్సుకు దోహదపడటానికి నిబద్ధతను హైలైట్ చేశారు. దృఢ సంకల్పంతో, భారతదేశం తన పౌరుల సంక్షేమానికి అంకితభావంతో ఉందని ఆయన పేర్కొన్నారు. మే 26న శ్రీ మోదీ 2014లో ప్రధానమంత్రిగా తన మొదటి ప్రమాణ స్వీకార వార్షికోత్సవాన్ని గుర్తుచేసుకున్నారని పేర్కొన్నారు. ఆ సమయంలో, భారతదేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉంది. కోవిడ్ -19పై పోరాటం, పొరుగు దేశాలతో ఇబ్బందులు మరియు ప్రకృతి వైపరీత్యాలు వంటి ఎదురొన్న సవాళ్లను ఆయన అంగీకరించారు. ఈ అడ్డంకులు ఉన్నప్పటికీ, భారత దేశం వేగవంతమైన ఆర్థిక వృద్ధిని ఆయన హైలైట్ చేశారు.

**త్రివర్ణ పతకాలతో స్వాగతం**

అంతకుముందు ప్రధాని నరేంద్రమోదీ గాంధీనగర్లో భారీ రోడ్షో నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావటంతో ప్రధానిని అభినందించేందుకు ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. రాజ్భవన్ నుంచి ప్రారంభమైన రోడ్షో మహాత్మామందిర్ వరకు సాగింది. రోడ్డు పొడవునా వేలాదిగా బారులుతీరిన ప్రజలు త్రివర్ణ పతకాలతో ప్రధానికి స్వాగతం పలికారు. రెండ్రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా గాంధీనగర్లో చేపట్టిన రోడ్షో నాల్గోది. నిన్న వడోదర, భుజ్, అహ్మదాబాద్లో ప్రధాని రోడ్షో నిర్వహించారు. గతనెల 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ సక్సెస్ తర్వాత తొలిసారి సొంతరాష్ట్రానికి వెళ్లిన ప్రధాని మోదీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



హైకోర్టుల న్యాయమూర్తుల బదిలీకి

# సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు

## మే 26న జరిగిన సమావేశంలో నిర్ణయం

## 11 హైకోర్టులకు చెందిన 21 మంది జడ్జీల బదిలీలకు సిఫారసు



ఢిల్లీ : సుప్రీం కోర్టు కొలీజియం హైకోర్టుల న్యాయమూర్తుల బదిలీకి సిఫారసు చేసింది. మే 26న జరిగిన సమావేశంలో కొలీజియం ఈ నిర్ణయం తీసుకుంది. 11 హైకోర్టులకు చెందిన 21 మంది జడ్జీల బదిలీలకు సిఫారసు చేసింది. న్యాయమూర్తి సుజోయ్ పాల్ తెలంగాణ నుంచి కలకత్తా కు బదిలీ, న్యాయమూర్తి వి. కామేశ్వర్ రావు కర్ణాటక నుంచి ఢిల్లీ కి, న్యాయమూర్తి లనుసుంకుమ్ జమీర్ గౌహతి నుంచి కలకత్తా కు, న్యాయమూర్తి మనాష్ రంజన్ పాఠక్ గౌహతి నుంచి ఒరిస్సా కు, న్యాయమూర్తి నితిన్ వాసుదేవ్ సంబ్రే బాంబే నుంచి ఢిల్లీ కి, న్యాయమూర్తి అశ్విని కుమార్ మిశ్రా అలహాబాదు నుంచి పంజాబ్ %d% హర్యానా కు, న్యాయమూర్తి సుమన్ శ్యామ్ గౌహతి నుంచి బాంబే కు బదిలీ.

న్యాయమూర్తి సంజీవ్ ప్రకాశ్ శర్మ పంజాబ్ %d% హర్యానా నుంచి రాజస్థాన్ కు బదిలీ, న్యాయమూర్తి వివేక్ చౌధరీ అలహాబాదు నుంచి ఢిల్లీ కి బదిలీ, న్యాయమూర్తి దినేశ్ కుమార్ సింగ్ కేరళ నుంచి కర్ణాటక కు, న్యాయమూర్తి వివేక్ కుమార్ సింగ్ చెన్నై నుంచి మధ్యప్రదేశ్ కు బదిలీ, న్యాయమూర్తి బట్టు దేవానంద్ చెన్నై నుంచి ఆంధ్రప్రదేశ్ కు బదిలీ, న్యాయమూర్తి ఓం ప్రకాశ్ శుక్లా అలహాబాదు నుంచి ఢిల్లీ కి బదిలీ న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖర్ రాజస్థాన్ నుంచి బాంబే కు బదిలీ, న్యాయమూర్తి సుధీర్ సింగ్ పంజాబ్ %d% హర్యానా నుంచి పట్నా కు బదిలీ..

న్యాయమూర్తి అనిల్ క్షేత్రాపాల్ పంజాబ్ %d% హర్యానా నుంచి ఢిల్లీ కి బదిలీ న్యాయమూర్తి అరుణ్ కుమార్ మోంగా రాజస్థాన్ నుంచి ఢిల్లీ కి, న్యాయమూర్తి జయంత్ బెనర్జీ అలహాబాదు నుంచి కర్ణాటక కు బదిలీ, న్యాయమూర్తి సి. సుమలత కర్ణాటక నుంచి తెలంగాణ కు బదిలీ, న్యాయమూర్తి లలిత కన్నెగంటి కర్ణాటక నుంచి తెలంగాణ కు బదిలీ, న్యాయమూర్తి అన్నిరెడ్డి అభిషేక్ రెడ్డి పట్నా నుంచి తెలంగాణ కు బదిలీ చెయ్యాలని కొలీజియం సూచించింది.

# ఐదోతరం యుద్ధ విమానం- ఏఎంసిఏ

## తయారీకి రక్షణ శాఖ గ్రీన్ సిగ్నల్



న్యూఢిల్లీ : శత్రు దేశాల నుంచి ముప్పు పొంచి ఉన్న వేళ భారత వాయుసేనను ఆధునికీకరించే దిశగా కేంద్రం వేగంగా అడుగులు వేస్తోంది. తాజాగా దేశీయంగా అధునాతన ఐదో తరం యుద్ధ విమాన అభివృద్ధికి రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ పచ్చజెండా ఊపారు. స్టెల్త్ టెక్నాలజీతో శత్రుదేశాల్లోకి లోతుగా చొచ్చుకుపోయే సామర్థ్యం ఈ ఫైటర్జెట్ కలిగి ఉంటుంది.ఐభారత వాయుసేన కోసం అభివృద్ధి చేయనున్న అడ్వాన్స్ మీడియం కాంబాట్ ఎయిర్క్రాఫ్ట్ ప్రాజెక్టు అమలు నమూనాకు రాజ్నాథ్ ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా భారత వాయుసేన సామర్థ్యాన్ని బలోపేతం చేయడం సహా దేశీయ రక్షణ పరిశ్రమను దృఢంగా నిలబెట్టే ప్రయత్నం జరుగుతోంది. పరిశ్రమల భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ చేపట్టనుంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేలా ఎగ్జిక్యూషన్ మోడల్ రూపొందించారు. విడ్డ స్వతంత్రంగా లేదా జాయింట్ వెంచర్గా లేదా కన్సోర్టియంగా వేసే అవకాశముంటుంది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా ఈ ప్రాజెక్టు కీలకమైన మైలురాయిగా నిలవనుంది. అడ్వాన్స్ మీడియం కాంబాట్ ఎయిర్క్రాఫ్ట్ ఐదో తరానికి చెందిన యుద్ధ విమానం. ఈ ప్రాజెక్టు ప్రారంభ అభివృద్ధి వ్యయం దాదాపు రూ.15 వేల కోట్లుగా అంచనా వేశారు. ఈ యుద్ధ విమానం స్టెల్త్ టెక్నాలజీతో శత్రుదేశాల్లోకి లోతుగా చొచ్చుకుపోయే సామర్థ్యం కలిగి ఉంటుంది. గత సంవత్సరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ ప్రాజెక్టుకు సూత్ర ప్రాయంగా ఆమోదం తెలిపింది. భారత వాయుసేన దీర్ఘకాల అవసరాల్లో భాగంగా ఈ ఏఎంసిఏ ప్రాజెక్టును చేపట్టారు.దేశీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఐదో తరం యుద్ధ విమానం అడ్వాన్స్ మీడియం కాంబాట్ ఎయిర్క్రాఫ్ట్ నమూనాను తొలిసారిగా 'ఏరో ఇండియా-2025' కార్యక్రమంలో భారత్ ప్రపంచానికి చూపించింది. కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత ఎలక్ట్రానిక్ పైలట్, నెట్ ఆధారిత ఆయుధ వ్యవస్థ వంటి ప్రత్యేకతలు ఈ విమానం సొంతం. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సమర్థంగా సత్తా చాటుతుంది. 25 టన్నుల బరువు ఉండే ఈ లోహ విహంగాన్ని మానవ సహితంగా, మానవ రహితంగా పనిచేసేలా రూపొందించనున్నారు. ఏడీఏ దీని డిజైన్ను రూపొందించింది. హైదరాబాద్కు చెందిన వేమ్ టెక్నాలజీస్ లిమిటెడ్ సంస్థ ఫ్యాబ్రికేషన్ పనులు చేసింది.

మరోసారి అమెరికాలో విజృంభిస్తున్న

# కరోనా మహమ్మారి

## . 7 రోజుల్లో 350 మరణాలు!



వాసింగ్టన్: కొవిడ్-19 మళ్లీ దేశవ్యాప్తంగా మళ్లీ పంజా విసురుతోంది. రోజు రోజుకు కరోనా కేసులు ... [see below]

వాసింగ్టన్: కొవిడ్-19 మళ్లీ దేశవ్యాప్తంగా మోగిస్తోంది. దేశవ్యాప్తంగా పలుచోట్ల కరోనా కేసులు నమోదవుతున్నాయి. కేరళలో 430కి పెరిగిన యాక్టివ్ కేసులు. మహారాష్ట్రలో 209, ఢిల్లీలో 104, గుజరాత్లో 83.. తమిళనాడులో 69, కర్ణాటకలో 47, ఉత్తరప్రదేశ్లో 15, పశ్చిమ బెంగాల్లో 11 యాక్టివ్ కేసులు ఉన్నట్లు కేంద్ర వైద్యారోగ్య శాఖ తెలిపింది. ఇటు తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో కరోనా కేసులు నమోదు అవుతుండగా.. నోయిడాలో 9 కరోనా కేసులు రికార్డ్ అయ్యాయి. గణాంకాలే కాదు, కరోనా మరణాలు కూడా మరోసారి భయాన్ని పెంచాయి. ఇప్పటివరకు 7 మంది మహమ్మారి బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. అయితే వారి మరణానికి కారణం కరోనా లేదా మరేదైనా వ్యాధి కాదా అనేది స్పష్టంగా లేదు.

దేశంలో కరోనా కేసులు పెరుగుతుండడంతో అన్ని రాష్ట్రాలను కేంద్రం అలర్ట్ చేసింది. ముందు జాగ్రత్తగా ఆస్పత్రులు సిద్ధం చేయాలని ఆదేశించింది. అయితే.. ఆయా రాష్ట్రాల్లోని కరోనా బాధితులకు స్వల్ప లక్షణాలు మాత్రమే ఉన్నాయని కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. బాధితుల్లో ఎక్కువమంది ఇంట్లోనే చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపింది. భయపడాల్సిన అవసరం లేదని సూచించింది. అదేవిధంగా, ప్రపంచంలోనే పరిస్థితి మరింత దిగజారుతున్నట్లు కనిపిస్తోంది, ఇక్కడ కేవలం ఒక వారంలోనే 50 వేలకు పైగా కొత్త కరోనా కేసులు నమోదయ్యాయి.

మరోవైపు, అమెరికాలో కరోనా ఇప్పటికీ ప్రాణాలను బలిగొంటోంది. గత వారం 350 మంది అమెరికన్లు కోవిడ్-19 కారణంగా మరణించారని సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (%జు%) తెలిపింది. ఈ సంఖ్య మునుపటి కంటే తక్కువగా ఉంది. కానీ అంటోరాల కొనసాగుతుంది. %జీ%.1.8.1 అనే కొత్త సబ్-వేరియంట్ అమెరికా, సింగపూర్, హాంకాంగ్లతో సహా ఆసియాలో విస్తరిస్తోంది. శాస్త్రవేత్తల ప్రకారం, ఈ వైవిధ్యమైన వైరస్ వేగంగా వ్యాపిస్తుంది. అయినప్పటికీ దాని తీవ్రత గురించి పరిశోధనలు ఇంకా కొనసాగుతున్నాయి.

అమెరికాలో కేవలం 23% పెద్దలు మాత్రమే బూస్టర్ డోస్ వ్యాక్సిన్ తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. పిల్లలలో ఈ సంఖ్య ఇంకా తక్కువగా ఉంది. కేవలం 13% మాత్రమే. టీకాలు వేయకపోవడం, కాలక్రమేణా రోగనిరోధక శక్తి బలహీనపడటం రెండూ ఈ పెరుగుదలకు కారణమవుతున్నాయని నిపుణులు అంటున్నారు. వృద్ధులు, ఇప్పటికే అనారోగ్యంతో ఉన్నవారిపై ఈ వైరస్ ఎక్కువ ప్రభావం చూపుతోంది. అందువల్ల, 65 ఏళ్ళు పైబడిన వారు ప్రతి ఆరు నెలలకు రెండు డోసుల వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు.

మరో ప్రధాన కారణం ఏమిటంటే, పరిస్థితి మరింత దిగజారే వరకు ప్రజలు చికిత్స తీసుకోకపోవడమే అంటున్నారు నిపుణులు. మొల్నుపిరవిర్ (మెర్క్), పాక్స్లోవిడ్ (ఫైజర్) వంటి యాంటీవైరల్ మాత్రలు %ఖా%లో అందుబాటులో ఉన్నాయి, వీటిని లక్షణాలు ప్రారంభమైన ఐదు రోజుల్లోపు తీసుకోవచ్చు. కానీ చాలా మంది వాటిని సరైన సమయంలో ఉపయోగించరు. సకాలంలో పరీక్షలు, మందులతో తీవ్రమైన ఇన్ఫెక్షన్లను నివారించవచ్చని వైద్యులు అంటున్నారు.

# అమృత్ సర్లో పేలుడు

## ఉగ్రవాది హతం..



అమృత్ సర్ : అమృత్సర్లో పేలుడు సంభవించింది. మజితా రోడ్డు సమీపంలో కొన్ని పేలుడు పదార్థాలను ఓ వ్యక్తి తిరిగి వెలికి తీస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ పేలుడులో ఆ వ్యక్తి మృతిచెందాడు. చనిపోయిన వ్యక్తిని ఉగ్రవాద సంస్థకు చెందినవాడిగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆ వ్యక్తి కొన్ని పేలుడు పదార్థాలను తిరిగి వెలికి తీస్తుండగా పేలుడు సంభవించిందని పోలీసులు పేర్కొన్నారు. ఆ వ్యక్తి ఏదైనా ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉండొచ్చని పోలీసులు చెబుతున్నారు. పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకునేందుకు ఆ వ్యక్తి ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. ఉగ్రవాదానికి సంబంధించిన వ్యక్తి అమృత్సర్ ఏరియాలో బాంబు పెట్టేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

పేలుడు పదార్థాల నమూనాలను సేకరించడానికి ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ బృందం సంఘటనా స్థలానికి చేరుకుందని పోలీసులు చెప్పారు. స్థానికులు భారీ పేలుడు శబ్దం రావడంతో భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

రిజర్వేషన్లకు

# బీజేపీ, ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం

## బడుగు, బలహీన వర్గాలను విద్య, నాయకత్వానికి దూరం

## బీజేపీ సర్కార్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు



న్యూఢిల్లీ : ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన అర్హులైన అభ్యర్థులను విద్య, రాజకీయాల నుంచి దూరంగా ఉంచడానికే ఉద్దేశపూర్వకంగా అనర్హులుగా (నాట్ ఫౌండ్ సూటబుల్) ప్రకటిస్తున్నారని బీజేపీ సర్కార్పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అర్హత కలిగిన అభ్యర్థులను అనర్హులు అని తిరస్కరించే పద్ధతి మనువాదం తాలూకు కొత్త రూపమని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్లో ట్వీట్ పోస్ట్ చేశారు.

"నాట్ ఫౌండ్ సూటబుల్ అనేది ఇప్పుడు మనువాదం కొత్త రూపం. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు అర్హులైన అభ్యర్థులను ఉద్దేశపూర్వకంగా అనర్హులుగా ప్రకటిస్తున్నారు. తద్వారా వారిని విద్య, రాజకీయాల నుంచి దూరం చేస్తున్నారు. సమానత్వానికి సాధనంగా అంబేద్కర్ తీసుకొచ్చిన విద్య అనే ఆయుధాన్ని మోదీ ప్రభుత్వం బలహీనపరుస్తోంది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ రిజర్వ్ పోస్టుల్లో 60 శాతానికి పైగా, అసోసియేట్ ప్రొఫెసర్ రిజర్వ్ పోస్టులలో 30 శాతానికి పైగా ఖాళీలు ఉన్నాయి. వాటిని ఖాళీగా ఉంచారు. ఇక్కడే కాదు. ప్రతిచోటా అదే కుట్ర జరుగుతోంది. ఐఐటీలు, కేంద్ర విశ్వవిద్యాలయాల్లోనూ ఇదే పరిస్థితి. ఎన్ఎఫ్ఎస్ పేరుతో కేంద్రం రాజ్యాంగంపై దాడి చేస్తోంది. సామాజిక న్యాయానికి ద్రోహం చేస్తోంది. " అని రాహుల్ గాంధీ అన్నారు. రిజర్వేషన్లపై పోరాడడం అనేది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల హక్కు అని రాహుల్ పేర్కొన్నారు. "నేను డీయూఎస్ యూ విద్యార్థులతో మాట్లాడాను. ఇప్పుడు మనమందరం కలిసి బీజేపీ, ఆర్ఎస్ఎస్ రిజర్వేషన్ వ్యతిరేక చర్యలకు రాజ్యాంగ శక్తితో సమాధానం ఇద్దాం. హిందూత్వ ప్రాజెక్ట్ పునాదులు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల చరిత్రను తుడిచివేయడమే. 90 శాతం చరిత్ర మన పుస్తకాలలో ఎందుకు లేదు? మన బుక్స్ లో 10 శాతం చరిత్ర మాత్రమే ఎందుకు ఉంది?. ఉదాహరణకు మన హిస్టరీ బుక్స్ లో 3,000ఏళ్లుగా దళితులను అంటరానివారిగా చూశారని, వారిని గౌరవించలేదని, మన సమాజంలో వారికి స్థానం ఇవ్వలేదని ఎందుకు లేదు?," అని రాహుల్ ప్రశ్నించారు.

సూర్య
హైదరాబాద్
బుధవారం
28 మే 2025


## కాలిఫోర్నియాలో బే ఏరియాలో తారక రాముని 102వ జయంతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమెరికాలోని బే ఏరియా లో వెండితెర ఇలవేల్పు, నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు శ్రీ నందమూరి తారక రామారావు గారి 102వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు సంబరాలు ఎన్నారై టీడీపీ కోఆర్డినేటర్ జయరాం కోమటి పర్యవేక్షణలో టీడీపీ నాయకులు వెంకట్ కోగంటి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి. మిల్పిటాస్ నగరంలోని స్టార్ లైట్ పార్క్ ఇందుకు వేదిక అయ్యింది. తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికల్లో ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చిన తరువాత మొదటిసారి జరుగుతున్న మహానాడు కార్యక్రమం కావడంతో 150 మందికి పైగా అభిమానులు, మహిళలు, చిన్నారులు ఉప్పొంగిన ఉత్సాహంతో పాల్గొన్నారు.ఎన్నారై టీడీపీ కోఆర్డినేటర్ జయరాం కోమటి హాజరైన తెలుగుదేశం అభిమానులని ఉద్దేశించి ఆడియో కాల్ ద్వారా మాట్లాడుతూ.. తెలుగు నేల కోసం, తెలుగు వారి కోసం ప్రత్యేకించి స్ఫూర్తిదాయకులైన నందమూరి తారకరామారావు గారు చిరస్మరణీయుడు అని పేర్కొన్నారు. 40 అమెరికా నగరాల్లో సంవత్సరం పాటు తారక రామారావు గారి శత జయంతి ఉత్సవాలు జరిపామని.. ఇప్పుడు 102వ జయంతి మాత్రమే కాకుండా ఆ మహనీయుని సినీ రంగ ప్రవేశం జరిగి 75 సంవత్సరాలు అయిన సందర్భం కూడా కావడం హర్షణీయమని, ఈ కార్యక్రమానికి హాజరైన వారందరికీ శుభాభినందనలు తెలిపారు. ప్రముఖ దర్శకులు, సినీ నటులు కాశీవిశ్వనాథ్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సినీ రంగానికి, తెలుగుజాతికి ఎనలేని సేవలు అందించిన పుణ్య పురుషులని, ఆయన 102వ జయంతి వేడుకలలో పాలు పంచుకునే అవకాశం దొరకడం తన అదృష్టం అన్నారు. భవిష్యత్తులో రాష్ట్రం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు. కోగంటి వెంకట్ మాట్లాడుతూ.. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని దశదిశలా చాటిన రామారావు గారి జయంతి కార్యక్రమాలు జరిపే అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు.

# తెలుగుదేశంలో కార్యకర్తే అధినేత

**• పార్టీకి ప్రాణం, ఆయుధం కూడా కార్యకర్తలే • కార్యకర్తల త్యాగాలు వృథా కానివ్వం, అండగా ఉంటాం • అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, సుపరిపాలనకు టీడీపీనే ట్రెండ్ సెట్టర్ • స్టేట్ ఫస్ట్ మన సంకల్పం- పాజిటివ్ పాలిటిక్స్ మన విధానం • బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించిన ఏకైక పార్టీ టీడీపీనే • 45 రోజుల్లోనే కోటి సభ్యత్వాలు నమోదు చేసి రికార్డ్ సృష్టించాం • 1982 నుంచి నిన్నటి విధ్వంస పాలన వరకు మనది రాజీలేని పోరాటం • కడప మహానాడు తొలిరోజు ప్రసంగంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు • వచ్చే ఎన్నికల్లో కడపలో 10కి 10 అసెంబ్లీ స్థానాలు గెలుద్దామని పిలుపు**



కడప,మే 27: కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలు సిసలైన అధినేతలని, పార్టీకి ప్రాణం-ఆయుధం కూడా కార్యకర్తలేనని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విధ్వంస పాలకులను ఎదురొడ్డి పోరాడిన కార్యకర్తల త్యాగాలు వృథాగా కానివ్వమని, వారికి అండగా ఉండి సంక్షేమం అందిస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, సుపరిపాలనకు టీడీపీనే ట్రెండ్ సెట్టర్ అని, రాష్ట్రం ఫస్ట్ మన సంకల్పమని, పాజిటివ్ పాలిటిక్స్ మన విధానమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఒక ప్రాంతీయ పార్టీగా 45 రోజుల్లోనే కోటి సభ్యత్వాలు నమోదు చేసి రికార్డు సృష్టించిన ఏకైక పార్టీ తెలుగుదేశమని అన్నారు. 1982లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం మొదలు... నిన్నటి విధ్వంస పాలన వరకూ రాజీలేని పోరాటంచేశామన్నారు. మంగళవారం కడపలో జరిగిన మహానాడు తొలిరోజు సమావేశంలో ప్రారంభోపన్యాసాన్ని జై తెలుగుదేశం, జోహార్ ఎన్టీఆర్ నినాదాలతోముఖ్యమంత్రి చంద్రబాబు మొదలుపెట్టారు. అంతకుముందు, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి, జ్యోతిని వెలిగించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ క్యాడర్‌ను ఉద్దేశించి ఉద్వేగంగా ప్రసంగించారు.

**ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుంది**

ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడు అంటే అదే జోరు. అదే హోరు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే నా మనసు ఉప్పొంగుతోంది. నాకు ప్రాణసమానమైన తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులందరికీ స్వాగతం. దేశంలో అనేక రాజకీయ పార్టీలున్నాయి. మహానాడులా వేలాదిమంది ప్రతినిధులతో మంచిచెడులు, విధానాలు, ఆలోచనలు చర్చించుకునే ఏకైక పార్టీ మాత్రం తెలుగుదేశమే. రాయలసీమలో మహానాడు అంటే తిరుపతిగా ఉండేది. తొలిసారి దేవుని కడపలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలి మహానాడు కడపలో ఏర్పాటు చేశాం. కడప గడ్డపై ఈ మహానాడు చూస్తుంటే ఎన్నికలు అయ్యి ఏడాదైనా కార్యకర్తల్లో ఆ కసి, ఉత్సాహం, ఉద్వేగం ఏమాత్రం తగ్గలేదు. ఉమ్మడి కడపలో 10 కి ఏడుస్థానాలు గెలిచి సత్తాచాటాం. ఈసారి మరింత కష్టపడితే 10కి 10 మనవే.ఇప్పటి వరకూ మనం 34 మహానాడులు జరుపుకున్నాం. ఈ మహానాడు సువర్ణాక్షరాలతో చరిత్ర సృష్టించబోతోంది. ఏపీ ఆర్థిక పరిస్థితికి దశ దిశ నిర్దేశిస్తుంది. గతంలో మహానాడు అంటే ఎండలు మండేవి. ఈసారి చల్లటి వాతావరణంలో మహానాడు జరుగుతోంది.

**కార్యకర్తల పోరాట ఫలితమే ఈ అద్భుత విజయం**

2024 ఎన్నికల్లో పార్టీ సాధించిన విజయం అసామాన్యం. 93 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో చరిత్ర సృష్టించామంటే అందుకు పసుపు సైనికుల పోరాటం, త్యాగాలే కారణం. జనసేన, బీజేపీతో కలిసి పోటీ చేయడం ఈ మహా విజయానికి దోహదం చేసింది. ఏమీ ఆశించకుండా దశాబ్దాలుగా గ్రామాల్లో జెండా మోస్తున్న కార్యకర్తల వల్లే ఇక్కడ ఉన్నాం. దీన్ని ప్రతి నేత కూడా గుర్తుంచుకోవాలి. 43 ఏళ్ల ప్రస్థానంలో దేశంలో ఏ పార్టీ ఎదుర్కోని సంక్షోభాలు ఎదుర్కొన్నాం. పార్టీ పని అయిపోయిందని మాట్లాడినవారి పనే అయిపోయింది కానీ టీడీపీ జెండా రెపరెపలాడుతూనే ఉంది.

నాటి ఎన్టీఆర్ చైతన్య రథం, నేను చేసిన వస్తున్నా మీకోసం పాదయాత్ర, లోకేష్ యువగళం వరకూ కార్యకర్తల్లో అదే స్ఫూర్తి.

**గొంతు కోసినా జై తెలుగు దేశం అన్నారు**

పాలన అంటే హత్యా రాజకీయాలు, కక్ష సాధింపులు, వేధింపులు, తప్పుడు కేసులుగా గత పాలకులు మార్చారు. విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. దీన్ని ప్రశ్నించిన టీడీపీ నేతలు, కార్యకర్తలను వెంటాడి వేటాడి ప్రాణాలు తీశారు. అక్రమ కేసులు పెట్టి వేధించారు. కానీ ఒక్క కార్యకర్త కూడా ఎత్తిన జెండా దించలేదు. ప్రశ్నించినవారి గొంతునొక్కేందుకు గొంతులు కోశారు. మన పసుపు సింహం చంద్రయ్య గొంతు కోస్తున్నా జై తెలుగుదేశం అని ప్రాణాలు వదిలాడు. ఎందరో కార్యకర్తలు ప్రాణత్యాగాలు చేశారు. వారి స్ఫూర్తి టీడీపీలో శాశ్వతంగా ఉంటుంది. ఎత్తిన జెండా దించని కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి అధికారంలోకి వచ్చింది. మీ త్యాగాలకు మహానాడు వేదికగా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. మీ త్యాగాలు వృథా కానివ్వం. కార్యకర్తల కష్టాలను గుర్తిస్తాం. సంక్షేమం అందిస్తాం. వర్షాలు వస్తున్నా మహానాడు జయప్రదం చేయాలని వచ్చిన కార్యకర్తలను చూస్తుంటే ఆనందంగా ఉంది.

**పాలనలో టీడీపీ ట్రెండ్ సెట్టర్**



దేశంలో అనేక పార్టీలు ఉన్నాయి. కానీ ప్రజల జీవితాలను ఇంతలా ప్రభావితం చేసిన పార్టీ మాత్రం టీడీపీనే. అటు తెలంగాణ నుంచి ఇటు ఉత్తరాంధ్ర వరకూ అభివృద్ధి అంటే టీడీపీ ఆవిర్భావం ముందు, తర్వాతగా చూడాలి. ఇది చరిత్ర చెప్పిన వాస్తవం. సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలకు టీడీపీనే ట్రెండ్ సెట్టర్. టీడీపీ పాలనే బ్రాండ్ అంబాసిడర్. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు నుంచి ఆడబిడ్డల ఆస్తి హక్కు వరకూ, బాలికా విద్యకు ప్రోత్సాహం నుంచి ప్రత్యేక మహిళా వర్సిటీ వరకూ, లోటు కరెంటు నుంచి మిగులు విద్యుత్ వరకూ రూ. 2 కే కిలో బియ్యం నుంచి పక్కా ఇళ్ల వరకూ, రూ. 30 పింఛను నుంచి రూ. 4 వేల పింఛను వరకూ, వంట కష్టాలను దీపం పథకం తప్పించడం నుంచి డ్వాక్రా సంఘాల సాధికారత వరకూ నిరుద్యోగ పరిస్థితులను నుంచి ఐటీ ఉద్యోగాలతో విదేశాల్లో సత్తా చాటే వరకూ, సీమలో రైతుల సాగునీటి కోసం తల్లడిల్లే పరిస్థితి నుంచి డ్రిప్ సబ్సిడీలతో సిరులు పండించే వరకూ, బడుగు బలహీన వర్గాలకు అధికారం చూపిన తొలి పార్టీ టీడీపీ. అడిగే పరస్థితి నుంచి బీసీలు శాసించే పరిస్థితికి తెచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం. ఒక వర్గం, ఒక ప్రాంతం అని కాదు ఏ అంశమైనా పసుపు జెండా పుట్టకముందు పుట్టిన తర్వాత అని గీత గీసి చెప్పే పరిస్థితి. మనందరం టీడీపీ రాజకీయ పాఠశాలలో విద్యార్థులమే.

**నేను నిత్య విద్యార్థిని**

నేను నిత్య విద్యార్థిగా ఉంటాను. ప్రతిరోజూ నేర్చుకుని ప్రజలకు ఉపయోగపడతాను. కార్యకర్తలే నాకు ఆయుధాలు. మీరు నేనూ కలిస్తే ఆకాశమే హద్దుగా పనిచేయొచ్చు. పాజిటివ్ పాలిటిక్స్ మన విధానం, రాష్ట్రం ఫస్ట్ అనేది మన సంకల్పం. ప్రతిపక్షంలో అవినీతిపై పోరాడాము. అధికారంలోకి రాగానే అవినీతి రహిత పాలన అందిస్తున్నాము. ప్రజల ఆస్తులు, ప్రజల హక్కులకు రక్షణ కల్పించాం. ఇకపైనా చేస్తాం. భావితరాల భవిష్యత్ కు అవసమైన పాలసీలు తెచ్చాం. పాజిటివ్ పాలటిక్స్ తో రాజకీయాల్లో విలువలు పెంచిన పార్టీ టీడీపీనే. నేడు తెలుగు రాష్ట్రాల్లో వివిధ పార్టీల్లో టీడీపీ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులే ఉన్నారంటే అదీ మన సత్తా. మనది మోస్ట్ సక్సెస్ ఫుల్ మోడల్. ప్రజలిచ్చిన తీర్పును ప్రజా సంక్షేమం, రాష్ట్ర ప్రయోజనాలకే ఉపయోగించాం. సొంత అవసరాలకు వాడలేదు. వాడము. అదే టీడీపీ చిత్తశుద్ధి. మన పార్టీ విధానాలు, మన ఆలోచనలు దేశంలో ఇతర పార్టీలకు బ్లూ ప్రింట్ గా నిలిచాయి.

**సామాజిక న్యాయం టీడీపీతోనే సాధ్యం**

రాజకీయాల్లో సామాజిక న్యాయం టీడీపీ తెచ్చిన అతిపెద్ద విప్లవం. అట్టడుగు వర్గాలకు రాజకీయ అవకాశాలు ఇచ్చాం. 40 ఏళ్లకు ముందే బీసీలను రాజకీయాల్లో భాగస్వాములు చేశాం. ఇదే టీడీపీని తిరుగులేని శక్తిగా మార్చింది. మన తర్వాత దేశంలో అన్ని పార్టీలు బీసీలను గుర్తించే పరిస్థితి వచ్చింది. సంస్థాగతంగా దేశంలో బలమైన పార్టీ టీడీపీ. ఒక ప్రాంతీయ పార్టీగా వుట్టి కోటి సభ్యత్వాతలను 45 రోజుల్లోనే వూర్తి చేసిన ఏకైక పార్టీ టీడీపీ.

**జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర**

జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాల్లో టీడీపీ కీలకపాత్ర పోషించింది. వాట్ ఏపీ థింక్స్ టుడే... ఇండియా థింక్స్ టుమారో అనేది అనేక సార్లు నిరూపణ అయ్యింది. విద్యుత్ సంస్కరణలు, పీపీపీ విధానంలో మౌలిక సదుపాయాలు, ప్రజల వద్దకు పాలన, జవాబుదారీ వ్యవస్థ వంటివి దేశానికి పరిచయం చేశాం. ప్రస్తుత టెక్నాలజీ యుగంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పార్టీ విధానంలో నూతనత్వం తీసుకొద్దాం. కడప గడ్డపై జరుగుతున్న మహానాడులో అనేక నిర్ణయాలు చర్చించి భావితరాల భవిష్యత్‌కు కార్యక్రమ రూపకల్పన చేస్తాం. ఈ మహానాడు భవిష్యత్‌ను ఒక దశదిశా నిర్దేశించే విధంగా ఉండబోతోంది.

**అభివృద్ధికి కేరాఫ్ ఏపీ కాబోతోంది**

స్వాతంత్రం వచ్చిన తర్వాత 78 ఏళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో రాబోయే 22 ఏళ్లలో అంతకుమించి రెట్టింపు అభివృద్ధి జరగబోతోంది. 2025 మహానాడు ఒక చరిత్ర తిరగరాయబోతోంది. మంత్రి లోకేష్ ఆరు శాసనాలతో ఒక బ్లూ ప్రింట్ విడుదల చేస్తారు. నేరస్థులు ఎక్కడున్నా వదిలిపెట్టే సమస్య లేదు. నదుల అనుసంధానం, పోలవరం పూర్తి చేసి జలహారతి ద్వారా ప్రతి ఎకరాకు నీరిచ్చి తెలుగు ప్రజల రుణం తీర్చేలా తీర్మానం చేస్తాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు నాంది పలుకుతాం. రోడ్లు, రైల్వే, పోర్టులు, ఎయిర్ పోర్టులు వంటివి చేసి ప్రపంచంలోనే లాజిస్టిక్ కాస్ట్ తగ్గేలా మన ఆలోచనలు ఉంటాయి. ఆ రోజు నేను హైటెక్ సిటీ నిర్మించి హైదరాబాద్ లో ఐటీ తెచ్చాను. ఈ మహానాడు ద్వారా క్వాంటమ్ వ్యాలీ, ఏఐకి ప్రాధాన్యత ఇచ్చి తెలుగుజాతిని ముందుకు నడిపిస్తాను. ప్రధాని నాయకత్వంలో వికసిత్ భారత్ తయారుచేస్తే మనం స్వర్ణాంధ్ర 2047 తెచ్చాం. 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ ధ్యేయంగా పెట్టుకుని ప్రతి ఒక్కరి ఆదాయం రూ. 55 లక్షలు ఉండేలా కార్యక్రమం రూపకల్పన చేశాం. ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరగాలి. 2047 నాటికి జీరో పావర్టీ సాధించి దేశానికి ఒక దశదిశ నిర్దేశిస్తాం. ఆ తర్వాత పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించే విధానానికి శ్రీకారం చుడతాం. అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండటం మన విధానం. రాబోయే పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితినే కాదు మనం అనుకున్న విధానాలు అమలు చేసి వ్యవస్థనుగాడిలో పెట్టే బాధ్యత నాది. ప్రపంచంలోనే తెలుగు జాతి నెంబర్ వన్ గా చేసే బాధ్యత మనందరిదీ.

**అవినీతిపై రాజీలేని పోరాటం**

చరిత్ర ఒకసారి చూస్తే కొన్ని కీలక అంశాలపై అందరికీ అవగాహన ఉండాలి. రాజకీయ అవినీతిని ప్రజలు పట్టించుకోరనేది అపోహ మాత్రమే. అవినీతిపై టీడీపీ ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుంది. నాలుగు దశాబ్దాల ప్రయాణంలో అవినీతిపై రాజకీయ లేని పోరాటం చేసిన పార్టీ టీడీపీ. ఉమ్మడి రాష్ట్రంలో 1984లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం నుంచి నిన్నటి విధ్వంస పాలన వరకూ రాజీలేని పోరాటం చేసింది టీడీపీ. ఉమ్మడి రాష్ట్రంలో రాజా ఆఫ్ కరెప్షన్ అనే పేరుతో లక్షల కోట్ల అవినీతిపై టీడీపీ చేసిన పోరాటం నిజమని సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు తేల్చాయి. అదే మన విశ్వసనీయత. వాస్తవాలతో అవినీతిపై పోరాడిన పార్టీ టీడీపీ. హైదరాబాద్ లో ఔటర్ రింగ్ రోడ్డు, వ్యాన్ పిక్, హిందూ, లేపాక్షి భూములపై పోరాడాం. ఓబుళాపురం అక్రమ మైనింగ్ పై మనం చేసిన ఉద్యమం నాడు దేశంలోనే ఒక సంచలనం. ఓబుళాపురం అక్రమాలు నిజమని పదేళ్ల తర్వాత కోర్టులు గుర్తించి శిక్షలు వేశాయి. మన ప్రతి పోరాట ఫలితం నేడు కళ్లముందు కనపడుతోంది.

**విధ్వంస పాలకులను ప్రజలు తరిమికొట్టారు**

గతంలో ప్రభుత్వాలు చేసిన అవినీతి ఒక ఎత్తయితే వైసీపీ చేసిన అవినీతి ఒక ఎత్తు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విధ్వంస పాలకుల స్కాములు లెక్కబెడుతున్నాం. విచారణకు ఆదేశాలిచ్చాం. ఎవరు అవినీతి చేసినా కక్కించే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుంది. ఎన్నికల్లో మనల్ని గెలిపించి అవినీతి పాలకులను ప్రజలు తరిమేశారు. అక్రమార్కులను శిక్షించే బాధ్యత మనకిచ్చారు. ప్రజా సంపద దోచిన వారిని, గాడి తప్పిన నేతలను, అధికారులను ఉపేక్షించం. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు. మనం అధికారంలోకి వచ్చి ఏడాదయింది. ఏడాది క్రితం రాష్ట్రమంతటా సంక్షోభం. ప్రజలిచ్చిన అవకాశాన్ని బాధ్యతగా స్వీకరించాం. కేంద్ర సహకారంతో ఒక్కో ఇటుక పేర్చుతున్నాం. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. 2024లో వైసీపీని ను చిత్తుచిత్తుగా ఓడించాక ఏపీ ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. ప్రజల్లో అశాంతి పోయింది. ఎవరు ఏం చేస్తారో అనే అలజడి పోయింది. చీకటి తొలగి, భవిష్యత్ పై ఆశలు పెరిగాయి. ఓట్లేసి గెలిపించిన ప్రజల జీవితాలు బాగుచేస్తాం.

**ప్రతి ఒక్కరికీ సంక్షేమం**

రోడ్లు, మౌలిక సదుపాయాలు, వ్యాపారాలు, పెట్టుబడులు, ఉపాధి, ఉద్యోగాలు, నోటిఫికేషన్లతో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. 64 లక్షల మందికి రూ. 4 వేలు, రూ. 6 వేలు, రూ. 10 వేలు, రూ. 15 వేలు పింఛను ఇచ్చే ఏకైక రాష్ట్రం దేశంలో ఏపీనే. ఏటా రూ. 33 వేల కోట్లు నేరుగా పేదల సేవలో మొదటి తారీఖున పేదలకు అదిస్తున్నాం.





## రూ. 500 నోటు రద్దు? : బాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టిడిపి మహానాడు వేడుకల్లో ఆసక్తికర కామెంట్స్ చేసారు. ఎన్డిఏలో కీలక భాగస్వామిగా ఉన్న ఆయన నోట్ల రద్దు గురించి మాట్లాడటంతో అనేక అనుమానాలు మొదలవుతున్నాయి. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పెద్దనోట్ల రద్దు నిర్ణయం ఎంత సంచలనమో అందరికీ తెలిసిందే. అయితే మరోసారి పెద్దనోట్లను రద్దు చేయాలని చంద్రబాబు డిమాండ్ చేసారు. రూ. 500 కంటే ఎక్కువ విలువగల కరెన్సీ నోట్లేమీ చెలామణిలో ఉండకుండా చూడాలని కేంద్రాన్ని కోరారు. పెద్దనోట్లను రద్దుచేసి డిజిటల్ కరెన్సీని బాగా ప్రోత్సహించాలని చంద్రబాబు కేంద్రాన్ని సూచించారు. అప్పుడే నల్లధనం బైటపడుతుందని అన్నారు. గతంలో మాదిరిగా కాకుండా టిడిపికి విరాళాలు ఇవ్వాలనుకునేవారు ఇప్పుడు ఈ డిజిటల్ విధానంలోనే ఇవ్వాలని.. తాము పారదర్శకంగా ఉంటామన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలే కాదు సాధారణ ప్రజలు కూడా తమ ఫోన్ల ద్వారానే విరాళాలు అందివ్వాలని చంద్రబాబు కోరారు.

## జగన్‌కు లోకేష్ సవాల్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మంత్రి నారా లోకేష్ సవాల్ విసిరారు. యూఆర్ఎస్ఏ కంపెనీకి ఎకరానికి 99 రూపాయలకు ఇచ్చామని నిరూపిస్తే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానంటూ ఛాలెంజ్ చేశారు. మంగళవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. టీసీఎస్‌కు 99 పైసలకు ఇచ్చామని.. టాప్ 100 ఐటీ కంపెనీల్లో ఎవరు వచ్చినా ఇలానే ఇస్తామని అన్నారు. జగన్ తీరు దొంగే దొంగ అన్నట్టు ఉందని వ్యాఖ్యలు చేశారు. జగన్ హయాంలో పరిశ్రమలను తరిమేశారని మండిపడ్డారు. లిక్కర్ కేసులో దర్యాప్తు పారదర్శకంగా సాగుతోందని మంత్రి అన్నారు. సీఎం పదవి పోయాక కూడా జగన్ అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.

**ఏ బాధ్యత ఇచ్చినా చేస్తా :** రాబోయే ఐదు దశాబ్దాలు పార్టీ భవిష్యత్ బాగుండాలని.. అందుకనే సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టామని అన్నారు. లోకేష్ పార్టీలో ఒక భాగమే అని... ఆయనే పార్టీ కాదని అన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా చేస్తానని.. పార్టీ కార్యకర్తలు ఏ పదవి అడిగినా ఇస్తామని అన్నారు. సీనియర్లు, జూనియర్లు కలిసి పని చేయాలని.. అప్పుడే పార్టీ ముందుకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. కార్యకర్తల్లో కసి ఉందని... బాగా ఆక్టివ్‌గా ఉన్నారన్నారు. అధికారంలో ఉన్నామని.. అధికారంలోకి వచ్చాక అహం ఉండకూడదని అన్నారు. ఒక వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేస్తామని.. మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఈ గ్రూప్ ఉంటుందని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి భేటీ అవుతారన్నారు. ఇందులో కార్యకర్తల సాధక బాధలు తెలుసుకుంటారని చెప్పారు. పార్టీలో ఎప్పుడు చర్చ అనేది ఉండాలని.. అప్పుడే పార్టీ వైబ్రెంట్‌గా ఉంటుందని అన్నారు. గడిచిన 11 నెలల్లో అన్ని ప్రాంతాలకు ప్రాజెక్టులు వచ్చాయన్నారు. రాయలసీమలో రెన్యువల్ పవర్‌ను తీసుకొచ్చామని తెలిపారు. పార్టీ కార్యకర్తలు అందరికి ఒకేసారి న్యాయం చేయలేమని.. కానీ పార్టీ కోసం పని చేసిన చాలా మందికి పదవులు ఇచ్చామన్నారు.

## టీడీపీ ఆదాయ వ్యయాల చిట్టా




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత ఆర్థిక సంవత్సరంలో తెలుగుదేశం పార్టీకి సభ్యత్వం రూపంలో రూ. 123.73 కోట్లు వచ్చాయని టీడీపీ కోశాధికారి మెంటె పార్థసారథి పేర్కొన్నారు. ఈ మేరకు మహానాడు వేదికపై ఆయన మాట్లాడుతూ.. మహానాడుకు విచ్చేసిన టీడీపీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. 2024 –2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి టీడీపీ వార్షిక ఆర్థిక నివేదక వివరాలను సంక్షిప్తంగా వెల్లడించారు.

పార్టీకి వచ్చిన ఆదాయం..
సభ్యత్వ రుసుముల ద్వారా రూ. 123.19 కోట్లు,
విరాళాల ద్వారా వచ్చిన ఆదాయం రూ. 82.5 కోట్లు
వడ్డీపై ఆదాయం 23.5 కోట్లు
అద్దె రూపంలో 2 లక్షలు
మొత్తంగా రాబడి రూ. 228.30 కోట్లు
ఖర్చులు..
ప్రచారం కోసం వెచ్చించిన మొత్తం రూ. 31.73 కోట్లు
ఆఫీసు అద్దె చెల్లింపు 14 లక్షలు, ఆఫీసు ఖర్చులు 7.99 కోట్లు
తరుగుదల 4.39 కోట్లు, ఉద్యోగుల జీతాలు రూ. 71 లక్షలు, కార్యకర్తల సంక్షేమ బీమా రూ. 15.84 కోట్లు, **ఇతర ఖర్చులు 53 లక్షలు**
2025 వార్షిక సంవత్సరం కార్యకర్తల సంక్షేమానికి బీమా చెల్లింపు రూ. 48.9 కోట్లు
మొత్తం ఖర్చు రూ. 61.33 కోట్లు
మిగిలిన సొమ్ము రూ. 166.98 కోట్లు
31.03.2025 కు పార్టీ జనరల్ ఫండ్ విలువ రూ. 469.42 కోట్లు

## మహానాడులో మంత్రి టీజీ భరత్



కడప,మే 27: తెలుగుదేశం పార్టీ కడపలో నిర్వహిస్తున్న మహానాడు వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తన ప్రసంగంలో... పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర పట్ల తనకున్న అభిమానాన్ని, ప్రశంసలను వ్యక్తం చేశారు. లోకేశ్ చూపిన పట్టుదల, ప్రజా సమస్యలపై ఆయనకున్న అవగాహనను మంత్రి కొనియాడారు. నారా లోకేశ్ గారు యువగళం పాదయాత్ర చేసేటప్పుడు, కొందరు వారం తర్వాత పాదయాత్ర ఉండదు అన్నారు... కానీ లోకేశ్ గారు ఎంతో పట్టుదలతో దాదాపు 3 వేల కి.మీ. పైగా పాదయాత్ర చేశారు. జనాలతో మమేకమై ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. వారి బాధలను చూశారు. వారి కన్నీళ్లు చూశారు. అధికారంలోకి వచ్చాక వారికి అండగా ఉన్నారు.

## జనసేన నేతపై వేటు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో సినిమా థియేటర్ల బంద్ పిలువు వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. నిర్మాతలతో విభేదాల నేపథ్యంలో ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఉమ్మడిగా జూన్ 1 నుంచి రాష్ట్రంలో సినీ థియేటర్ల బంద్ కు పిలువునివ్వడం, పవన్ కళ్యాణ్ తాజా చిత్రం హరి హర వీరమల్లు విడుదల వేళ ఈ పిలువు రావడంపై జనసేన ఆగ్రహం వ్యక్తం చేయడం, హెచ్చరికలతో వారు వెనక్కి తగ్గారు. ఆ తర్వాత దీని వెనుక ఉన్నారని భావిస్తున్న నలుగురు టాలీవుడ్ పెద్దల్లో ఇద్దరు ప్రెస్ మీట్లు పెట్టి తమ పాత్ర లేదని చెప్పేశారు. అయితే ఇందులో ఒకరైన దిగ్గజ నిర్మాత దిల్ రాజు జనసేన నేత పాత్ర ఇందులో ఉందని చెప్పడంతో ఆ పార్టీ ఆత్మరక్షణలో పడింది. ఈ నేపథ్యంలో థియేటర్ల బంద్ పిలువు వెనుక జనసేన నేతలు ఉన్నా వదిలిపెట్టొద్దని సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కు పవన్ కళ్యాణ్ ఆదేశాలు ఇచ్చారు. అయితే తూర్పుగోదావరి జిల్లా రాజమండ్ర జనసేన నేత అత్తి సూర్యనారాయణ ఈ పిలువు ఇచ్చినట్లు వార్తలు రావడంతో ఆయనపై వేటు వేస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది. అవాంఛనీయమైన థియేటర్ల బంద్ నిర్ణయంలో మీరు భాగస్వాములేనని మీపై తీవ్ర ఆరోపణలు వచ్చినందున జనసేన పార్టీలోని మీ సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు మిమ్మల్ని రాజమండ్ర నగర నియోజకవర్గం ఇన్ ఛార్జ్ బాధ్యతల నుంచి తొలగిస్తున్నట్లు పార్టీ ఓ ప్రకటనలో పేర్కొంది. మీపై వచ్చిన ఆరోపణలు సత్యమా ?, అసత్యమా అని మీరు నిరూపించుకునే వరకూ మీరు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది.

# మహానాడులో చేనేత సొబగులు

## చేనేత వస్త్రాలు కొనుగోలు చేసిన మంత్రి సవిత





కడప : చేనేతల అభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధిని టీడీపీ మరోసారి చాటుకుంది. వారానికి ఒకరోజు చేనేత వస్త్రాలు ధరించాలంటూ ఇప్పటికే సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం నిర్వహించడంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు చరిత్రలో నిలిచిపోయేలా కడప గడపలో నిర్వహిస్తున్న మహానాడు ప్రాంగణంలోనూ నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగించేలా చేనేత స్టాళ్లను ఏర్పాటు చేయించింది. కడపలో నిర్వహిస్తున్న టీడీపీ మహానాడు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నేతన్నలు 11 స్టాళ్లను మహానాడు ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్లను రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సందర్శించారు. ప్రతి స్టాల్ దగ్గరికి వెళ్లి... ఏయే ప్రాంతం నుంచి వచ్చారో అడిగి తెలుసుకున్నారు. వస్త్రాల నాణ్యత, తయారీ గురించి ఆరా తీశారు. చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు తీసుకుంటున్న నిర్ణయాలను, అమలు చేస్తున్న పథకాల గురించి నేతన్నలకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు నేతన్నలు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత చేనేత రంగానికి ఊతం వచ్చిందని ఆనందం వెలిబుచ్చారు. ప్రభుత్వపరంగా పథకాలు అమలు చేస్తూనే, చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగేలా తీసుకుంటున్న చర్యలతో ఆర్థికంగా గిట్టుబాటు అవుతోందని వారు మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె రూ. 10 వేల విలువ చేసే చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు. తనతో పాటు వచ్చిన అనుచరులతోనూ చేనేత వస్త్రాలు కొనుగోలు చేయించారు. అనంతరం అక్కడే డ్వాక్రా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన ఫుడ్, ఇతర స్టాళ్లను కూడా మంత్రి సవిత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవినీతికి చెక్...పనితీరు మెరుగుపరిచే దిశగా బదిలీలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన సాధారణ బదిలీ ప్రక్రియను అవినీతికి అడ్డుకట్ట వేయడంతో పాటు అత్యున్నత వైద్యుల పనితీరు మెరుగుపరిచే దిశగా వినియోగించడానికి వైద్యారోగ్య శాఖ నిర్ణయించింది. ఈ దిశగా బదిలీలకు సంబంధించి కొన్ని ప్రత్యేక సడలింపులకు ముఖ్యమంత్రి ఆమోదాన్ని పొందింది.

**శాఖ ప్రత్యేక అవసరాలు**

వైద్యారోగ్య శాఖలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు విధులు నిర్వహించడం, ఇందుకు సంబంధించిన కొన్ని క్లిష్టమైన అంశాలు మరియు మంత్రిత్వ శాఖకు సంబంధించిన ప్రత్యేక అవసరాల నేపథ్యంలో ఈనెల 15న బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ జారీ చేసిన విధివిధానాల్లో శాఖ అవసరాల మేరకు 10 సడలింపులను మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రతిపాదించగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు అన్ని విభాగాధిపతులతో బదిలీలకు సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించిన అనంతరం ఈ సడలింపుల ప్రతిపాదన చేశారు. రెండేళ్ల క్రితం సాధారణ బదిలీలకు సంబంధించి గత ప్రభుత్వం విడుదల చేసిన విధివిధానాల్ని సమగ్రంగా సమీక్షించి ఆశించిన లక్ష్యాల్ని సాధించే దిశగా ప్రస్తుత బదిలీల విషయంలో వినూత్న చర్యల్ని మంత్రిత్వ శాఖ చేపట్టనుంది.

**అవినీతికి చెక్**

క్షేత్ర స్థాయిలో రీజనల్ డైరెక్టర్లు, డిఎంహెచ్వోలు, డిసిహెచ్‌యస్‌ల కార్యాలయాలతో పాటు ప్రిన్సిపాళ్లు, ఆసుపత్రుల సూపరింటెండెంట్ల కార్యాలయాల్లో పలు సంవత్సరాలుగా పనిచేస్తున్న కింది స్థాయి పాలనా సిబ్బందిపై పలు అవినీతి, అక్రమాల ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో దీన్ని అరికట్టడానికి వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ ప్రధానమైన నిర్కయాన్ని తీసుకుంది. ఆర్థిక శాఖ విధానాల ప్రకారం ఒకే చోట ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసిన వారిని తప్పనిసరిగా బదిలీ చేయాలన్న నిబంధనను సడలిస్తూ ఒకే చోట మూడేళ్ల సర్వీసు పూర్తి చేసిన పాలనా సిబ్బందిని బదిలీ చేయాలని మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఈ రకమైన చర్య చేపట్టడం ఇదే మొదటిసారి అని ఉన్నతాధికారులు తెలిపారు. జూనియర్ మరియు సీనియర్ అసిస్టెంట్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు వంటి పాలనా సహాయక సిబ్బంది స్థాన బలిమితో పలు సంవత్సరాలుగా పలు అక్రమాలకు పాల్పడుతున్నారంటూ వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ ఈ నిర్ణయాన్ని తీసుకుంది. నియమాల మేరకు వారు పనిచేయడంలేదని, వారి అలసత్వంతో పలు పాలనాపరమైన సమస్యలెదురవుతున్నాయని, ప్రతి పనికీ ధరను నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నారని, ప్రధానమైన కోర్టు వ్యవహారాల్లో కూడ నిర్లక్ష్యంతో వ్యవహరించి ఇబ్బందికర పరిస్థితుల్ని కల్పిస్తున్నారని, సీనియర్ల ఆదేశాల్ని సైతం పట్టించుకోవడం లేదని, ఉన్నతాధికారుల్ని పలు విషయాల్లో తప్పుదోవ పట్టిస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో మూడేళ్లు సర్వీసు పూర్తి చేసిన వారిని బదిలీ చేస్తూ అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా స్పష్టమైన సందేశాన్ని ఇవ్వడానికి మంత్రిత్వ శాఖ ప్రస్తుత బదిలీ ప్రక్రియను వినియోగించనుంది. ఇటువంటి అక్రమాలతో పాలనా సామర్థ్యం కుంటుపడడంతో పాటు మంత్రిత్వ శాఖ ప్రతిష్ట మసకబారే అవకాశమున్నందున ఈ చర్యను చేపట్టారు. వివిధ ఉద్యోగ సంఘాల్లో బాధ్యతలు నిర్వహిస్తూ ఒకే చోట మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న సిబ్బందిని అదే స్టేషన్లోనే వేరొక కార్యాలయానికి బదిలీ చేస్తారు.

## ఇది నా తెలుగు

# కుటుంబం

### అంగరంగ వైభవంగా మహానాడు ఆరంభం
### నలుదిశల నుంచి తెలుగుదేశం కార్యకర్తల ప్రభంజనం























# ఉత్కంఠ పోరులో లక్నోపై ఆర్సీబీ ఘన విజయం

## వీరోచితమైన ఇన్నింగ్స్ ఆడిన జితేశ్..

ఐపీఎల్ 2025లో భాగంగా మే 27 న జరిగిన ఉత్కంఠ పోరులో లక్నోపై ఆర్సీబీ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో భారీ స్కోర్ (227/3) చేసింది. రిషబ్ పంత్ (61 బంతుల్లో 118 నాటౌట్‌బీ 11 ఫోర్లు, 8 సిక్సర్లు) విధ్వంసకర శతకంతో విరుచుకుపడ్డాడు.

భారీ లక్ష్య ఛేదనలో ఆర్సీబీ విజయవంతమైంది. ఆ జట్టు 18.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. జితేశ్ శర్మ (33 బంతుల్లో 85 నాటౌట్‌బీ 8 ఫోర్లు, 6 సిక్సర్లు) వీరోచితమైన ఇన్నింగ్స్ ఆడి ఆర్సీబీని గెలిపించాడు. అతనికి మయాంక్ అగర్వాల్ (23 బంతుల్లో 41 నాటౌట్‌బీ 5 ఫోర్లు) సహకరించాడు.



అంతకుముందు విరాట్ కోహ్లి (30 బంతుల్లో 54బీ 10 ఫోర్లు), ఫిల్ సాల్ట్ (19 బంతుల్లో 30బీ 6 ఫోర్లు) మెరుపు ఇన్నింగ్సు ఆడి ఆర్సీబీ గెలుపుకు పునాది వేశారు. లక్నో బౌలర్లలో విలియమ్ ఓరూర్కీ 2, ఆకాశ్ సింగ్, ఆవేశ్ ఖాన్ తలో వికెట్ తీశారు. ఈ గెలుపుతో ఆర్సీబీ టేబుల్ టాపర్గా నిలిచి ప్లే ఆప్స్కు చేరింది.

లఖ్‌నవూ ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు దూరమవగా.. ఈ మ్యాచ్‌లో ఓడితే బెంగళూరు ఎలిమినేటర్ మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది. ఆర్సీబీ గెలిస్తే క్వాలిఫయర్- 1లో పంజాబ్‌తో తలపడుతుంది. ఈ కీలక మ్యాచ్‌లో బెంగళూరు బౌలర్లు విఫలమవడంతో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ భారీ స్కోరు చేసింది. 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది.

ఈ సీజన్‌లో పేలవ ప్రదర్శన చేసిన కెప్టెన్ రిషభ్ పంత్ (118లిబీ 61 బంతుల్లో 11 ఫోర్లు, 8 సిక్స్‌లు) లీగ్ చివరి మ్యాచ్‌లో సెంచరీతో ఆకట్టుకున్నాడు. 29 బంతుల్లో అర్ధ శతకం, 54 బంతుల్లో సెంచరీ అందుకున్నాడు. మిచెల్ మార్ష్ (67బీ 37 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లు) హాఫ్ సెంచరీతో చెలరేగాడు. ఓపెనర్ మాథ్యూ బ్రీట్జ్కే (14) త్వరగానే నిష్క్రమించగా.. మార్ష్, పంత్ రెండో వికెట్‌కు 78 బంతుల్లో 152 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

నికోలస్ పూరన్ (13) పరుగులు చేశాడు. బెంగళూరు బౌలర్లలో నువాన్ తుషార, భువనేశ్వర్ కుమార్, రొమారియో షెఫర్డ్ తలో వికెట్ పడగొట్టారు.

మే 29న జరిగే క్వాలిఫయర్-1లో ఆర్సీబీ.. పంజాబ్తో తలపడనుంది. మే 30న జరిగే ఎలిమినేటర్ మ్యాచ్లో గుజరాత్, ముంబై ఇండియన్స్ అమీతుమీ తేల్చుకుంటాయి.



### ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్..

# గుల్వీర్ సింగ్‌కు స్వర్ణం




గమి (దక్షిణ కొరియా): భారత స్టార్ రన్నర్ గుల్వీర్ సింగ్ ఆసియా అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో స్వర్ణ పతకం సాధించాడు. పురుషుల 10 వేల మీటర్ల రేసును 28 నిమిషాల 38.63 సెకన్లలో ముగించి ఈ మెడల్ అందుకున్నాడు. ఈ క్రమంలోనే గుల్వీర్ జాతీయ రికార్డు కూడా నెలకొల్పాడు. ఇక, మెబుకి సుజుకీ (జపాన్) 10 వేల మీటర్ల రేసును 28 నిమిషాల 43.84 సెకన్లతో ముగించి రజత పతకం సాధించాడు. ఆల్బర్ట్ కిబిచి రోప్ (బహ్రెయిన్) 28 నిమిషాల 46.82 సెకన్లతో కాంస్య పతకం గెలుచుకున్నాడు. గుల్వీర్ సింగ్ మరో పతకం సాధించే అవకాశం కూడా ఉంటుంది. మే 30న జరిగే పురుషుల 5000 మీటర్ల ఫైనల్లో అతను పాల్గొననున్నాడు. 5 వేల మీటర్ల రేసులో గుల్వీర్కు మంచి రికార్డు ఉంది.

**20 కి.మీ.నడకలో కాంస్యం..**

పురుషుల 20 కి.మీ నడకలో సెర్విన్ సెబాస్టియన్ (1 గంట 21 నిమిషాల 13.60 సెకన్లు) కాంస్యం సాధించాడు. చైనాకు చెందిన వాంగ్ జావోజావో (1 గంట 20 నిమిషాల 36.90 సెకన్లు) స్వర్ణ పతకం అందుకోగా.. జపాన్కు చెందిన కెంటో యోషికావా (1 గంట 20 నిమిషాల 44.90 సెకన్లు) రజతం దక్కించుకున్నాడు. మహిళల జావెలిన్త్రోలో అన్నురాణి త్రుటిలో కాంస్యం పతకం చేజార్చుకుంది. అన్నురాణి బెస్ట్ త్రో 58.30 మీటర్లు కాగా.. 64 సెంటీమీటర్ల తేడాతో నాలుగో స్థానంలో నిలిచి మెడల్ను మిస్ చేసుకుంది. జపాన్కు చెందిన సే టకేమోటో (58.94 మీటర్లు) కాంస్య పతకం సాధించింది. సు లింగ్డాన్ (చైనా.. 63.29 మీటర్లు) స్వర్ణం, మోమోన్ ఉడా (జపాన్.. 59.39 మీటర్లు) రజత పతకాలు అందుకున్నారు.

# అంపైర్లకు అంబానీ వార్నింగ్..




ముంబై ఇండియన్స్ ఐపీఎల్ 2025 సీజన్ లో ఎప్పుడు ఫామ్ లో ఉంటుందో.. ఎప్పుడు ఫామ్ కోల్పోతుందే ఊహించడమే కష్టంగా మారింది. మంచి ఫామ్ లో ఉన్న ముంబై జట్టు నిన్నపంజాబ్ కింగ్స్ జరిగిన మ్యాచ్ లో విజయం సాధిస్తుందని అందరూ భావించారు. కానీ ఊహించని రీతిలో పంజాబ్ పుంజుకొని ముంబై ని చిత్తు చేసింది. ముఖ్యంగా ముంబై పై పంజాబ్ కింగ్స్ జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ముంబై నిర్దేశించిన 185 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ కేవలం 18.3 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. శ్రేయాస్ అయ్యర్ నాయకత్వంలో పంజాబ్ బ్యాటర్లు అద్భుతంగా ఆడారు. ఈ విజయంతో పంజాబ్ కింగ్స్ 19 పాయింట్లతో పాయింట్స్ టేబుల్ లో టాప్ ప్లేస్ లో స్థానం ఖాయం చేసుకుంది. ఇక మే 29న ముల్లన్ పూర్ లోని న్యూపీసీఏ స్టేడియంలో క్వాలిఫయిర్ 1 మ్యాచ్ ఆడనుంది.

ముంబై ఇండియన్స్ జట్టు 13 మ్యాచ్ ల్లో 8 విజయాలతో 16 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచింది. ఈ ఓటమి ముంబై ని ఎలిమినేటర్ మ్యాచ్ ఆడేవిధంగా చేసింది. మే 30న జరుగనుంది. పాయింట్స్ టేబుల్ లో ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ 19 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. గుజరాత్ టైటాన్స్ 18 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 17 పాయింట్లతో మూడో స్థానంలో.. ముంబై 16 పాయింట్లతో నాలుగో స్థానం లో కలదు. టాప్ 2 క్వాలిఫయర్ 1 లో ఆడతాయి. ఇందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్ కి చేరుకుంటుంది. ఓడిన జట్టుకు క్వాలిఫయర్ 2 లో మరో అవకాశం ఉంటుంది. ఇక నిన్న పంజాబ్ కింగ్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో అంపైర్లు.. సరిగా వర్క్ చేయలేదని ముంబైకి అనుకూలంగా ఉన్నట్టు సోషల్ మీడియాలో ట్రోలింగ్స్ చేస్తున్నారు.

మరోవైపు ముంబై ఇండియన్స్ ప్లేయర్లు, ఓనర్లు అంపైర్లను కొట్టినట్టు.. ఎంపైర్లతో గొడవ పెట్టుకున్నట్టు రకరకాలుగా మీమ్స్ తయారు చేస్తున్నారు. ఇదిలా మరోవైపు అంబానీ కుమారుడు ఆకాష్ అంబానీ కుట్రలు చేసే ప్రయత్నం చేశాడు. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తో.. మ్యాచ్ ఫిక్స్ చేసే ప్రయత్నం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. నిన్నటి మ్యాచ్లో ముంబై ఇండియన్స్ మొదట బ్యాటింగ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే భారీ స్కోర్ చేస్తుందనుకుంటే.. తక్కువ స్కోరే నమోదు చేసింది ముంబై ఇండియన్స్. ఆ సమయంలో ముంబై ఇండియన్స్ 17 ఓవర్లు ఆడి 153 పరుగులు చేసిన సమయంలో.. శ్రేయస్ అయ్యర్ తో ముఖేష్ అంబానీ కొడుకు ఆకాష్ అంబానీ చర్చలు చేశారు. బౌండరీ గేటు దగ్గర శ్రేయస్ అయ్యర్ ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో.. అక్కడే కూర్చున్న ఆకాష్ అంబానీ.. అతనితో మాట్లాడే ప్రయత్నం చేశాడు. దాదాపు రెండు నిమిషాల పాటు వీరిద్దరూ మాట్లాడుకుంటున్నట్లు ఫోటోలు వైరల్ అవుతున్నాయి. స్టేడియంలోనే ఇలా ముకేశ్ అంబానీ కొడుకు ఆకాష్ అంబానీ చేయడం ఇప్పుడు వివాదంగా మారింది. మొత్తానికి అంపైర్ల పై అంబానీ థర్డ్ డిగ్రీ ఇచ్చాడని సోషల్ మీడియాలో మీమ్స్, ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో నెంబర్ వన్ ప్లేస్‌లో పాక్ ప్లేయర్..

## బౌలింగ్ ర్యాకింగ్స్ లో రెండో స్థానంలో టీమిండియా బౌలర్ దీప్తి శర్మ..

## బ్యాటింగ్ విభాగంలో టాప్-3లో టీమిండియా స్టార్ ప్లేయర్ స్మృతి మంధన..



'S T20I BOWLING RANKINGS

2025

T20W

| | Players | Rating | Career Best Rating |
|---|---|---|---|
| PAK | Sadia IQBAL | 746 | 758 V SRI LANKA AT SHARJAH 2024 |
| INDIA | Deepti SHARMA | 737 | 759 V BANGLADESH AT DAMBULLA 2024 |
| AUSTRALIA | Annabel SUTHERLAND | 736 | 736 V NEW ZEALAND AT WELLINGTON 2025 |
| ENGLAND | Sophie ECCLESTONE | 734 | 802 V AUSTRALIA AT EDGBASTON 2023 |
| INDIA | Renuka SINGH THAKUR | 728 | 740 V AUSTRALIA AT SHARJAH 2024 |
| ENGLAND | Lauren BELL | 717 | 717 V WEST INDIES AT CHELMSFORD 2025 |
| ENGLAND | Charlie DEAN | 714 | 730 V NEW ZEALAND AT WELLINGTON 2024 |
| PAKISTAN | Nashra SANDHU | 704 | 717 V BANGLADESH AT CHITTAGONG 2023 |
| AUSTRALIA | Georgia WAREHAM | 704 | 708 V ENGLAND AT ADELAIDE 2025 |

అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజాగా విడుదల చేసిన మహిళల టీ20 ర్యాంకింగ్స్లో పాకిస్తాన్ బౌలర్ సదియా ఇక్బాల్ నెంబర్ వన్ స్థానానికి ఎగబాకింది. సదియా, ఇంగ్లండ్ బౌలర్ సోఫీ ఎక్లెస్టోన్ను వెనక్కి నెట్టి టాప్ ప్లేస్కు దూసుకెళ్లింది. గత వారం ర్యాంకింగ్స్లో సెకండ్ ప్లేస్ లో ఉన్న ఆమె ఓ స్థానం మెరుగుపర్చుకుంది. అయితే, సదియా ఖాతాలో 746 రేటింగ్ పాయింట్లు ఉండగా.. భారత స్టార్ స్పిన్నర్ దీప్తి శర్మ (737 పాయింట్లు), ఆసీస్ బౌలర్ అన్నాబెల్ సదర్ల్యాండ్ రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. ఇక, సోఫీ ఎక్లెస్టోన్ ఖాతాలో 734 పాయింట్లు ఉండటంతో నాలుగో స్థానానికి పడిపోయింది.

ఇక, భారత పేసర్ రేణుక సింగ్ ఠాకూర్ ఐదో స్థానంలో కొనసాగుతుంది. అలాగే, ఇంగ్లండ్ బౌలర్ లారెన్ బెల్ ఏకంగా 13 స్థానాలు ఎగబాకి 6వ స్థానానికి చేరుకుంది. మరో ఇంగ్లండ్ బౌలర్ చార్లీ డీన్, పాక్ బౌలర్ నష్రా సంధు, ఆస్ట్రేలియా బౌలర్ జార్జియా వేర్హమ్ ఏడు నుంచి తొమ్మిది స్థానాల్లో కొనసాగుతున్నారు. ఇక, ఇంగ్లండ్ బౌలర్ సారా గ్లెన్ 10వ స్థానంలో ఉంది. టీమిండియా బౌలర్లలో రాధా యాదవ్ 16, శ్రేయాంక పాటిల్ 21, పూజా వస్త్రాకర్ 33 స్థానాల్లో కొనసాగుతున్నారు.

అలాగే, బ్యాటర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. బెత్ మూనీ నెంబర్ వన్ స్థానంలో ఉండగా.. విండీస్ స్టార్ బ్యాటర్ హేలీ మాథ్యూస్ రెండో స్థానం ఉంది. ఆసీస్ బ్యాటర్ తహిళ మెక్గ్రాత్, టీమిండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధన మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. ఇక, ఆల్రౌండర్లలో.. హేలీ మాథ్యూస్, అమేలియా కెర్, దీప్తి శర్మ టాప్-3లో ఉన్నారు.

సూర్య
హైదరాబాద్
బుధవారం
28 మే 2025



suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## రానా నాయుడు ప్రపంచంలో తన రాకతో అల్లకల్లోలం



ఒక వేదికపై బలవంతుడైన రానా నాయుడు, భయంకరమైన జిత్తులమారిలా ఆలోచనలు చేసే సునీల్ గ్రోవర్ తలపడు తుంటే... అసలు సిసలైన దుమ్ము దులిపే దృశ్యం మన ముందు ప్రత్యక్షమవుతుంది. దీన్ని ఆవిష్కరిస్తూ ఓ వీడియోను ఎవరి ఊహకు అందని విధంగా నెట్‌ఫ్లిక్స్ సిద్ధం చేసి విడుదల చేసింది. ఈ వీడియోలో రానా దగ్గుబాటి, సునీల్ గ్రోవర్ ఇద్దరూ కనిపించారు. సీరియస్‌గా, కఠినంగా కనిపించే రానా నాయుడు ప్రపంచంలోకి తనదైన మార్క్ ఉన్మాదంతో ఉన్న సునీల్ ప్రవేశించారు. ఇతను ఎప్పుడూ నిశ్శబ్దాన్ని కోరుకునే వ్యక్తి కాదు. దీంతో పరిస్థితి అంతా గందరగోళంగా మారిపో యింది. నిజానికి ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటానికి సిద్ధంగా లేదు. సునీల్ గ్రోవర్ మాటతో, "రానా దగ్గుబాటి మరియు నేను ఒకే ఫ్రేమ్‌లో? నేను కూడా ఊహించలేదు. 'రానా నాయుడు' అనేది పవర్ మూవ్స్, ఫ్యామిలీ డ్రామా, యాక్షన్‌తో నిండిన తీవ్రమైన, గట్టి ప్రపంచం. అలాంటి లోకంలో నేను నా స్టైల్ అల్లకల్లోలంతో ప్రవేశించాను. నెట్‌ఫ్లిక్స్ ఈ ఐడియా చెప్పగానే, ఇది ఖచ్చితంగా మైండ్‌బ్లోయింగ్ అనిపించింది. మేము షూట్ చేసినది వెర్రి, అన్‌ప్రెడిక్టబుల్, అంతేకుండ ఫన్‌తో కూడినది. అది రెండు వేర్వేరు లోకాలు ఒకదానితో ఒకటి ఢీకొన్నట్లు అనిపించింది కానీ ఏదో ఒక విధంగా అది 'క్లిక్' అయిపోయింది. 'రానా నాయుడు' సీజన్ 2 డ్రామా తీసుకొస్తుంది అంతేకాదు కొంచెం మాయహేమ్ కూడా."

## విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్ కాంబో జూన్ నుంచి ప్రారంభం



డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తన అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా ప్రాజెక్ట్‌తో అలరించడానికి సిద్ధంగా వున్నారు. ఇది పూర్తి స్థాయి మాస్, కమర్షియల్ ఎంటర్టైనర్‌గా ఉండబోతోంది. పూరి సిగ్నేచర్ స్టైల్, విజయ్ సేతుపతి మ్యాగ్నెటిక్ స్క్రీన్ ప్రెజెన్స్ బ్లెండ్ చేసే ప్రత్యేకమైన కథాంశంతో విభిన్నంగా ఉంటుంది. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. మొత్తం కాస్ట్ అండ్ క్రూ ఇప్పటికే ఖరారు కావడంతో, టీం ప్రస్తుతం హైదరాబాద్, చెన్నై అంతటా రెక్కీ చేస్తున్నారు. మొదటి షూటింగ్ షెడ్యూల్ కోసం సరైన లొకేషన్ల కోసం వెతుకుతున్నారు. జూన్ చివరి వారంలో షూటింగ్ ప్రారంభంకానున్న ఈ ప్రాజెక్ట్ ఒక ముఖ్యమైన కొలాబరేషన్ని సూచిస్తోంది. పూరి జగన్నాథ్ క్రియేటివ్, టెక్నికల్ అంశాలన్నిం టిలోనూ చాలా కేర్ తీసుకుంటున్నారు. ప్రత్యేకంగా ఎంచుకున్న లొకేషన్లు విజువల్ స్టోరీ టెల్లింగ్‌కి వున్న ప్రాధాన్యత సూచిస్తున్నాయి. విజయ్ సేతుపతి, ఇతర ప్రధాన నటుల మొదటి షెడ్యూల్ నుంచే షూటింగ్‌లో పాల్గొనున్నారు.

## 'కృష్ణ లీల' సెకండ్ సింగిల్ "సూరి ఓరి సూరి"

యంగ్ ట్యాలెంటెడ్ దేవన్ హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న సూపర్ నేచురల్ లవ్ స్టోరీ 'కృష్ణ లీల'. 'తిరిగొచ్చిన కాలం'అనేది ట్యాగ్ లైన్. ధన్య బాలకృష్ణన్ హీరోయిన్ గా నటిస్తోంది. బేబీ వైష్ణవి సమర్పణలో మహాసేన్ విజువల్స్ బ్యానర్ పై జ్యోత్స్న జి చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



ఈ చిత్రానికి కథ %ు% మాటలు- అనిల్ కిరణ్ కుమార్ జి అందించారు. ఈ సినిమా టైటిల్ మోషన్ పోస్టర్, టీజర్, ఫస్ట్ సింగిల్ కి కి అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా జేడీ. లక్ష్మీ నారాయణ కృష్ణ లీల సెకండ్ సింగిల్ "సూరి ఓరి సూరి" సాంగ్ ని లాంచ్ చేశారు. స్టార్ కంపోజర్ భీమ్స్ ఈ సాంగ్ ని ఎనర్జిటిక్ మోటివేషనల్ సాంగ్ కంపోజ్ చేశారు. భాస్కర భట్ల రవికుమార్ అద్భుతమైన సాహిత్యం రాశారు. జెస్సీ గిఫ్ట్ ఎనర్జిటిక్ పాడారు. ఈ సాంగ్ ఇన్‌స్టెంట్ హిట్‌గా నిలిచింది. ఈ సందర్భంగా జెడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. యువత కంఫర్ట్ జోన్ నుంచి బయటికి రావాలనే సందేశం ఈ సాంగ్ లో ఉంది. భాస్కర భట్ల రవి కుమార్ గారు అద్భుతమైన సాహిత్యం రాశారు. ఈ సాంగ్ సినిమాకే కాదు యువతరానికి కూడా ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. హీరో, డైరెక్టర్ దేవన్ మాట్లాడుతూ.. ధైర్యం, ప్రజా సేవకు ప్రతీక అయిన గౌరవనీయులైన జె.డి. లక్ష్మీ నారాయణ మా చిత్రం కృష్ణ లీల నుండి "సూరి ఓరి సూరి" సాంగ్ విడుదల చేయడం చాలా ఆనందంగా వుంది. ఆయన ఇక్కడకి రావడం ఈ కార్యక్రమాన్ని మాత్రమే కాకుండా, మా మొత్తం టీంకి స్ఫూర్తిని పెంచింది. తన నిర్భయ సేవ, సత్యం పట్ల నిబద్ధత ద్వారా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చిన వ్యక్తిగా, ఆయన మా పాటను ఆవిష్కరించడం మేము ఎప్పటికీ గుర్తుంచుకునే క్షణం.

## 'బెట్టింగ్ భోగి' క్యారెక్టర్ గ్లింప్స్



ఈషా రెబ్బా, సత్య, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ "త్రీ రోజెస్". ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్‌కు ఇప్పుడు సీజన్2 రాబోతోంది. ఈ సిరీస్‌ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్‌గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. "త్రీ రోజెస్" సీజన్ 2 నుంచి యాక్టర్ సత్య చేసిన 'బెట్టింగ్ భోగి' క్యారెక్టర్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. "విశ్వంభర", "రాజా సాబ్" ,"పెద్ది" వంటి ప్రెస్టీజియస్ మూవీస్‌లో నటిస్తూ చాలా బిజీగా ఉన్నా సత్య.."త్రీ రోజెస్" కంటెంట్‌ను ఇష్టపడి ఈ వెబ్ సిరీస్ లో నటించారు. సత్యను ఫస్ట్ టైమ్ ఓ వెబ్ సిరీస్‌లో పరిచయం చేస్తోంది మాస్ మూవీ మేకర్స్. ఈ సిరీస్‌లో హీరోయిన్ రాశీ సింగ్ భర్తగా సత్య నటిస్తున్నాడు.

## 'థగ్ లైఫ్' నుంచి 'ఓ మారా' సాంగ్

యూనివర్సల్ హీరో కమల్ హాసన్ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'థగ్ లైఫ్' ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన లభిస్తుండగా, మొదటి రెండు పాటలు మ్యూజిక్ చార్ట్స్‌లో అగ్రస్థానంలో ఉన్నాయి. ఈరోజు, మేకర్స్ థర్డ్ సింగిల్ 'ఓ మారా' లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. ఎఆర్ రెహమాన్ కంపోజిషన్ మర్చిపోలేని రైడ్‌ను అందిస్తుంది. ట్యూన్ బీట్ ఆడియన్స్ ని కట్టిపడేస్తుంది. సినిమాలో గ్యాంగ్‌స్టర్‌గా శింబు బోల్డ్ క్యారెక్టర్ ని ప్రజెంట్ చేస్తోంది. ఆదిత్య ఆర్కే సాంగ్ ని పాడిన విధానం అదిరిపోయింది, రాకేందు మౌళి రాప్ సాంగ్ నెక్స్ట్ లెవల్ కి వెళ్ళింది. అనంత శ్రీరామ్ థగ్ లైఫ్ ప్రపంచం లాగానే ట్రెండీ, ఇంపాక్ట్ ఫుల్ లిరిక్స్ అందించారు. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, రెడ్ జెయింట్ మూవీస్ నిర్మించిన థగ్ లైఫ్ జూన్ 5న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రం శ్రేష్ఠ మూవీస్ ఎన్ సుధాకర్ రెడ్డి ద్వారా తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్ గా విడుదల కానుంది.



## 'భైరవం'లాంటి మాస్ కమర్షియల్ నేను ఇప్పటివరకూ చేయలేదు



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం టీజర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందనతో, పాజిటివ్ బజ్‌తో ముందుకు దూసుకెళ్తుంది. విజయ్ కనకమేడల దర్శకత్వంలో, శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ భారీ నిర్మించారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతీలాల్ గడా సమర్పిస్తున్నారు. ఈ సినిమా మే 30న సమ్మర్ సీజన్‌లో బిగ్గెస్ట్ రిలీజ్ కి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో హీరో నారా రోహిత్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

ఈ కథ మీ వద్దకు ఎలా వచ్చింది ?

నిర్మాత బెల్లంకొండ సురేష్ ఈ కథ గురించి ఫోన్ చేసి చెప్పారు. ఆయన జడ్జిమెంట్ మీద నాకు నమ్మకం ఉంది. శశి కుమార్ క్యారెక్టర్ గురించి చెప్పారు. నేను సినిమా చూశాను. చాలా నచ్చింది. ఇది యూనివర్సల్ సబ్జెక్ట్. తమిళ్‌లో దీన్ని ఒక రస్టిక్ విలేజ్ డ్రామాలా చేశారు. దిన్ని తెలుగు నేటివిటికి తగ్గట్టు చేంజెస్ చేయడం జరిగింది. గరుడన్ చూసిన తర్వాత కూడా ఈ సినిమా చూస్తే ఒక ఒరిజినల్ ఫిల్మ్ చూసిన ఫీలింగ్ కలుగుతుంది.

మీ ముగ్గురు ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ చూస్తుంటే చాలా అద్భుతంగా కుదిరినట్టుగా అనిపిస్తుంది. దీనికోసం ఏదైనా హోంవర్క్ చేశారా ?

మాకు ఎప్పటినుంచో పరిచయం ఉంది. పర్సనల్‌గా కూడా మేము చాలా క్లోజ్. మా మధ్య చాలా కంఫర్ట్ ఉంటుంది. డైరెక్టర్ విజయ్‌కి చాలా క్లారిటీ ఉంది. ఏ క్యారెక్టర్ నుంచి ఎలాంటి పర్ఫార్మెన్స్ కావాలో తనకి తెలుసు. మాకు కూడా చాలా ఫ్రీడమ్ ఇచ్చారు. ఇందులో ప్రతి పాత్రకి ఇంపార్టెన్స్ ఉంటుంది. ప్రతి క్యారెక్టర్ కి ఎమోషనల్ డెప్త్ ఉంటుంది.

ఇకపై మీ నుంచి బ్యాక్ టు బ్యాక్ సినిమాలు రాబోతున్నాయా?

చిన్న బ్రేక్ తీసుకోవాలనుకున్నాను. అది కాస్త పెద్ద బ్రేక్ అయింది.(నవ్వుతూ) ఇకపై రెగ్యులర్ గా సినిమాలు వస్తాయి. సుందరకాండ ఆల్మోస్ట్ పూర్తయింది. జూలైలో రిలీజ్ ఉండొచ్చు. నెక్స్ట్ ఫిల్మ్ ఆగస్టులో స్టార్ట్ చేయబోతున్నాను.

## 'బద్మాషులు' ట్రైలర్ ను విడుదల చేసిన దర్శకుడు 'బలగం వేణు'

మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ లీడ్ రోల్స్ లో శంకర్ చేగూరి దర్శకత్వంలో రూపొందుతున్న విలేజియస్ ఎంటర్టైనర్ 'బద్మాషులు'. తార స్టోరీ టెల్లర్స్ బ్యానర్ పై బి. బాలకృష్ణ..రామ శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఈ సినిమా ఫస్ట్ లుక్ మరియు టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్ ను దర్శకుడు బలగం వేణు విడుదల చేశారు. ఈ సందర్భంగా బలగం వేణు మాట్లాడుతూ.... బద్మాషులు ట్రైలర్ ఇంట్రెస్టింగ్ గా ఉంది4, ఫన్ రైడ్ లా అనిపిస్తున్న ఈ ట్రైలర్ సినిమా పై అంచనాలు పెంచే విధంగా ఉంది, జూన్ 6న విడుదల కాబోతున్న బద్మాషులు మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను.



అలాగే ఈ చిత్రంలో నటించిన మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి ఇద్దరికి మంచి పేరు రావాలి, నిర్మాత దర్శకుడు శంకర్ చేగూరి కు ఈ సినిమా తో సక్సెస్ వస్తుందని నమ్ముతున్నాను అన్నారు. మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ పాత్రలు విశేషంగా, రూరల్ రూటెడ్ కథ, కథనం, కామెడీ చాలా ఆర్గానిక్ గా ఈ చిత్రంలో ఉండబోతున్నాయి, డైరెక్టర్ శంకర్ చేగూరి టేకింగ్ చాలా రిఫ్రెషింగ్ గా అన్ని వర్గాల ఆడియన్స్ కు కనెక్ట్ అయ్యే విధంగా ఉండబోతోంది. జూన్ 6న ఈ చిత్రాన్ని దీపా ఆర్ట్స్ థియేటర్స్ లో విడుదల చెయ్యబోతోంది. ఇది మన ఊరి కథ అనే విధంగా ఈ చిత్రంలో పాత్రలు చాలా సహజంగా ఉంటాయి, డైరెక్టర్ శంకర్ చేగూరి వంద శాతం జనాలను రెండు గంటలు నవ్వించాలి అనే ఉద్దేశ్యంతో బద్మాషులు చిత్రాన్ని తెరకెక్కించారు.

## జాకీ చాన్ అజయ్ దేవగన్ మాస్ కలయిక - బాలీవుడ్‌లో కలిసి పనిచేస్తారా?



ప్రపంచవ్యాప్తంగా అభిమానులను ఉన్న 'కరాటే కిడ్' ఫ్రాంచైజ్ మరోసారి తెరపైకి రాబోతోంది. మే 30న విడుదలకానున్న 'కరాటే కిడ్: లెజెండ్స్' చిత్రం కోసం లెజెండరీ యాక్షన్ హీరో జాకీ చాన్ మరోసారి మిస్టర్ హాన్గా మళ్లీ కనిపించబోతున్నారు. ఆయన శిక్షణలో ఈసారి హీరోగా కనిపించేది బెన్ వాంగ్. ఈ సినిమాకు హిందీ డబ్ ఓ విశేషం. అజయ్ దేవ గన్ తన గొంతు ఇస్తుండగా, అతని కుమారుడు యుగ్ దేవగన్ ఈ ప్రాజెక్ట్ ద్వారా తన వాయిస్ ఓవర్ డెబ్యూ చేస్తున్నాడు. ఒకే సినిమాలో తండ్రి-కొడుకు కలిసి పని చేయడం ఇదే తొలిసారి. తాజాగా విడుదలకు ముందు జాకీ చాన్, బెన్ వాంగ్‌తో కలిసి అజయ్, యుగ్ మాట్లాడారు. అజయ్ మాట్లాడుతూ, తన తండ్రి వీరు దేవగన్ గురించి, తనకు మిస్టర్ మియాగీలా ప్రేరణ ఇచ్చిన గురువు అని గుర్తు చేసుకున్నారు. "ఆయన కోసకే నన్ను నటుడిని చేసింది," అన్నారు. దానికి జాకీ స్పందిస్తూ, "నాకు ఒక్క మిస్టర్ మియాగీ కాదు, ఎందరో గురువులున్నారు. అందరికీ నేను కృతజ్ఞుడిని," అన్నారు. యుగ్ తన తండ్రిని జీవితంలో లైట్‌గా అభివర్ణించాడు "ఆయన లేనిదే నేను ఏమీ కాదు" అని తెలిపాడు.

## ఇళయరాజా మ్యూజిక్‌తో 'షష్టిపూర్తి' స్థాయి పెరిగింది



ప్రస్తుతం ఉన్న తరుణంలో ఓ ఫ్యామిలీ ఎమోషన్స్, కుటుంబ కథా చిత్రాలు, విలువలను చాటి చెప్పే కథల్ని నిర్మించడం అంటే మామూలు విషయం కాదు. అలాంటి ఓ సందేశాత్మక చిత్రంగా 'షష్టిపూర్తి' సినిమాను రూపేశ్ నిర్మించారు. నిర్మాతగానే కాకుండా హీరోగానూ నటించారు. డా. రాజేంద్ర ప్రసాద్, నటి అర్చన, ఆకాంక్ష సింగ్ ప్రధాన పాత్రల్లో ఈ చిత్రాన్ని పవన్ ప్రభ తెరకెక్కించారు. మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కిన ఈ చిత్రం మే 30న విడుదల కాబోతోంది. ఈ క్రమంలో హీరో, నిర్మాత రూపేశ్ మంగళవారం (మే 27) నాడు మీడియాతో ముచ్చటిస్తూ సినిమా గురించి ఎన్నో విషయాలు పంచుకున్నారు. ఆయన చెప్పిన విశేషాలివే..

'షష్టిపూర్తి' కథ నాకు చాలా నచ్చింది. ప్రస్తుతం ఇలాంటి కథలే రావడం లేదు. హింసతో కూడిన చిత్రాలే వస్తున్నాయి. ఇలాంటి విలువలతో స్క్రిప్ట్ నా దగ్గరకు రావడంతో ఎంతో ఆనందించాను. ఇందులో అన్ని రకాల అంశాలుంటాయి. ఈ చిత్రాన్ని నిర్మించడం ఆనందంగానే ఉన్నా.. నటించడాన్ని ఎక్కువగా ఎంజాయ్ చేశాను. 'షష్టిపూర్తి' పూర్తిగా కల్పిత చిత్రమే. కానీ ఇందులోని పాత్రల్ని చూస్తే ఆడియెన్స్ మాత్రం తమని తాము చూసుకున్నట్టుగా కనెక్ట్ అవుతారు. ప్రస్తుతం అసలు స్వచ్ఛమైన ప్రేమను కూడా చూపించడం లేదు. ఇందులో కుటుంబ అంశాలతో పాటుగా అన్ని రకాల ఎమోషన్స్‌ను చూపించాం. 'షష్టిపూర్తి' కథను రాజేంద్ర ప్రసాద్ కోసమే పవన్ ప్రభ రాసుకున్నారు. ఆయన కొడుకుగా నటించే వారికి కొత్త మొహం అయితే ఎలాంటి అంచనాలు లేకుండా సినిమాను చూస్తారు. అందుకే కొత్త ఫేస్ కోసం దర్శకుడు చూశారు. చివరకు నేను ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చాను. ఇళయరాజా మ్యూజిక్‌తో సినిమా స్థాయి పెరిగింది. ఆయన మాకు ఎంతో సహకరించారు. ప్రతీ పాటకు ఎన్నో ఆప్షన్స్ ఇచ్చారు. బయట ప్రచారం జరిగినట్టుగా అక్కడ ఏమీ జరగలేదు. కీరవాణి అడిగిన వెంటనే పాటను రాసి ఇచ్చారు. చైతన్య ప్రసాద్ గారి వల్లే ఇదంతా సాధ్యమైంది. ఇందులోని పాటలు, ఆర్ఆర్ ఆడియెన్స్‌ను కదిలిస్తాయి. 'షష్టిపూర్తి' కథ విన్న తరువాత ఇలాంటి పెద్ద టీం ఉండాల్సిందే అని ఫిక్స్ అయ్యాను. అందుకే పెద్ద పెద్ద టెక్నీషియన్ల కోసం ట్రై చేశాం. బడ్జెట్ అనుకున్న దాని కంటే ఎక్కువే అయింది. అయితే ఆ ఖర్చు పెట్టింది అంతా కూడా తెరపై కనిపిస్తుంది. అయితే ఎవ్వరూ కూడా ఇంత ఇవ్వాలని డిమాండ్ చేయలేదు. 'షష్టిపూర్తి' కోసం చాలా వర్క్ షాప్స్ చేశాం. నాకు అయితే ఎమోషనల్ సీన్స్ చేయడం సులభం అనిపిస్తుంది. అది నా ఓవర్ కాన్ఫిడెన్స్ కాదు.

## అక్కినేని ఇంట్లో పెళ్లి సందడి

అక్కినేని ఇంట మరోసారి పెళ్లి బాజాలు మోగనున్నట్లు తెలుస్తోంది. తాజాగా నాగార్జున చిన్న కుమారుడు అఖిల్ పెళ్లిపీటలు ఎక్కబోతున్నట్లు తెలుస్తోంది. అక్కినేని అఖిల్ వివాహం ఖరారైనట్లు తెలుస్తోంది. జూన్ 6న ఆయన పెళ్లి జరగబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అక్కినేని నవ యువ సామ్రాట్ అక్కినేని అఖిల్ అతి త్వరలో వివాహం చేసుకోబోతున్నట్లు తెలుస్తోంది. జూన్ 6న ఆయన వివాహం జరగనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రవ్ డ్జీ కూతురు జైనబ్ తో అఖిల్ ప్రేమాయణం నడిపిన సంగతి తెలిసిందే. వీళ్ల ఎంగేజ్ మెంట్ గతేడాది నవంబర్ 26న జరిగింది. తాజాగా వీళ్ల వివాహం జూన్ 6న జరగనున్నట్లు సమాచారం అందుతోంది. అక్కినేని అఖిల్ సిసింద్రి (1994) చిత్రంతో బాల నటుడిగా అరంగేట్రం చేశాడు. దీనికి అతను



ఫిల్మ్‌ఫేర్ ప్రత్యేక అవార్డును కూడా గెలుచుకున్నాడు. ఇక అఖిల్ (2015) సినిమాతో పూర్తిస్థాయి హీరోగా అరంగేట్రం చేశాడు . హీరోగా తొలి సినిమాతోనే ఫిలింఫేర్ అవార్డును గెలుచుకున్నాడు. ఆ తర్వాత హలో (2017), మిస్టర్ మజ్ను (2019), మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ (2021) చిత్రాలతో యూత్ కు దగ్గరయ్యాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044